

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-1-2023 శనివారం సంపుటి : 28 సంచిక : 358, పేజీలు : 10+4 వెల : 6.50


**సింధు జలాల ఒప్పందం సవరిద్దాం**
పాక్‌కు భారత్ నోటీసులు 5లో

**మహారాష్ట్ర గవర్నర్‌గా కెప్టెన్ అమరీందర్ సింగ్!**

## బహుభాషానటి జమున
# కన్నుమూత



శుక్రవారం హైదరాబాద్‌లోని స్వగృహంలో సినీనటి జమున భౌతికకాయం వద్ద పలువురు ప్రముఖుల నివాళి

**హైదరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త:** అలనాటి ప్రముఖ సినీనటి జమున (86) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శుక్రవారం హైదరాబాద్‌లోని తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. తెలుగు సహా ఎన్నో దక్షిణాది భాషల్లో నటించిన ఆమె మరణంతో టాలీవుడ్‌లో విషాదఛాయలు అలముకున్నాయి. తెలుగు, తమిళం, కన్నడ, హిందీ చిత్రాల్లో ఆమె నటించారు. 1936 ఆగస్టు 30న హంపిలో జమున జన్మించారు. ఆమె తండ్రిపేరు నిప్పణి శ్రీనివాస రావు, తల్లి కౌసల్యాదేవి, సినిమాల్లోకి రాకముందు ఆమె పేరు జానాభాయి. జ్యోతిషుల సూచనతో ఆమె తల్లిదండ్రులు జమునకు పేరు మార్చారు. గుంటూరులోని దుగ్గిరాల బాలికల పాఠశాలలో ఆమె చదువుకున్నారు. తల్లి దగ్గరే గాత్ర సంగీతం, హార్మోనియం నేర్చుకున్నారు. 1965లో జూలూరి రమణారావును జమున వివాహం చేసుకున్నారు. ఆయన శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జువాలజీ ప్రొఫెసర్‌గా పనిచేశారు. జమున రమణారావు దంపతులకు కుమారుడు వంశీకృష్ణ, కూతురు స్రవంతి ఉన్నారు. 2014 నవంబరు 10లో రమణారావు గుండెపోటుతో మరణించారు.

కాగా, 'ఖిల్జీరాజుపతనం' నాటకంలోని ఓ పాత్రకు సీనియర్ నటుడు జగ్గయ్య ఆమెను ఎంపిక చేశారు. 'మా భూమి' నాటకం చూసి డాక్టర్ గరికిపాటి రాజారావు ఆమెకు మొదటి సినీ అవకాశాన్నిచ్చారు. అలా జమున మొదటిసారి 1952లో విడుదలైన 'పుట్టిల్లు' సినిమా కోసం పనిచేశారు. ఈ సినిమాతోనే ఆమె సినీ ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. గడుసైన పాత్రలు, ముఖ్యంగా సత్యభామ పాత్రకు కేరాఫ్ అడ్రస్‌గా ఆమె నిలిచారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎస్వీ రంగారావు, జగ్గయ్య, కృష్ణ సహా పలువురు దిగ్గజ నటులతో ఆమె నటించి సినీ ప్రియులను అలరించారు. అలా అంచలంచెలుగా ఎదిగి తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషల్లో కలిపి ఆమె 198 సినిమాల్లో నటించారు. 2008లో ఎన్టీఆర్ నేషనల్ అవార్డును అందుకున్నారు. 1964, 1968లో ఉత్తమ సహాయనటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డులు గెలుపొందారు. నటిగానే కాకుండా రాజకీయా ≫2



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో విద్యార్థులతో ప్రధాని మోడీ

## 'అమ్మ'ను చూసి
# నేర్చుకోండి
### 'పరీక్షా పే చర్చ'లో ప్రధాని

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి27:** పరీక్ష పే చర్చ 2023 కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోడీ... విద్యార్థులు, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. పరీక్ష పే చర్చ కార్యక్రమంలో భాగంలో పలువురు విద్యార్థులు ప్రధాని మోడీని ప్రశ్నించారు. అందుకు ప్రధాని సైతం ఓపికగా సమాధానం ఇచ్చారు. పరీక్షా పే చర్చలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఓ విద్యార్థిని ప్రధాని నరేంద్ర మోడీని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా జవహర్ నవోదయ విద్యాలయానికి చెందిన ఆక్షర బహుభాషలపై పట్టు సాధించేందుకు... ఎలాంటి కృషి చేయాల్సి ఉందని మోడీని వివరించాలని కోరింది. దేశంలో అతి ప్రాచీన భాష తమిళ్ అని అక్షర ప్రశ్నకు ప్రధాని బదులిస్తూ... కార్మికులు నివసించే బస్తీలోని ఒక చిన్నారిని ఉదాహరణగా చెప్పారు. 8 ఏండ్ల చిన్నారి మలయాళం, మరాఠీ, హిందీ, బెంగాలీ, తమిళ్ మాట్లాడటం తనను ఆశ్చర్యపరిచిందని తెలిపారు. బస్తీలో నివసించే 8 ఏండ్ల చిన్నారి అన్ని భాషలు ఎలా మాట్లాడటం ఎలా సాధ్యమైందో తెలుసుకున్నానని అన్నారు. ఆమె అన్ని భాషలు మాట్లాడేందుకు కారణం ఆ చిన్నారి ఇంటి ≫2

# 'మహాన్ భారత్' నిర్మిద్దాం



శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కార్యకర్తలకు అభివాదం చేస్తున్న సిఎం కెసిఆర్, ఒడిశా మాజీ సిఎం గిరిధర్ గమాంగ్

## అమెరికా, చైనా కంటే భారత్‌లో సంపద, వనరులు ఎక్కువే
## గమాంగ్ చేరిక నాకు వెయ్యి ఏనుగుల బలం: సిఎం కెసిఆర్
### బిఆర్ఎస్‌లో చేరిన ఒడిశా మాజీ సిఎం గిరిధర్ గమాంగ్, ఇతర నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి27:** దేశంలోని అన్ని వర్గాలు సంతోషంగా ఉండేలా ఒక మహాన్ భారత్ నిర్మిద్దామని బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. సకల మానవాళి సంక్షేమమే బిఆర్ఎస్ స్వప్నం అని ఆయన స్పష్టం చేశారు. దేశ భవిష్యత్ కోసమే బిఆర్ఎస్ అవిర్భవించిందని తేల్చి చెప్పారు. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. శుక్రవారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గిరిధర్ గమాంగ్‌తో పాటు పలువురు నేతలకు సిఎం కెసిఆర్ పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ.. భారత దేశ భవిష్యత్తును మార్చేందుకు, భారత దేశ ≫2

# 2,391 పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్

**బిసి గురుకులాల్లో 2,275 పోస్టులు**
**సమాచార శాఖలో 116 పోస్టులు**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** నిరుద్యోగులకు మరో గుడ్ న్యూస్... రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాలు, సమాచార శాఖ తదితర వాటిల్లో 2,391 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. వీటిలో 166 పోస్టులు మాత్రం సమాచార, పౌరసంబంధాల శాఖకు చెందినవి ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వడంతో పాటు, వీటికి సంబంధించిన ఉత్తర్వులను శుక్రవారం విడుదల చేసింది. ఈ పోస్టులను గురుకుల విద్యాలయాల నియాకమ సంస్థ, టిఎస్‌పీఎస్సీ ద్వారా భర్తీ చేయనుంది. ఉద్యోగార్థులకు మరో శుభవార్త అన్న ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు.... ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేరుస్తోందని తెలిపారు. బీసీ గురుకుల విద్యాలయాల్లో 1499 పోస్టులను గురుకులాల నియాకమండలి ద్వారా భర్తీ చేయనున్నారు. వెనుకబడిన తరగతుల ≫2






శుక్రవారం ప్రధాని మోదీ నిర్వహించిన వర్చువల్ కార్యక్రమం 'పరీక్షా పే చర్చ'ను విద్యార్థినులతో కలిసి వీక్షిస్తున్న గవర్నర్ తమిళిసై

# 'మహాన్ భారత్' నిర్మిద్దాం

ఆలోచనను, భావజాలాన్ని మార్చేందుకు ఒక సంకల్పంతో భారత్ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ మహా సంగ్రామంలో కలిసి వస్తున్న ఒడిశా రాష్ట్ర ప్రజలకు స్వాగతం, నవ నిర్మాణ్ కృషక్ సంఘటన్ కన్వీనర్ అక్షయ్ కుమార్ పార్టీలో చేరడం సంతోషకరం, ఎంతో దూరం నుంచి వ్యయప్రయాసాల కోర్చి వచ్చిన వారందరికీ కెసిఆర్ స్వాగతం తెలిపారు. దేశంలోని క్రియాశీల నాయకుల్లో గమాంగ్ ఒకరు, రైతుల తరఫున గమాంగ్ అనేక కార్యక్రమాలు చేపట్టారని, గమాంగ్ రాజకీయ జీవితం మచ్చలేనిదని, గమాంగ్ చేరిక నాకు వెయ్యి ఏనుగుల బలం లాంటిదని కెసిఆర్ పేర్కొన్నారు. మన దేశంలో అమెరికా కంటే, చైనా కంటే, ప్రపంచంలోని మిగతా అన్ని దేశాల కంటే ఎక్కువ సంపద కేంద్రీకృతమైందని, ఎక్కువ వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. గత 50 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న వ్యక్తిగా ఎలాంటి సందేహం లేకుండా ఈ విషయాన్ని చెబుతున్నట్లు పేర్కొన్నారు. ఈ రోజు ప్రపంచంలో అమెరికా ఎక్కడుంది? చైనా ఎక్కడుంది? భారత దేశం ఎక్కడుంది? భారతయువత అమెరికా వెళ్లడానికెందుకు తాపత్రయం పడుతున్నారు? అమెరికా వెళ్లిన భారతీయులకు అక్కడ గ్రీన్ కార్డు లభిస్తే అది గౌరవంగా భావించి వారి తల్లిదండ్రులు ఇక్కడ బంధు మిత్రులను పిలుచుకొని దావతే చేసుకుంటున్నారు అని ప్రశ్నించారు. ఇది దేనికి సంకేతం, దీని అర్థం మనం ఎక్కడున్నామో తెలిసిపోతుందన్నారు. ఎంతో సంపద ఉన్న మన దేశంలో ప్రజలు ఎందుకు వంచించబడుతున్నారు? 75 సంవత్సరాల తర్వాత కూడా ప్రజలకు త్రాగడానికి తగినన్ని నీళ్లు లేవన్నారు. వ్యవసాయానికి, రైతులకు సరిపడా సాగునీటిని కూడా అందించలేకపోతున్నారు, విద్యుత్ సౌకర్యాన్ని కూడా కల్పించలేకపోతున్నారు ఇవేం దుర్భర పరిస్థితులు? అనిప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినా రైతులు, కార్మికుల పరిస్థితి మారలేదని, దేశంలో గుణాత్మక మార్పు రావాల్సిన అవసరం ఉందని కెసిఆర్ అన్నారు.

కొందరికి దౌర్భాగ్యంతో ఎన్నికలు గెలవడమే లక్ష్యంగా మారిందని, జాతి, ధర్మం పేరు చెప్పి ఓట్లు అడిగేవాళ్లు గెలిచిన తర్వాత ఏం చేస్తారని ప్రశ్నించారు. ఏదో రకంగా ఓట్లు సంపాదించుకోవడమే రివాజుగా మారిందని, ఎక్కడైనా ఎన్నికల్లో గెలిస్తే సమాజానికి లక్ష్యంగా ఉంటుందని, కానీ అలా జరగడం లేదన్నారు. ఎన్నికల్లో పార్టీలు, నేతలు గెలుస్తున్నారు కానీ ప్రజలు ఓడుతున్నారని, ఎన్నికల్లో పార్టీలు, నేతలు కాదని, ప్రజలు గెలవాలని, ఎన్నికల్లో ప్రజలు గెలవడమే అసలైన ప్రజాస్వామ్యమని, ఎన్నికల్లో ప్రజలు గెలిచే విధంగా బిఆర్ఎస్ మార్పు తెస్తుందన్నారు. తెలంగాణలో రైతు బంధు, రైతు బీమా ఇస్తున్నామని, తెలంగాణలో సాధ్యమైనప్పుడు మహారాష్ట్ర, ఒడిశాలో ఎందుకు కాదని పేర్కొన్నారు. రైతులు ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఎందుకొచ్చింది? అని ప్రశ్నించారు. 75 ఏండ్లు అవుతున్నప్పటికీ తాగడానికి నీళ్లు ఇవ్వలేదని, ఈ 75 ఏండ్లలో మనం ఏం సాధించినట్లు? జాతి, ధర్మం పేరు చెప్పి గెలిచే వారు ఏం చేస్తారు? పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తారు... కానీ తాగడానికి గుక్కెడు నీళ్లు ఇవ్వరని కెసిఆర్ మండిపడ్డారు. రైతులు దేశ రాజధాని సరిహద్దుల్లో 13 నెలల ఉద్యమం ఎందుకు చేశారు. ఇప్పటికీ రైతులకు ఒక భరోసా కేంద్రం ఇవ్వలేకపోతున్నారు. అందుకే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదాన్ని ఎత్తుకున్నది బిఆర్ఎస్. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలను గెలిపించండి.. దేశంలో నీళ్లు, కరెంటు ఎందుకు రావో నేను చూస్తానన్నారు. రైతులు చట్టసభలకు ప్రాతినిధ్యం వహించాలని సిఎం కెసిఆర్ అభిలషించారు. రైతులు కూడా చట్ట సభల్లోకి కూడా రావాలని, రైతులు నాగలి పట్టడమే కాదు రాజ్యాన్ని నడిపే నాయకులుగా మారాలని కెసిఆర్ పిలుపునిచ్చారు. మనసు పెట్టి పనిచేస్తే ఏదైనా సాధ్యమేనని, తెలంగాణ అందుకు సాక్ష్యమని, తెలంగాణలో సాధ్యమైందని, దేశమంతటా ఎందుకు సాధ్యం కాదని తెలంగాణలో ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తున్నామని, దేశమంతా ఎందుకు ఇవ్వలేమన్నారు. ఆర్థిక సమస్యలు కాదని, చిత్తశుద్ధి లోపం వల్లే సమస్యలు ఉన్నాయని, రాజకీయ చిత్తశుద్ధి ఉంటే అన్నీ సాధ్యమవుతాయని పేర్కొన్నారు. నేను చెప్పేది ధన్ కీ బాత్ కాదని, మన్ కీ బాత్ అని, కరెంట్‌కు దేశంలో కొదవ లేదని, 4లక్షల మెగావాట్ల స్థాపిత విద్యుత్ ఉందని పేర్కొన్నారు. అన్ని ధరలు పెంచుకుంటూ పోవాలి, జనం జేబులు కొట్టేయాలనేదే కేంద్రం యావ అని, పేదోడి కడుపు కొట్టాలి, ఉన్నోడి జేబులు నింపాలి, దేశంలో నడుస్తున్నది ఇదే అని వ్యాఖ్యానించారు.

**గిరిధర్ గమాంగ్ నేపథ్యం ఇదే**

రాయ్‌ఘడ్ జిల్లాలో పుట్టి పెరిగిన గిరిధర్ గమాంగ్... కాంగ్రెస్ ద్వారా రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. కోరాపుట్ లోక్‌సభ నుంచి తొమ్మిది సార్లు ఎంపీగా ఎన్నికైన గిరిధర్... 1977 నుంచి వరుసగా లోక్‌సభకు ఎన్నికవుతూ సరికొత్త రికార్డు నెలకొల్పారు. అంతేకాదు, 1999 ఫిబ్రవరి 17 నుంచి డిసెంబర్ 6 దాకా ఆయన ఒడిశాకు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఒక్క ఓటుతో ప్రభుత్వం కూలిపోవడంతో అక్కడ మళ్లీ ఎన్నికలు జరిగాయి. ఆపై కాంగ్రెస్ నేతగా ఉన్న ఆయన... ఆ తర్వాత 2015లో బిజెపిలో చేరారు. ఇటీవలే ఆయన బిజెపికి రాజీనామా చేశారు. గిరిధర్ గమాంగ్‌తో పాటు నవ నిర్మాణ్ కృషక్ సంఘటన్ కన్వీనర్ అక్షయ్ కుమార్, మాజీ ఎంపీ హేమా గమాంగ్, ఒడిశా మాజీ మంత్రి శివరాజ్ పాంగితో పాటు ఇతర నాయకులు జయరామ్ పాంగి, రామచంద్ర హన్సద, స్నేహ రంజన్ దాస్, రబింద్ర మొహపాత్రా, ఫల్గుణి సబర్ తదితరులు బిఆర్ఎస్‌లో చేరారు.



న్యూఢిల్లీలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో కరచాలనం చేస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌కర్

# జమున కన్నుమూత

లోనూ జమున రాణించారు. జమున 1980లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1989లో కాంగ్రెస్ పార్టీ తరఫున రాజమహేంద్రవరం నుంచి లోక్‌సభకు ఆమె ఎన్నికయ్యారు. ఆ తర్వాత రాజకీయాల నుండి తప్పుకున్నా...1990లో భారతీయ జనతా పార్టీ తరఫున ప్రచారం చేశారు.

**ముగిసిన అంత్యక్రియలు..**

సీనియర్ నటి జమున అంత్యక్రియలు అభిమానుల అశ్రు నయనాలమధ్య శుక్రవారం ముగిశాయి. ఫిల్మ్‌నగర్‌లోని మహాప్రస్థానంలో ఆమె అంత్యక్రియలు పూర్తయ్యాయి. జమున కుమార్తె స్రవంతి ఆమెకు దహన సంస్కారాలు నిర్వహించారు. జమున కుమారుడు వంశీకృష్ణ విదేశాల్లో ఉండటంతో రావడానికి ఆలస్యం అవుతుందని తెలియడంతో కుమార్తె స్రవంతి దహన సంస్కారాలు నిర్వహించారు. 'మా' అసోసియేషన్ సభ్యులు మాదాల రవి, కరాటే కల్యాణి, జీవిత తదితరులు అంత్యక్రియలకు హాజరయ్యారు. మంత్రి రోజా కూడా చివరి క్షణంలో వచ్చి నివాళులు అర్పించారు.

**జమున మృతిపై సినీ ప్రముఖుల సంతాపం...**

జమున మరణవార్త తెలిసిన పలువురు సినీ ప్రముఖులు సంతాపంవ్యక్తంచేశారు. ప్రముఖ సినీనటుడు చిరంజీవి తన సంతాప సందేశంలో..'జమున స్వర్గస్తులయ్యారనే వార్త ఎంతోవిచారకరం. ఆవిడ బహు భాషా నటి. మాతృభాష కన్నడం అయినా ఎన్నో విజయవంతమైన చిత్రాలతో తెలుగు వారి మనసుల్లో చెరగని ముద్ర వేశారు. మహానటి సావిత్రి గారితో ఆవిడ అనుబంధం ఎంతో గొప్పది. ఆవిడ కుటుంబానికి నా ప్రగాఢ సంతాపం' అంటూ తెలియజేశారు.

**తెలుగుప్రేక్షకులకు సత్యభామగా గుర్తిండిపోయారు: పవన్‌కళ్యాణ్**

'ప్రముఖ నటి, మాజీ ఎంపి జమున మృతి బాధాకరం. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అలనాటి తరానికి ప్రతినిధిగా ఉన్నారు. వెండి తెరపై విభిన్న పాత్రలు పోషించిన ఆమె తెలుగు ప్రేక్షకులకు సత్యభామగానే గుర్తుండిపోయారు. ఆ పౌరాణిక పాత్రకు జీవం పోశారు. ఠీవీ, గడుసుతనం కనిపించే పాత్రలోనే కాకుండా అమాయకత్వం ఉట్టిపడే పాత్రల్లోనూ నటించి ప్రేక్షకుల మెప్పు పొందారని పేర్కొన్నారు.

**నటనకే ఆభరణంగా మారిన జమున: బాలకృష్ణ**

'అల్లరి పిల్లగా, ఉక్రోషంతో ఊగిపోయే మరదలిగా, ఉత్తమ ఇల్లాలిగా, అన్నిటికీ మించి తెలుగువారి సత్యభామగా మన్నల్ని జమునగారు ఎంతో మెప్పించారు. చిన్నతనం నుంచే నాటకాల్లో అనుభవం ఉండటంతో నటనకే ఆభరణంగా మారారు. 195కిపైగా సినిమాల్లో నటించి నవరసనటనా సామర్థ్యం చూపారు. కేవలం దక్షిణాది సినిమాలకే పరిమితం కాకుండా ఆరోజుల్లోనే పలు హిందీ సినిమాల్లోనూ నటించి ఔరా అనిపించి అందరి ప్రశంసలు పొందిన బహుముఖ ప్రజ్ఞాశాలి. జమున కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి' అని తెలియజేశారు.

# 2,391 పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్

శాఖకు చెందిన గురుకులాల్లో 153 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 417 జూనియర్ లెక్చరర్ పోస్టులు ఉన్నాయి. అలాగే గురుకులాల్లో 87 టీజీటీ పోస్టులు, బీసీ గురుకులాల్లో 1,499 పోస్టులు, 480 డిగ్రీ కళాశాల లెక్చరర్ పోస్టులు, 185 జూనియర్ కళాశాల లెక్చరర్ పోస్టులు, 235 పీజీటీ, 324 టీజీటీ పోస్టుల భర్తీకి అనుమతి నిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బీసీ గురుకులాల్లో 63 స్టాఫ్ నర్సు పోస్టులను వైద్య, ఆరోగ్యశాఖ నియామకమండలి ద్వారా భర్తీ చేయనున్నారు. బీసీ గురుకుల విద్యా సంస్థల్లో గ్రూప్-3, గ్రూప్-4 కింద 12 పోస్టుల జూనియర్ అసిస్టెంట్ పోస్టులను పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. బీసీ గురుకుల విద్యాసంస్థల్లో 417 జూనియర్ లెక్చరర్ పోస్టులు గురుకుల నియామక బోర్డు ద్వారా భర్తీ చేస్తారు. కాగా ఇప్పటికే 2022 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం వరుసగా ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వగా, ఇప్పుడు మరోసారి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసింది. పోస్టుల ఖాళీల భర్తీ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. స్కూల్ ప్రిన్సిపాల్ 10 పోస్టులు, డిగ్రీ కాలేజీ లెక్చరర్లు 480 పోస్టులు, జూనియర్ లెక్చరర్లు 185 పోస్టులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు 235 పోస్టులు, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు 324, లైబ్రేరియన్ 11, డిగ్రీ కాలేజీ లైబ్రేరియన్ 37, స్కూలు లైబ్రేరియన్ 11, డిగ్రీ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్లు 20, స్కూలు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు 33, క్రాఫ్ట్, మ్యూజిక్, ఆర్ట్ టీచర్లు 33, డిగ్రీ కాలేజీ అసిస్టెంట్ లైబ్రేరియన్లు 15, ల్యాబ్ అసిస్టెంట్లు 60, కంప్యూటర్ ల్యాబ్ అసిస్టెంట్లు 30, స్టోర్ కీపర్ 15 పోస్టులు ఉన్నాయి. అలాగే సమాచార, పౌరసంబంధాల శాఖలో 166 పోస్టులను పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేస్తారు. అసిస్టెంట్ ఇంజినీర్లు 41 పోస్టులు, అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్లు 16 పోస్టులు, ఆడియో ఎడిటర్ ఒకటి, ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్లు 22 పోస్టులు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్లు 4, పబ్లిసిటీ అసిస్టెంట్ 82 పోస్టులకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## కొత్త కరోనా కేసులు నిల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి27:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు బాగా తగ్గాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో ఒక్క పాజిటివ్ కేసు నమోదు కాలేదని వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,486పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటల్లో కరోనావల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3690 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,86,215 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,356మంది కోలుకోగా శుక్రవారం ఐదు మంది కోలుకున్నారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:27/01/23

DAY - SINGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 239463
2nd Prize Rs.7000/- 13621
3rd Prize Rs.3500/-
31191 32641 41236 41329 41371
42441 47244 77749 87636 90368
4th Prize Rs.200/-
0246 0929 1396 2533 5238 5607 5860
7874 8318 9853
5th Prize Rs.100/-
0055 0983 1262 2233 2861 5511 6043
7342 7461 8756
6th Prize Rs.50/-
0132 1619 3594 4881 6502 8090 9397
0145 1647 3665 4970 6522 8123 9445
0249 1873 3710 5096 6555 8132 9493
0342 1930 3774 5307 6578 8176 9558
0470 1998 3966 5401 6917 8203 9649
0593 2021 3971 5541 7037 8345 9670
0693 2401 4010 5606 7085 8349 9717
0703 2471 4113 5658 7563 8399 9728
0758 2574 4118 5892 7569 8401 9826
1116 2845 4330 5971 7732 8458 9979
1168 2846 4459 6026 7743 8568
1311 3008 4490 6207 7883 8572
1397 3161 4576 6274 7911 8939
1412 3258 4742 6276 8035 9099
1465 3397 4767 6374 8083 9183

DAY - KUIL SERIES Dr No:171
1st Prize Rs.100000/- 947435
2nd Prize Rs.7000/- 42836
3rd Prize Rs.3500/-
14545 24563 32112 34128 45526
70087 72345 79864 80841 97892
4th Prize Rs.200/-
3293 3725 6894 7406 7542 7881 8354
8607 8675 8693
5th Prize Rs.100/-
0832 1233 2386 2855 4043 5147 5449
5926 6551 7757
6th Prize Rs.50/-
0299 1458 3199 4431 5476 7328 8657
0376 1806 3307 4482 5565 7427 8671
0442 1957 3315 4624 5691 7489 9019
0526 1975 3325 4866 5771 7680 9195
0558 1994 3404 4874 5794 7692 9647
0710 2042 3481 4975 5831 7714 9734
0734 2166 3492 5042 5904 7737 9779
0762 2190 3724 5054 6062 7985 9883
0970 2429 3794 5122 6479 8126 9901
0978 2521 3867 5123 6564 8191 9998
1025 2567 3934 5201 6660 8209
1110 2683 4032 5208 6771 8212
1217 3046 4121 5223 6786 8222
1352 3153 4228 5368 6794 8258
1390 3161 4367 5475 7228 8393

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:27/01/23

DAY - ROSA SERIES Dr No:171
1st Prize Rs.100000/- 172398
2nd Prize Rs.7000/- 42592
3rd Prize Rs.3500/-
14884 19962 48632 54102 54235
64487 71070 73008 79558 91488
4th Prize Rs.200/-
0909 0945 3478 4614 5069 5776 8152
8166 9034 9845
5th Prize Rs.100/-
0049 0682 2827 3351 4309 5240 5922
6596 6772 9850
6th Prize Rs.50/-
0097 1836 3366 5448 6978 8275 9195
0181 1878 3564 5523 7090 8406 9204
0340 2012 3668 5574 7132 8444 9452
0342 2161 3710 5644 7201 8452 9561
0439 2257 3756 5654 7278 8518 9642
0631 2292 3828 5947 7393 8639 9735
0649 2355 3897 6015 7417 8708 9755
0914 2443 3969 6031 7461 8734 9846
0966 2600 4021 6102 7539 8819 9896
1095 2684 4164 6460 7584 8829 9970
1115 2704 4226 6507 7599 8999
1378 2869 4387 6514 7717 9009
1693 3083 4942 6679 7922 9058
1708 3144 5315 6859 8101 9072
1718 3215 5334 6931 8250 9117

DAY - DEAR SERIES Dr No:171
1st Prize Rs.100000/- 827779
2nd Prize Rs.7000/- 74884
3rd Prize Rs.3500/-
12082 50980 60346 61759 69263
72243 75856 80601 86376 97842
4th Prize Rs.200/-
0133 2813 4307 5359 5369 5558 6666
7259 7299 8897
5th Prize Rs.100/-
0042 0061 1134 2565 2837 3556 3650
8550 8607 9647
6th Prize Rs.50/-
0007 2110 3371 4718 6538 7966 9480
0142 2225 3546 4722 6600 8166 9502
0190 2287 3552 5094 6712 8167 9542
0473 2454 3769 5330 6838 8177 9543
0620 2557 3887 5544 7076 8397 9560
0757 2700 4032 5665 7091 8440 9575
0919 2765 4080 5835 7120 8506 9757
0972 2906 4198 5912 7142 8511 9806
1253 2975 4296 5920 7173 8742 9834
1377 3045 4362 5922 7440 9119 9904
1505 3063 4368 5978 7499 9148
1618 3098 4580 6038 7515 9273
1926 3203 4680 6108 7821 9274
1972 3245 4695 6268 7826 9384
1982 3315 4701 6494 7840 9434

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:27/01/23

DAY - THANGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 428352
2nd Prize Rs.7000/- 88318
3rd Prize Rs.3500/-
12315 18664 21093 22411 31259
45081 49089 54544 74633 96417
4th Prize Rs.200/-
0058 0711 1367 2795 2942 3474 4888
6823 7176 9235
5th Prize Rs.100/-
0524 0685 1203 2446 2448 4101 4772
6559 8375 9128
6th Prize Rs.50/-
0004 1497 2973 4024 5512 6548 9099
0166 1697 3166 4252 5585 6731 9190
0218 1823 3190 4495 5699 6873 9226
0245 1833 3231 4498 5750 6924 9242
0416 1889 3270 4578 5800 6981 9306
0501 1908 3437 4667 5904 7140 9369
0534 2184 3446 4756 5935 7414 9535
0655 2234 3468 4798 5942 7661 9622
0864 2433 3562 4992 6064 7715 9626
0922 2457 3570 5002 6081 7840 9923
0940 2565 3618 5142 6155 8273
0954 2639 3710 5287 6163 8326
1202 2774 3775 5320 6241 8439
1226 2832 3816 5383 6454 8712
1248 2932 3857 5396 6533 8946

DAY - VAIRAM SERIES Dr No:30
1st Prize Rs.50000/- 373726
2nd Prize Rs.7000/- 99376
3rd Prize Rs.3500/-
06079 15134 21608 36608 38992
48295 57992 69459 74008 84809
4th Prize Rs.200/-
2314 2982 3428 4396 4644 5883 6847
7751 9098 9438
5th Prize Rs.100/-
0354 2374 3803 4966 5114 5856 6382
6522 8473 9208
6th Prize Rs.50/-
0026 1285 3318 4435 5779 7209 8969
0059 1436 3547 4449 5944 7233 8985
0072 2099 3693 4472 5954 7471 9071
0084 2103 3798 4701 6019 7558 9162
0383 2161 3811 4799 6098 7732 9555
0575 2183 3848 4968 6125 8068 9621
0645 2190 3925 5235 6311 8237 9672
0648 2194 3987 5282 6384 8238 9720
0865 2211 4095 5308 6648 8311 9928
0901 2506 4202 5433 6794 8312 9998
1069 2537 4204 5479 6905 8520
1212 2717 4276 5553 6908 8593
1219 2912 4313 5584 6954 8706
1230 3144 4363 5633 7084 8823
1266 3145 4416 5671 7166 8845

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:27/01/23

DAY - NALLANERAM SERIES Dr No:171
1st Prize Rs.50000/- 455620
2nd Prize Rs.7000/- 00998
3rd Prize Rs.3500/-
12247 23329 28305 43699 66512
70728 78009 81775 82225 82337
4th Prize Rs.200/-
0408 0462 1709 2402 5381 6864 8819
8892 9152 9959
5th Prize Rs.100/-
0078 1407 1469 1813 2374 3963 4918
7716 8123 8266
6th Prize Rs.50/-
0049 1858 2810 4135 5651 7398 8878
0099 1871 2819 4328 6003 7489 8923
0119 1966 2848 4645 6098 7560 9256
0192 1968 2950 4814 6174 7818 9565
0293 1973 3047 4957 6306 8101 9638
0792 2019 3453 4967 6703 8179 9643
0808 2103 3522 4975 6733 8237 9678
0822 2144 3539 5038 6761 8273 9766
0875 2181 3707 5048 6772 8326 9809
1028 2257 3726 5050 6823 8463 9988
1033 2264 3782 5154 6878 8474
1096 2454 3862 5459 7115 8600
1503 2465 4027 5512 7166 8745
1575 2516 4058 5552 7267 8763
1802 2520 4134 5570 7323 8869

DAY - MANI SERIES Dr No:30
1st Prize Rs.50000/- 788996
2nd Prize Rs.7000/- 12105
3rd Prize Rs.3500/-
03721 06090 07858 13869 30616
30651 48091 83666 90227 99166
4th Prize Rs.200/-
0714 1069 1133 1467 1713 3217 3408
4615 5177 9750
5th Prize Rs.100/-
0977 1001 2806 3541 3585 3917 4979
5802 8908 8974
6th Prize Rs.50/-
0088 1921 3073 4373 6288 7455 8867
0136 2046 3081 4466 6323 7554 9096
0375 2047 3085 4711 6592 7568 9145
0467 2058 3108 4720 6663 7595 9295
0481 2146 3111 5212 6705 7708 9486
0606 2222 3684 5231 6726 7937 9530
0625 2317 3703 5547 6798 7960 9572
0682 2385 3774 5744 6926 7985 9719
0925 2675 3838 5920 7028 8104 9878
0998 2695 3943 5921 7040 8122 9946
1007 2730 4030 5937 7042 8262
1450 2821 4129 5972 7063 8399
1552 2839 4131 6027 7126 8462
1598 2840 4232 6050 7281 8780
1732 2863 4300 6101 7393 8855

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:27/01/23

DAY - KUMARAN SERIES Dr No:171
1st Prize Rs.50000/- 934208
2nd Prize Rs.7000/- 46929
3rd Prize Rs.3500/-
17859 37557 43017 49754 51138
53495 61197 81246 82243 98693
4th Prize Rs.200/-
1853 2343 3623 4740 5966 6272 7952
8002 9170 9859
5th Prize Rs.100/-
0115 0161 1792 3722 4107 7168 7366
8298 8929 9945
6th Prize Rs.50/-
0054 1387 2783 4043 5754 6923 9082
0346 1405 2785 4073 5798 7034 9096
0382 1415 2806 4330 5799 7149 9331
0435 1527 2838 4371 5901 7217 9456
0515 1587 2935 4473 5908 7414 9502
0576 1655 3001 4496 5923 7777 9616
0623 1662 3003 4892 5931 7864 9714
0789 1665 3073 4978 6055 8020 9738
0884 1699 3131 5011 6077 8319 9781
1046 1918 3279 5045 6102 8503 9789
1124 1962 3533 5125 6202 8594
1209 2081 3639 5222 6402 8664
1271 2157 3894 5366 6462 8773
1274 2161 3896 5491 6567 8831
1360 2454 4023 5620 6596 8953

DAY - VISHNU SERIES Dr No:171
1st Prize Rs.50000/- 638487
2nd Prize Rs.7000/- 74644
3rd Prize Rs.3500/-
06350 06866 24997 31180 36446
47026 54668 79024 84137 93789
4th Prize Rs.200/-
0387 2485 3868 4283 4336 5433 6231
6409 6648 7844
5th Prize Rs.100/-
2087 2791 3727 4586 4588 6298 6568
6990 9758 9800
6th Prize Rs.50/-
0171 1819 3696 5683 6857 7682 9178
0248 2064 3820 5728 6891 7700 9245
0450 2145 3853 5835 6998 7733 9349
0538 2201 4162 5883 7075 7935 9359
0588 2228 4334 5935 7147 8000 9468
0664 2691 4392 5959 7156 8011 9522
0782 2857 4484 6088 7253 8013 9778
0907 2860 4881 6124 7267 8225 9890
1304 2864 5083 6217 7293 8229 9891
1415 3181 5093 6237 7338 8294 9948
1437 3302 5095 6264 7372 8768
1562 3431 5473 6320 7511 8830
1641 3479 5482 6583 7537 8854
1646 3568 5552 6639 7606 8972
1711 3602 5575 6656 7641 9019

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:27/01/23

SWARNALAXMI SERIES Dr No:171
1st Prize Rs.50000/- 347832
2nd Prize Rs.7000/- 58973
3rd Prize Rs.3500/-
14770 25211 36656 47409 58112
69328 69826 71510 82616 93735
4th Prize Rs.200/-
1035 1915 3158 4856 4894 7636 7878
8015 8978 9415
5th Prize Rs.100/-
0881 1056 4051 5331 5351 5917 7012
7735 8270 8639
6th Prize Rs.50/-
0055 2011 3777 5742 7075 7975 9147
0084 2257 3978 5871 7156 8000 9256
0154 2428 4417 5981 7205 8034 9426
0286 2462 4486 6011 7355 8164 9698
0377 2589 4530 6053 7508 8217 9716
0714 2654 4719 6174 7509 8246 9733
0780 2749 4720 6243 7571 8288 9803
0819 2765 4795 6252 7702 8340 9808
1182 2848 4873 6442 7773 8434 9922
1185 2854 5337 6515 7791 8605 9942
1330 3361 5352 6629 7820 8800
1365 3370 5443 6891 7853 8835
1621 3445 5528 6932 7894 8938
1829 3535 5570 6958 7899 9017
1952 3611 5708 6969 7969 9109

DAY - LION SERIES Dr No:30
1st Prize Rs.50000/- 479468
2nd Prize Rs.7000/- 81879
3rd Prize Rs.3500/-
13528 24151 35539 46175 57247
68907 79943 81577 92228 92849
4th Prize Rs.200/-
1236 1320 2224 3182 3399 3431 5163
6135 6276 8409
5th Prize Rs.100/-
0113 5484 5508 6101 8385 8667 8698
8765 8844 9949
6th Prize Rs.50/-
0190 1615 2992 4746 6343 7372 9168
0259 1668 3036 4780 6365 7411 9339
0370 1680 3086 4845 6413 7457 9367
0614 2016 3237 5099 6510 7523 9437
0744 2194 3302 5354 6549 7558 9477
0847 2261 3624 5577 6649 7617 9516
0904 2391 4117 5677 6672 7631 9688
0934 2409 4161 5691 6696 7701 9768
0941 2575 4175 5719 6793 8128 9787
1075 2576 4252 5857 6835 8203 9849
1079 2577 4394 5942 6883 8210
1145 2641 4427 6198 6997 8428
1305 2722 4528 6201 7030 8492
1316 2853 4603 6208 7203 8808
1475 2944 4641 6329 7223 8854

# ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ బలోపేతం

## ట్రిపుల్ ఐటీ సిల్వర్ జూబ్లీ సిరీస్‌లో మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి27:** భారత దేశం టెక్నాలజీ ప్రపంచంలో తనదైన ముద్ర వేస్తున్నప్పటికీ దేశీయంగా అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తులు రాకపోవడానికి ప్రధాన కారణం ఇన్నోవేషన్ లేకపోడమే అని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. దేశంలో ఇన్నోవేషన్ ఈకో సిస్టంని బలోపేతం చేసేందుకు మా వంతు ప్రయత్నం చేస్తున్నామని, తమ ప్రయత్నంలో భాగస్వాములు కావాలని విద్యార్థులను ఆహ్వానించారు. శుక్రవారం ట్రిపుల్ ఐటీ సిల్వర్ జూబ్లీ సిరీస్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. టెక్నాలజీ అభివృద్ధి, ఆర్థిక ప్రగతి, హైదరాబాద్ వంటి అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు, అధ్యాపకులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ టెక్నాలజీ ఆధారిత ఇన్నోవేషన్ను ముందుకు తీసుకెళ్లే విద్యార్థులు, యువకులు దేశ భౌగోళిక ఆర్థిక సామాజిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్లినప్పుడే విజయం సాధిస్తారని తెలిపారు. ఇప్పటికీ భారతదేశం అభివృద్ధి చెందుతున్న పేద దేశంగానే ఉందని, ఇదే అంశాన్ని అనేక గణాంకాలు నిరూపిస్తున్నాయన్నారు. అత్యంత కీలకమైన వ్యవసాయం వంటి రంగాల్లో టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలను చూపించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ప్రపంచ స్థాయి ఇన్నోవేషన్ కోసం ప్రయత్నించాలని తెలిపారు. అత్యంత క్రియేటివ్‌గా, ఒరిజనల్‌గా ఆలోచించాలని, అప్పుడే ప్రపంచం దృష్టిని ఆకర్శించే సాంకేతిక ఆవిష్కరణలు, సాధ్యమవుతుందని తెలిపారు. భారత దేశంలో ఇప్పటికీ పరిశోధన, అభివృద్ధి రంగాల్లో ప్రభుత్వాలు తక్కువగా ఖర్చు చేస్తున్నాయని, దీన్ని పెంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ట్రిపుల్ ఐటీ వంటి లాంటి ఉన్నత విద్యా సంస్థల్లోని విద్యార్థులు తమ పరిశోధనలు, ఆలోచనలను మరింత పదును పెట్టాలని సూచించారు.

**వారం - వర్జ్యం**

28-1-2023 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
సప్తమి మ.02-17; అశ్విని రా.12-13
వర్జ్యం రా.08-15 ల 09-50
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# బండి సంజయ్ కుమారుడికి నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జనవరి27:** బండి సంజయ్ కుమారుడు బండి భగీరథకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. గత కొద్ది రోజుల కిందట మహీంద్ర వర్సిటీలో తోటి విద్యార్థిపై దాడి చేశాడు అనే ఆరోపణలు ఎదుర్కొంటున్న భగీరథకు 41ఏ సిఆర్‌పిసి కింద దుండిగల్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. మహీంద్రా వర్సిటీకి చెందిన విద్యార్థిపై బండి భగీరథ దాడి చేసినట్టు విశ్వవిద్యాలయ క్రమశిక్షణా సంఘం ప్రతినిధులు కొద్ది రోజుల కిందట దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాలేజీ ప్రాంగణంలోనే ఈ దాడి జరిగిందని, కొన్ని రోజుల క్రితం ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీని ఆధారంగా దుండిగల్ పోలీసులు పలు సెక్షన్ల కింద భగీరథపై కేసు నమోదు చేశారు. బండి భగీరథపై కేసు నమోదు చేయడాన్ని బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. తన రాజకీయ ఎదుగుదలను చూడలేక బిఆర్ఎస్ ప్రభుత్వం తమ కుమారుడిపై కేసులు పెట్టిందని ఆరోపించారు. రాజకీయ అవసరాలు కోసం కుటుంబీకులను ఉపయోగించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. అవి కాలేజీ గొడవలని... పిల్లలు ఈ రోజు గొడవపడి రేపే ఒక్కటైపోతారని వ్యాఖ్యానించారు.

# 'అమ్మ'ను చూసి నేర్చుకోండి

పక్కన నివసించేవారు... ఒక్కో రాష్ట్రానికి చెందిన వారు ఉన్నారని వివరించారు. ఎక్కడి నుంచో బతికేందుకు వచ్చిన వారంతా ఒక దగ్గర నివసించడంతో వారితో నిత్యం మాట్లాడుతూ ఆ చిన్నారి అన్ని భాషలు నేర్చుకుందని తెలిపారు. అన్ని భాషలు నేర్చుకునేందుకు ఆ చిన్నారి చూపిన చొరవ అభినందనీయమని చెప్పారు. మల్టిపుల్ లాంగ్వేజ్‌లు నేర్చుకోవడానికి ప్రత్యేక అర్హతలు ఉండాల్సిన అవసరం లేదని... నేర్చుకోవాలనే తపన ఉంటే చాలని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. పరీక్షా పే చర్చ కార్యక్రమంలో భాగంలో పలువురు విద్యార్థులు ప్రధాని మోడీని ప్రశ్నించారు. అందుకు ప్రధాని సైతం ఓపికగా సమాధానమిచ్చారు. చదువు విషయంలో పిల్లలపై ఒత్తిడి పెంచవద్దని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మోడీ సూచించారు. వారికి నచ్చిన రంగంలో పిల్లలను ప్రోత్సహించాలని తెలిపారు. మానసిక ఉల్లాసం ఉంటేనే పిల్లలు బాగా చదువుతారని చెప్పారు. ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాస్తేనే సత్ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. రోజూ ఇంట్లో అమ్మను చూస్తే.... సమయపాలన ఎలా నిర్వహించుకోవాలో తెలుస్తుందని విద్యార్థులకు మోడీ సూచించారు.

'విద్యార్థులు గెలుపు, ఓటమిని సమానంగా తీసుకోవాలి. ఎవరైతే పరీక్షల పట్ల శ్రద్ధ పెడతారో వారి శ్రమ వృథా కాదు, కొంత మంది విద్యార్థులు వారి క్రియేటివిటీని పరీక్షల్లో చీటింగ్ చేసేందుకు ఉపయోగిస్తున్నారు. ఆ క్రియేటివిటీ మంచి మార్గానికి వాడుకుంటే విజయాన్ని అందుకుంటారు. పరీక్ష పే చర్చ... నాకు పరీక్షలాంటిదే. దేశంలోని కోట్లాది మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవుతునత్నారు. ఈ పరీక్ష నాకు చాలా ఆనందాన్ని ఇస్తోంది. ఒత్తిడిలో ఉండకండి, ఆలోచించండి, విశ్లేషించండి, పని చేయండి, ఆపై మీరు కోరుకున్నది సాధించడానికి మీ వంతు కృషి చేయండి' అని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విద్యార్థులకు సూచించారు.

**ప్రధానిజీ.... హార్డ్ వర్క్ లేక స్మార్ట్ వర్క్...?**

స్మార్ట్ వర్క్ లేక హార్డ్ వర్క్ ఏది ముఖ్యమైంది సర్ అంటూ ప్రధానిని ఓ విద్యార్థి ప్రశ్నించారు. 'కొంత మంది చాలా అరుదూ తెలివితో పని చేస్తారు. మరికొందరు తెలివిగా కష్టపడతారు' అని ఆయన చమత్కరించారు. ప్రతి ఒక్కరూ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, దానికి తగ్గట్టే పనిచేసి, అనుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు.

**వార్తాఫలం**

**మేషం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ప్రయాణం లాభిస్తుంది.

**వృషభం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. నూతన వాహన యోగం.

**మిథునం:** కుటుంబంలో వివాదాలు తీరుతాయి. స్థిరాస్తి కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. చిరకాల కోరిక తీరుతుంది.

**సింహం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. స్త్రీలకు స్థిరాస్తి యోగం.

**కన్య:** విదేశీ ప్రయాణ సూచనలున్నాయి. శత్రువులు మిత్రులవుతారు. గృహ ప్రాప్తి.

**తుల:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**వృశ్చికం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. పెట్టుబడులు లాభిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. తీర్థ యాత్రలు చేస్తారు.

**మకరం:** ఆలోచనలు ఫలిస్తాయి. ఉమ్మడి కుటుంబాల విలువ తెలిసొస్తుంది.

**కుంభం:** చేజారిపోయాయనుకున్న వస్తువులు తిరిగి లభిస్తాయి. చర్చలు వాయిదా.

**మీనం:** దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది. వ్యాపారులకు పోటీ అధికం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 50వేల మంది ఉపాధ్యాయుల బదిలీ!

## 13 జిల్లాల్లో కొన్ని సబ్జెక్టులకు పదోన్నతులు లేవు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుతం ప్రారంభమైన బదిలీల ప్రక్రియలో సుమారు 50వేల మంది ఉపాధ్యాయులు బదిలీ కాబోతున్నారు. లాంగ్ స్టాండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు బదిలీ అవుతారు. వారితోపాటు 2 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న వారు కూడా బదిలీ కోరుకుంటారు. ఇలా రెండు రకాలుగా బదిలీ కాబోయే వారు సుమారు 50వేల మంది వరకు ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. లాంగ్ స్టాండింగ్‌లో కొనసాగుతున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యా యులు తప్పనిసరిగా బదిలీ కావల్సి ఉంటుంది. ఉపాధ్యా యుల్లో(స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జిటీ) ఒకే పాఠశాలలో 8 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న వారు.. అలాగే ఒకే పాఠశాలలో 5 సంవత్సరాలపాటు ప్రధానోపాధ్యాయులుగా కొనసాగుతున్న వారు కూడా తప్పనిసరి బదిలీల్లో ఉంటారు. వీరు బదిలీల కోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవల్సిన అవసరం లేదు. వారిని ఖాళీ ప్రాంతాల్లోకి నేరుగా ప్రభుత్వమే బదిలీ చేయనుంది. ఇలా తప్పనిసరి బదిలీ అయ్యే వారు సుమారు 25వేల మంది వరకు ఉంటారు. వీరు కాకుండా 2 సంవత్సరాలు పూర్తి చేసుకుని బదిలీ కోసం దరఖాస్తు చేసుకునే వారు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు కలిపి సుమారు 25వేల మంది ఉంటారు. ఇలా మొత్తంగా 50వేల మంది వరకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఉంటారు. గత ఏడాది జనవరిలోనే జీవో 317 ద్వారా జిల్లాలకు కేడర్ స్ట్రెంత్ ప్రకారం బదిలీలు చేశారు. ఇలా బదిలీలు కాబడిన వారిలో సుమారు 24వేల వరకు ఉన్నారు. వారికి ఇప్పుడు జరిగే బదిలీల్లో అవకాశం ఇవ్వలేదు. వారి సర్వీస్ కేవలం ఏడాది మాత్రమే పూర్తయిన నేపథ్యంలో వారికి బదిలీలకు ప్రభుత్వం అవకాశమివ్వలేదు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌జీటీలు స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యా యులు కలిపి 50వేల మంది వరకు బదిలీ కాబోతున్నారు. ప్రస్తుతం జరిగే పదోన్నతుల్లో స్పౌజ్ కేసులు పెండింగ్‌లో ఉన్న 13 జిల్లాల్లో 3 సబ్జెక్టులకు పదోన్నతులు లభించే అవకాశం లేదు. రెండు రోజుల క్రితం స్పౌజ్ అప్పీల్స్‌లో భాగంగా సుమారు 418 మందికి బదిలీలకు అవకాశమిచ్చారు. వారికి బదిలీలకు అవకాశమివ్వడిన నేపథ్యంలో 13 జిల్లాల్లో ఇంగ్లీష్, గణితం, ఫిజిక్స్ వంటి సబ్జెక్టులకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు లభించే అవకాశం లేకుండా పోయింది. అలాగే మిగిలిన 19 జిల్లాల్లో కొందరు జూనియర్లకు కూడా స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు లభించే అవకాశం ఏర్పడబోతోంది. దీంతో ప్రస్తుతం ప్రారంభమైన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల్లో కొన్ని చోట్ల ఒకరకమైన పరిస్థితులు ఉంటే.. మరికొన్ని చోట్ల పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉంటున్నాయి.

## ఉపాధ్యాయుల పదోన్నతుల్లో సమర్థత అంశాన్ని అమలు చేయొద్దు

ప్రభుత్వానికి బహుజన టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుతం చేపట్టనున్న ఉపాధ్యాయుల బదిలీల్లో అడిక్వసీని అమలు చేయొద్దని బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) డిమాండ్ చేసింది. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ప్రభుత్వ నిర్ణయాలు.. సమర్థత అంశాన్ని (అడిక్వసీ) అమలు చేయబోమంటూనే.. అధికారులతో జిల్లాల్లో ప్రభుత్వం దీనినే అమలు చేస్తోందని బీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు కల్పదర్శి చైతన్య ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని జిల్లాల ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల కోసం జరిగిన స్కూల్ అసిస్టెంట్ల సర్వీస్ వెరిఫికేషన్‌కు సంబంధించి సీనియారిటీ లిస్టులో జనరల్, రిజర్వేషన్ కేటగిరి(ఎస్సీ)లను ఒకే కటాఫ్‌లో పిలవడాన్ని తీవ్రంగా ఖండించారు. దీన్నిబట్టి చూస్తే అడిక్వసీని అమలుచేసే ప్రయత్నం ప్రభుత్వ యంత్రాంగం చేస్తోందని స్పష్టంగా అర్థం అవుతోందన్నారు. ఎస్సీలకు సంబం ధించిన సీనియారిటీ లిస్టులో అన్ని జిల్లాల్లో వేరువేరుగా వెరిఫికేషన్ చేయించుకోవడం జరిగిందంటే కుట్ర జరుగుతున్నట్టుగా స్పష్టంగా అర్థం అవుతోందన్నారు. మల్టీజోన్-2లో 1712 జీహెచ్‌ఎం పోస్టులుంటే వాటిలో ఎస్సీలు-204 మందే ఉన్నారని గుర్తు చేశారు. ఇంకా 53 మందికిగానూ ఎంతమంది ఎస్సీ ఉపాధ్యాయులు సర్వీస్ వెరిఫికేసన్ చేయించు కున్నారో.. వారిని ఏ దామాషాలో పిలిచారో వివరంగా తెలియజేయాలని బీటీఏ రాష్ట్ర అధ్యక్షులు చైతన్య డిమాండ్ చేశారు.

## నేడు పలు ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** జలమండలి సరఫరా చేస్తున్న మంచి నీటి సరఫరా పైప్‌లైన్ మైలార్‌దేవర్‌పల్లి ఫేజ్-2లోని 5ఎంఎల్ రిజ ర్వాయర్ 1200 ఎంఎం డయా స్లూయిజ్ వాల్వ్‌కు మరమత్తు పనులు చేప డుతు న్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం 10గంటల నుంచి సా యంత్రం 6 గంటల వరకు పలు ప్రాంతాలలో నీటి సరఫరాలో అంతరాయం ఉం టుందని అధికారులు తెలిపారు. శాస్త్రీపురం(డివిజన్-1), బండ్లగూడ (డివిజన్-2), బోజగుట్ట(డివిజన్-3), ఆళ్లబండ (డివిజన్-4), మధుబన్ నగర్, దుర్గా నర్, సులే మాన్ నగర్, గోల్డెన్ హైట్స్ (డివిజన్-16), కిస్మత్‌పూర్ గంధంగూడ (డివిజన్-18), ధర్మ సాయి (డివి జన్- 20) త దితర ప్రాం తాల్లో నీటి సరఫరా ఉం డదని పొదు పుగా వాడు కోవాలని సూచించారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు కంటిజెన్సీ నిధులు కోటి రూపాయలు విడుదల

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు కంటిజెన్సీ నిధులను విడుదల చేస్తూ ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ ఉత్తర్వులిచ్చారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ జూని యర్ కాలేజీలో రోజువారీ ఖర్చులకు నిధులు లేక.. కాలేజీల్లో చాక్‌పీసెస్‌లను కూడా కొనుగోలు చేయడానికి ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 405 ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు కంటిజెన్సీ నిదులను విడుదల చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు వాటిలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య మేరకు కంటిజెన్సీ నిదులను విడుదల చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు రూ. 1,00,39,792 నిధులను కంటి జెన్సీ నిధుల కింది విడుదల చేశారు. జిల్లా విద్యాశాఖాధికారులు వీటిని ఆయా కాలేజీలకు అందించాలని కోరారు. ఇకపై కంటిజెన్సీ నిధులు లేవనే సాకుతో పనులు చేయకుండా ఉండరాదని సూచించారు.

రాజ్యాంగ పదవుల్లోని వ్యక్తుల మధ్య వివాదాలు

## దేశ ప్రయోజనాలకు ముప్పు

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ లేఖ

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాజ్యాంగ పదవులలో ఉన్న వ్యక్తుల మధ్య వివాదాలు దేశ ప్రయోజనాలకు ముప్పు వాటిల్లుతాయని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. ఈ వివాదాలకు ముగింపు పిలకేందుకు చొరవ తీసుకోవాలని అభ్యర్థిస్తూ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు లేఖరాసినట్లు నిరంజన్ తెలిపారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 74వ రిపబ్లిక్‌డే రాజ్యాంగ బద్ధంగా నడుచుకోకుండా రాజ్యాంగాన్ని అవమానపరిచారన్నారు. వ్యక్తిగత అహంబావాలతో ఘనంగా జరుపుకోవాల్సి న రిపబ్లిక్‌డే ఉత్సవాలను రాజ్‌భవన్‌కు పరిమితం చేయడం శోచనీయం అన్నారు. సిఎం,మంత్రులు ఎట్ హోంకు హాజరుకాకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. మన రాజ్యాంగం రాష్ట్రంలోని మూడు విభాగాలైన శాసనమసభ, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్త బాద్యతలు, విదులను స్పష్టంగా తెలిపిందన్నారు. దురదృష్టవశాత్తు, ఇటీవల కాలంలో ఈ పదవులలో ఉన్న వ్యక్తుల మధ్యవిభేదాలు వారి ప్రకటనలు, కౌంటర్ స్టేట్‌మెంట్‌ల ద్వారా మరింత పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా ఆయా వ్యవస్థలపై ఉన్న విశ్వసనీయత తగ్గిపోతుందని, ఇది పరిపాలనపై ప్రభావం చూపుతుందన్నారు. కొన్ని రాష్ట్రాలలో గవర్నర్‌లు, ముఖ్యమంత్రులు ఒకరిని ఒకరు చూసుకునే స్థితిలో లేరని, ఫలితంగావారు తమ బాధ్యతలను స్వీకరించినప్పుడు ప్రమాణం చేసిన విధంగా బాధ్యతలను నిర్వహించడంలో విఫలమవుతున్నారు. తెలంగాణలో గవర్నర్, ముఖ్యమంత్రి మధ్య విభేదాలు జాతియ పండగైన గణంత్ర దినోత్సవ వేడుకలపై ప్రభావం చూపాయన్నారు. గణతంత్ర దినోత్సవం రాజ్‌భవన్‌కు పరిమితం చేయబడిందని, దీనికి ముఖ్యమంత్రి, అతిని మంత్రి వర్గ సహచరులు ఉద్దేశ్యపూర్వకంగా హాజరు కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రసంగ కాపిని గవర్నర్‌కు అందించలేదని, గవర్నర్ దీన్ని ఆసరాగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై విమర్శనాత్మక వ్యాఖ్యలు చేశారన్నారు. ఇది ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే కాదు తమిళనాడు గవర్నర్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా మాట్లాడుతూ హఠాత్తుగా అసెంబ్లీ నుంచి వెళ్లడం చూశామని, ఇటీవలం కాలంలో న్యూఢిల్లీ, బెంగాలలో కూడా గవర్నర్‌లు, సిఎంల మధ్య వాగ్వాదాన్ని మనం చూస్తూనే ఉన్నామన్నారు. న్యాయమూర్తులు రాజకీయ నాయకుల మాదిరిగా ఎన్నికల్లో పోటీ చేయఅవసరం లేకపోయినా, వారి చర్యలు, తీర్పుల ద్వారా ప్రజల దృష్టిలో ఉంటారని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజుజు అన్నారు. ఇది కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థ మధ్య క్షీణిస్తున్న సంబంధాలను సూచిస్తుందన్నారు. జాతి ప్రయోజనాల కోసం ఎలాంటి జాప్యం లేకుండా ఈ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, లేకపోతే ఈ రాజ్యాంగ వ్యవస్థలపై ప్రజల విశ్వాసం పోతుంది. రాజ్యాంగంలోని మూల సిద్ధాంతాలను రక్షించుకునే విషయంలో తక్షణ శ్రద్ధ, జోక్యం చేసుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా శ్రమించాలి

● మల్కాజ్‌గిరి ఎంపి, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్, ఎంపి రేవంత్‌రెడ్డి

**దౌల్తాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని దౌల్తాబాద్ మండలకేంద్రంలోని చెన్నకేశవ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన మండల నాయకులు కార్యకర్తల సమావేశంలో పిసిసి అధ్యక్షుడు, ఎంపి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సంధర్భంగా ఎంపీ రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ...దేశంలో బీజేపీ,బీఆర్‌ఎస్ పార్టీలు కులాల మధ్య,మతాల ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు మల్కాజిగిరి ఎంపీ రేవంత్‌రెడ్డి హితవుపలికారు. ఈ సంధర్భంగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో భారత్‌లో రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టిన సంధర్భంగా రాహుల్ సందేశాన్ని ప్రతీ గుండెకు,ప్రతీ ఇంటికి చేర్చేందుకు హాత్‌సే హాత్ జోడో కార్యక్రమానికి ఏఐసీసీ పిలుపునిచ్చిందని రేవంత్‌రెడ్డి అన్నారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలసమావేశంలో ఆయన మాట్లాడుతూ హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ప్రతి ఇంటికి హాత్ సే హాత్ జోడో స్టికర్లు అంటించాలని కోరారు. 2009 కంటే ముందు కొడంగల్ పరిస్థితి ఎలా ఉండేదో ఒకసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు. కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీకి గుర్తింపు తేవాలన్నారు. రావులపల్లి, మద్దూర్, కోయిల్‌కొండకు డబుల్ రోడ్డు తీసుకొచ్చిన గనత తనదేనని అన్నారు. కృష్ణా జలాలు తెస్తా అని చెప్పిన వాళ్ళు కనీసం దౌల్తాబాద్ చెరువు తూము మూతపడితే తట్టెడు మట్టి తీయలేదని అన్నారు. ఏ ఊర్లో ఇందిరమ్మ ఇళ్ల లేదో ఆ ఊర్లో కాంగ్రెస్ పార్టీ ఓటు అడగదని అన్నారు. ఏ ఊర్లో బీఆర్‌ఎస్ పార్టీ డబుల్‌బెడ్రూం ఇవ్వలేదో ఆ ఊర్లో కూడా బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఓట్లు అడగొద్దని అన్నారు. ఇందుకు డ్రామరావు సిద్దమా అని సవాల్ విసిరారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కొడంగల్‌లో జరిగిన అభివృద్ధి తప్ప,ఈ అమిదేళ్లలో కొడంగల్‌కు మీరు చేసిందేంటి,అని ప్రశ్నించారు. మన ఓటు మనం వేసుకుంటే,ఎవరిదగ్గరా చేతులు కట్టుకుని నిలబాడాల్సిన అవసరం ఉండదని అన్నారు. నాపై కోపంతో నారాయణపేట్ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ పక్కన పెట్టారని అన్నారు. ఆ ప్రాజెక్టు పూర్తయితే తప్ప కొడంగల్‌కు నీళ్ల వచ్చే పరిస్థితి లేదన్నారు. కొడంగల్ ప్రజలకు నా చేతనైన సాయంయచేశాను. కానీ ఏ ఒక్కరి దగ్గర చేయి చాచలేదన్నారు. ఇది నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్దమని అన్నారు. నేను పాదయాత్రలో ఉన్నా ఇక్కడి సమాచారం నాకు తెలుస్తుందని అన్నారు. అనంతరం వివిధ పార్టీల నుండి చేరిన వారిలో మండలంలోని కౌడీడ్ గ్రామం నుండి రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సురేష్,మునిందర్‌గౌడ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్‌రావ్,జంగం వీరన్న, వెంకట్‌రాములు, బోడి వెంకట్‌రెడ్డి, సత్యపాల్, మలేకాడి గోపాల్ గౌడ్,కొటం రాములు తదితరలు పాల్గొన్నారు.

# రూపురేఖలు మారిన ట్రైకమిషనరేట్లు

**హైదరాబాద్, సైబరాబాద్‌లో నాలుగు, రాచకొండలో ఒక శాంతిభద్రతల జోన్‌ల ఏర్పాటు**

**రెండు మూడు రోజుల్లో కొలువు తీరనున్న కొత్త డిసిపిలు**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కీలకంగా వున్న హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల రూపురేఖలు మారి పోయాయి. కొత్త గా ఏర్పాటైన కాలనీల వల్ల పెరిగిన జనాభాను దృష్టిలో వుంచుకుని హైదరాబాద్, సైబరాబాద్‌లలో కొత్తగా రెండేసి శాంతి భద్రతల జోన్లను ఏర్పాటు చేసిన సర్కారు ఇ దే సమయంలో రాచకొండ కమిషనరేట్‌లో ఒక శాంతి భద్రతల జోన్‌ను ఏర్పాటు చేసింది. హైదరాబాద్ వరకు వస్తే చాలా కాలం క్రితం అనుకున్న సౌత్, ఈస్ట్ జోన్ క ల సుదీర్ఘ నిరీక్షణ తరువాత ఆవిష్కృతమయ్యింది. ఇప్పుడున్న తూర్పు, దక్షిణ మండలాల నుంచి కొన్ని పోలీసు స్టేషన్లను విడదీసి కొత్త జోన్‌ను ఏర్పాటు చేశారు. పాత బస్తీలోని ఐఎస్ సదన్ కేంద్రంగా ఈ జోన్ పనిచేసే వీలుంది. పాతబస్తీలో శాంతి భద్రతల పరంగా ఈ ప్రాంతం ఎంతో ముఖ్యమైనది. రెండు వేల దశకంలోనే ఈ జో న్‌ను ఏర్పాటు చేయాల్సి వున్నా అనేకానేక కారణాల వల్ల ఇది వాయిదా పడి ఇప్పటికీ నెరవేరింది. ఇక నగరంలోని రెండవ జోన్ సౌత్, వెస్ట్ జోన్. ఇప్పుడున్న మధ్య, పశ్చిమ మండలాల నుంచి కొన్ని పోలీసు స్టేషన్లను వేరుచేసి కొత్త జోన్‌ను ఏర్పాటు చేయనున్నారు. కాగా సౌత్ కొత్తగా ఏర్పాటైన ఈస్ట్ జోన్‌లో నాలుగు డివిజన్లు 11 పోలీసు స్టేషన్లు, సౌత్ వెస్ట్ జోన్‌లో నాలుగు డివిజన్లు 12 పోలీసు స్టేషన్లను వుండేలా చూశారు. కాగా సౌత్, వెస్ట్ మొహదీపట్నం చౌరస్తాలో గల ఆసిఫ్‌నగర్ ఎసిపి కా ర్యాలయం కేంద్రంగా పనిచేసే వీలుంది. ఈ చౌరస్తాలో బడా బంగళా నిర్మిస్తుండడంతో కొత్త జోన్ డిసిపి ఇక్కడి నుంచే పనిచేసే వీలుంది. కొత్త జోన్‌ల ఏర్పాటుతో హై దరాబాద్ నగర పోలీసు విభాగంలో శాంతి భద్రతల పరంగా ఇప్పుడున్న ఐదు జోన్లకు బదులు ఏడు జోన్లుగా మారుతున్నాయి. ఇదే సమయంలో కొత్తగా 10 ఎసిపి డి విజన్లు ఏర్పాటు కానున్నాయి. దీంతో పాటు 13 పోలీసు స్టేషన్లు కొత్తగా ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఎసిపి డివిజన్లు 17 నుంచి 27కు పోలీసు స్టేషన్లు 60 నుం చి 73కు పెరగనున్నాయి. కొత్తగా రెండు జోన్ల ఏర్పాటుతో పాటు ఎసిపి డివిజన్లు, నూతన పోలీసు స్టేషన్ల ఏర్పాటుతో ఏడు జోన్లలో మార్పులు చోటుచేసుకోబోతున్నా యి. ఇదివరకున్న కొన్ని డివిజన్లు కనుమరుగై కొత్తగా మరికొన్ని రానున్నాయి. ఇక సైబరాబాద్ వరకు వస్తే ఈ కమిషనరేట్‌లో కొత్తగా రెండు శాంతి భద్రతల జోన్‌లు ఏర్పాటయ్యాయి. ఇందులో మొదటిది రాజేంద్రనగర్ డివిజన్ కాగా రెండవది మేడ్చల్ డివిజన్. రాజేంద్రనగర్ డివిజన్ వ్యవసాయ కళాశాలలోని పాత బెటర్నరీ కాలేజి భవనం కేంద్రంగా పనిచేయనుండగా మేడ్చల్ డివిజన్ పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్ కేంద్రంగా పనిచేసే వీలుంది. ఇక రాచకొండ కమిషనరేట్‌లో మహేశ్వరం పేరిట కొత్తగా శాంతి భద్రతల జోన్ ఏర్పాటయ్యింది. ఇబ్రహీంపట్నం కేంద్రం గా ఈ డివిజన్ పనిచేసే వీలుంది. ఇదే సమయంలో రాచకొండ కమిషనరేట్‌కు కొత్తగా ట్రాఫిక్ వి భాగానికి మరో డిసిపి పోస్టు మంజూర య్యింది. ఇప్పటి వరకు ట్రాఫిక్ విభాగానికి ఒక్క పోస్టు మాత్రమే వుండగా తాజాగా మరో పోస్టు మంజూరవడంతో ఈ సంఖ్య రెండుకు చేరింది. కాగా ఇదే సమయంలో ఈ రెండు కమిషనరేట్లలోనూ త్వరలో డివిజన్లు, పోలీసు స్టేషన్ల సంఖ్య పెరగనున్నాయి. ఇక మూడు కమిషనరేట్లలో శాంతి భద్రతల విభాగాలకు సంబంధించి కొత్తగా ఏర్పాటైన జోన్లకు డిసిపిలను సర్కారు నియమించగా వీరంతా ఒకటి రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించే వీలుంది.

# తెలంగాణలోనే మొదటి కేబుల్‌కార్

● మన్యంకొండపైకి ఏర్పాటు.. దాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం

● బ్రహ్మోత్సవాలపై పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమీక్ష



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి 27, ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అతిపెద్ద దేవాలయం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కనీసం పుణ్యస్నానాలు ఆచరించ డానికి కూడా నీళ్లు దొరకని మన్యంకొండ ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దు తున్నట్లు పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలోని మన్యంకొండ బ్రహ్మోత్సవాలపై మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అతి ప్రాచీన ఆలయంగా పేరుగాంచి, పేదల తిరుపతిగా విరాజిల్లుతున్న మన్యంకొండకు తెలంగాణలోనే మొదటి కేబుల్ కార్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. మన్యంకొండ బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసేందుకు అధికారులు భాగస్వాములు కావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొండపైన 18ప్రత్యేక గదులతో విశాలమైన రోడ్లు, పార్కింగ్, నీటి వసతితో ఆలయం అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీకి అనుగుణంగా శానిటేషన్, లైటింగ్, నీటి సదుపాయం, రవాణా, పార్కింగ్ తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. కలెక్టర్ వెంకట్రావు, అదనపు కలెక్టర్లు తేజస్‌నందలాల్ పవార్, సీతారామారావు, ఎస్పీ కే నరసింహ పాల్గొన్నారు.

# సీనియర్ నటి జమున మృతికి వామపక్షాల సంతాపం

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** సీనియర్ నటి జమున మృతికి సీపీఐ, సీపీఎం సంతాపం ప్రకటించాయి. జమున మృతి పట్ల సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంతాపం ప్రకటించారు. వారి కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు. వామపక్ష భావ జాలం కలిగిన ప్రజానాట్యమండలి వ్యవస్థాపకుడు గరికపాటి రాజారావు ద్వారా కళారంగంలోకి అడుగుపెట్టిన జమున.. తమిళ, తెలుగు, హిందీ భాషల్లో అనేచ చిత్రాల్లో మంచి పాత్రల్లో నటించి ప్రజలకు చేరువయ్యారని గుర్తుచేశారు. పార్లమెంటుసభ్యురాలుగా కూడా జమున సేవలు అందించారని, వారి మరణం చిత్ర పరిశ్రమకు, అభిమానులకు తీరని లోటన్నారు. ప్రముఖ నటి జమున మరణం తెలుగునాట సాంస్కృతిక ఉద్యమానికి ముఖ్యం గా సినీరంగానికి తీరనిలోటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. జమున చిన్న వయస్సులోనే ప్రజానాట్య మండలి అధ్వర్యంలో ప్రదర్శించే మా భూమి నాట కంలో ఒక పాత్ర ద్వారా కళారంగంలో ప్రవేశించి, ప్రజానాట్యమండలి దర్శకులు, ప్రయోక్త, నిర్మాత డాక్టర్ గరికపాటి రాజారావు, బుర్రకథ పితామహుడు నాజర్, మిక్కిలినేని రాధాకృష్ణ మూర్తి మొదలుగు వారితో పనిచేశారని గుర్తు చేశారు. 16 యేళ్ల వయస్సులోనే డాక్టర్ రాజా రావు దర్శకత్వంలో వచ్చిన పుట్టిల్లు సినిమాతో సినీరంగప్రవేశం చేశారని అన్నారు. ఆ తరు వాత సినీరంగంలో తిరుగులేని నాయకురాలిగా వివిధరకాల పాత్రలు ధరించి దక్షిణ భారత దేశంలో ఒక పేరెన్నికగన్న నాయకురాలిగా పేరొందారని చెప్పారు. జమున మరణం పట్ల కూనంనేని సాంబశివరావు, ప్రజానాట్యమండలి జాతీయ నాయకుడు కందిమల్ల ప్రతాప్‌రెడ్డి సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు.

## అగ్నిప్రమాదానికి గురైన డెక్కన్‌మాల్ భవనం కూల్చివేత షురూ



**హైదరాబాద్ (కంటోన్మెంట్), జనవరి 27, ప్రభాతవార్త:** సికిందరాబాద్ రామ్‌గోపాల్‌పేట్ మినిస్టర్ రోడ్డు ప్రధాన రోడ్డు మార్గంలోని డెక్కన్ మాల్ భవనంలో అగ్నిప్రమాదం ఘటనలో దెబ్బతిన్న భవనాన్ని శుక్రవారం కూల్చివేత కార్యక్రమాలను జిహెచ్‌ఎంసి అధికారులు ప్రారం భించారు. భవ నాన్ని కూల్చి వేసేందుకు భారీ క్రేన్, కంప్రెషర్ యంత్రాన్ని భవనంపై తీసుకెళ్లి క్రైన్‌తో అలాగే పట్టి ఉంచి ఒక్కో స్లాబ్‌ను కూల్చి వేస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా భవనం చుట్టుప్రక్కల ఉన్న ఇండ్లకు, ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరుగకుండా బస్తీ వాసులను ముందుగానే ఖాళీ చేయించారు. ఆ మార్గం నుంచి వెళ్లే వాహనాల రాకపోకలను నిలిపి వేశారు. మాలిక్ డెమాలిషన్ కంపెనీ కూల్చివేత టెండర్‌ను అందుకోగా కూల్చివేసిన సిమెంట్ పెల్లలను, డెబ్రిస్‌ను వెను వెంటనే తొలగిస్తున్నారు. భవనాన్ని కూల్చి వేతల సమయాల్లో బారీ బందో బస్తూ ఏర్పాటు చేశారు. ఈ కూల్చి వేతలు వారం రోజుల వరకు కొనసాగుతుందని జిహెచ్‌ఎంసి, టౌన్‌ప్లానింగ్ అధికారులు తెలిపారు. అయితే డెక్కన్ మాల్ భవనంలో గురువారం రాత్రి కూడా మంటలు చెలరేగాయి. వెంటనే సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌ను తీసుకువచ్చి మంటలను ఆర్పివేశారు. ఘటన జరిగి వారం రోజులైన కూడా మంటలు చెలరేగడంతో స్థానికులు ఆందోళనకు గురైయ్యారు.

## నాబార్డుతో రూ.3000 కోట్ల రుణం

తక్షణం రైతులకు చెల్లింపులు

పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** వానాకాలం సీజన్‌లో పౌరసరఫరాల సంస్థ రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపు చేయడానికి నాబార్డు ద్వారా రూ.3000కోట్ల రూపాయల రుణం తీసుకోవడం జరిగిందని పౌరసరఫరా సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా జరిగిన పౌరసరఫరాల సంస్థ బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రుణ సేకరణ నిమిత్తం నిర్వహించిన టెండర్లో నాబార్డు సింగిల్ టెండర్ వేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన రుణపరిమితి నిబంధనలకు అనుగుణంగా నాబార్డు నుంచి రుణ సేకరణ జరిపినట్లు తెలిపారు. ఈ యేడాది వానాకాలంలో పౌరసరఫరాల సంస్థ 9.65లక్షల మంది రైతుల నుంచి రూ.13,189 కోట్ల విలువ చేసే 64.12 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రూ. 3000కోట్ల రూపాయల్లో రూ.500కోట్ల వరకురైతులకు చెల్లింపులు చేయగా, మిగిలిన మొత్తం గతంలో తీసుకున్న స్వల్పకాలిక రుణాలను తిరిగి చెల్లించ డానికి ఉపయోగపడుతుందని చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ తెలిపారు.

## 15 షరతులతో షర్మిల పాదయాత్రకు పోలీసుల అనుమతి

వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రజాప్రస్థానం పాదయాత్రకు వరంగల్ పోలీసులు అనుమతి ఇచ్చారు. ఈనెల 28వ తేది నుంచి పాదయాత్ర కొనసాగించేందుకు అనుమతి కావాలని కోరగా ఫిబ్రవరి 2వ తేది నుంచి పాదయాత్ర కొనసాగేందుకు అనుమతి ఇచ్చారు. 15 షరతులతో అనుమతి ఇచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం ప్రారంభం కావాల్సిన యాత్ర ఫిబ్రవరి 2వ తేది నుంచి కొన సాగతనుంది. పాదయాత్ర ఆగిన చోట నర్సంపేట నియోజకవర్గం శంకరమ్మ తాండ నుంచి పాదయాత్ర ప్రారంభం కానుంది. ప్రజాప్రస్థానం పాదయాత్ర ఇప్పటికే 3512 కిలో మీటర్లు పూర్తికాగా నాలుగు వేల కిలోమీటర్లు పూర్తిచేసేందుకు 25 రోజులు పాటు పాదయాత్ర సాగనుంది. ముగింపు సభ పాలేరు నియోజక వర్గంలో భారీ ఎత్తున నిర్వహించేందుకు పార్టీ యాంత్రాంగం సిద్ధం చేస్తు న్నారు. ఎక్కడా లేని విధంగా, ఎవరికి లేని విధంగా తన పాదయాత్రకు షరతులు పెట్టడంపై షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. మా పాదయాత్ర కెసిఆర్ పాలనకు అంతిమయాత్ర అన్నారు. ప్రజలు బ్రహ్మరథం పడుతుందే కెసిఆర్‌కు భయం పట్టుకుందన్నారు. ప్రశ్నించే గొంతును నొక్కాలని చూస్తు న్నారని, అందుకే 15 షరతులతో అనుమతి ఇచ్చారన్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం.. శరత్‌చంద్రారెడ్డికి మధ్యంతర బెయిల్

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాత వార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుడుగా వున్న అరబిందో ఫార్మ డైరెక్టర్ శరత్‌చంద్రా రెడ్డికి ఢిల్లీలో ని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం నాడు మధ్యంతర బెయిలు మంజూరు చేసింది. రెండు లక్షల రూపాయల పూచీకత్తుతో కోర్టు బెయిలు మంజూరు చేసింది. నానమ్మ అంత్యక్రియల దృష్ట్యా ఆయనకు కోర్టు బెయిలు ఇచ్చిందని ఈడీ అధికారులు తెలిపారు. కాగా నానమ్మ అంత్యక్రియలు ముగిసిన తరువాత ఆయన మళ్లీ ఇడి ఎదుట సరెండర్ కావాల్సి వుంటుంది.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు

సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B) సర్కిల్, ఖమ్మం నిట్ నం.32/SEK/2022-23, తేది: 24.01.2023 ప్రకారం, ఖమ్మం జిల్లాలో ఖమ్మం సర్కిల్‌లో 2 రోడ్ పనులకు టెండర్లు కోరబడుతున్నవి. కాగోరు బిడ్డర్లు టెండర్ షెడ్యూల్, www.tender.telangana.gov.in వద్ద డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. చివరి తేది: 02.02.2023 మ.3.30 గం.వరకు.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B), ఖమ్మం సర్కిల్ :: ఖమ్మం

DIPR.No.3307-DP/CL/Advt/1/2022-23, తేది: 27.01.2023

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక (01) పనికి గాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం పై టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. నెం.DB/PA TO E.E/15/Tender/R&B/MBNR/2022-23, తేది: 24.01.2023. టెండరుదారులు టెండరు షెడ్యూళ్లను https://telangana.gov.in నుండి 27.01.2023న సా॥ 5.00 గం.ల నుండి 01.02.2023న మ॥ 3.30 గం.ల వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

సం/- జిల్లా రోడ్లు & భవనముల అధికారి, మహబూబ్‌నగర్

DIPR.No.3299-DP/CL/Advt/1/2022-23, తేది: 27.01.2023

తెలంగాణ ప్రభుత్వం
తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ, సూర్యాపేట జిల్లా
ఇ-టెండర్ ప్రకటన

తేది: 25.01.2023

తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ, సూర్యాపేట అటవీ మండలాధికారి, సూర్యాపేట క్షేత్రాధికారి గారి పరిధిలో గల ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వారి క్వార్టర్ (Quarter) నిర్మాణం కొరకు ఇ-టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. పూర్తి టెండరు ప్రకటన కొరకు, ఆన్‌లైన్‌లో పాల్గొనుటకు https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌ను తేది: 26.01.2023 తరువాత దర్శించగలరు. ఇతర వివరముల కొరకు ఆఫీస్ పనివేళలలో సంప్రదించవలసిన నెంబరు- సూపరింటెండెంట్- 9492171204.

సం/-. వి.సతీష్ కుమార్, జిల్లా అటవీ అధికారి, సూర్యాపేట.

DIPR.No.3295-DP/CL/Advt/1/2022-23 తేది: 27.01.2023

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ విభాగము
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయము, మిషన్ భగీరథ వలయము, మహబూబ్‌నగర్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు

వ.నెం.1, టెండరు ప్రకటన నెం. మరియు తేది: T1/Tenders/26/2022-23, తేది: 25.01.2023, పని పేరు: మహబూబ్‌నగర్ జిల్లా, బాలానగర్ (మం.), పెద్దపల్లి (గ్రా)లోని యెల్లూరు సెగ్మెంటు యందు M/s.త్రుక్షకు బల్క్ వాటర్ కనెక్షన్ల కోసం పైపులైనును వేయుట, అంచనా విలువ (రూ.లక్షలలో): 45.00, గ్రాంటు: TDWSCL డిపాజిట్ గ్రాంటు, పిలుపు నెం: 1వ పిలుపు, ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ పై టెండరు డాక్యుమెంట్ల లభ్యత: 30.01.2023, టెండర్ల స్వీకరణ: 06.02.2023న సా॥5.00 గం.లు, టెండర్లు తెరుచుట: 07.02.2023న ఉ॥11.00 గం.లు.

DIPR.No.3308-DP/CL/Advt/1/2022-23, తేది: 27.01.2023 సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు

వార్త

ఒక్క శత్రువు కూడా లేనివాడికి ఒక్క మిత్రుడు కూడా ఉండడు.

-లా ఎస్ట్రేంజ్

-ఆల్‌ఫ్రెడ్ టెనిసన్

# పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి!

విద్యాసంవత్సరానికి సంబంధించి పరీక్షల తేదీలు ప్రకటించడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో టెన్షన్ ప్రారంభమయింది. పరీక్షావిధానంలో మార్పులు, తప్పులులేని ప్రశ్నాపత్రాలు ఇవ్వడంలో విఫలం, లీక్‌లు సర్వసాధారణంగా జరుగుతుండడంతో ఈసారి ఎలా ఉంటుందోననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉండే పదోతరగతి, ఇంటర్మీడియేట్, కొన్ని యూనివర్సిటీలునిర్వహిస్తున్న డిగ్రీకోర్సులు, ఎంసెట్, నీట్‌లాంటి ఇతర కామన్ ఎంట్రన్స్ పరీక్షలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంత సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నాయనేది కాదనలేని వాస్తవం. ఎప్పటికప్పుడు తప్పులు జరగకుండా ప్రశ్నాపత్రాలు రూపొందించి పరీక్షలు పటిష్ట నిర్వహణకు చర్యలు తీసుకుంటామని పాలకులు పాతపాటే పాడుతున్నారు. గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వ హామీలపై విద్యార్థుల్లోనూ, వారి తల్లిదండ్రుల్లోనూ నమ్మకాలు కలగడం లేదు. లీక్‌లు, ఒకపక్క తప్పులు, పాలకుల చేతకానితనానికి నిదర్శనంగా మిగులుతున్నాయి. దీంతో ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిపోతుంది. అధికారంలో ఎవరుఉన్నా, ఏ పార్టీఉన్నా పరీక్షల నిర్వహణలో విఫలమవుతున్నాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. గతంలో ప్రశ్నాపత్రాలు లీక్ అయిన విషయం కొన్ని సందర్భాల్లో బయటపడుతున్నది. ప్రభుత్వాలు విధిలేని పరిస్థితుల్లో పరీక్షలు వాయిదావేస్తున్నాయి. కొన్నిసార్లు ఈ లీక్‌ల విషయం రాజకీయ పార్టీలు పత్రికావిలేకరుల సమావేశాలు పెట్టి వెల్లడిస్తేకానీ తెలియనిపరిస్థితి. ఈ లీక్‌ల గుట్టురట్టు కాకుండా ఉంటే వారు పరీక్షలు రద్దు చేసే ప్రసక్తేరాదు. రద్దయిన పరీక్షలకు తిరిగి హాజరు కావాల్సిన విద్యార్థుల పరిస్థితి ఒక్కసారి ప్రభుత్వాలు ఆలోచించాలి. రాత్రింబవళ్లు కష్టపడి పరీక్షలకు తయారైరాయాల్సిన సమయానికి వాయిదాపడినా రాసినపరీక్షలు మళ్లీ రాయాలన్నా విద్యార్థులు ఎంతటి నిరాశానిస్పృహలకు గురవుతారో పాలకులు ఆలోచించడం లేదు. ఇక ప్రశ్నాపత్రాలు లీక్ అయి అది బయటపడకుండా ఉంటే ఆ ప్రశ్నాపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నాపత్రాల జవాబులు కంఠస్తం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా మేధావులుగా పైకివెళ్లిపోతుంటే సంవత్సరం పొడవునా శ్రద్ధాసక్తులతో కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పరీక్షావిధానంలో ఉన్న లొసుగులను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఇవి అసలు ఏ దశలో లీక్ అవుతున్నాయి? బాధ్యులెవరు? ప్రశ్నాపత్రాలు తయారు చేసేవారా? లేక సరిచూసి సక్రమంగా ఉన్నాయా? లేదా అని నిర్ధారించేవారా? లేక ఈ పత్రాలు రహస్యంగా ముద్రించేందుకు లక్షలాది రూపాయలు అదనంగా పొందుతున్న ప్రింటింగ్‌ప్రెస్ యజమానులా? లేక రెట్టింపుమొత్తంలో ప్రభుత్వం నుంచి డబ్బులు తీసుకుంటూ రవాణా చేస్తున్న ట్రాన్స్‌పోర్టర్‌లా? లేక పరీక్షా కేంద్రాలకు చేరిన తర్వాత అది నిర్వహిస్తున్న అధికారులా? తదితర విషయాలు లోతుగా పరిశీలించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. గతంలో మెడికల్ ప్రశ్నాపత్రాలు రూపొందించిన ప్రొఫెసరే లీక్‌కు బాధ్యులు కాగా మరొకసారి ప్రశ్నాపత్రాలు ముద్రించిన ప్రింటింగ్ ప్రెస్ యజమాని బాధ్యుడైనట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడయింది. అంతేకాదు ఆ ప్రింటింగ్ ప్రెస్‌యజమానికి తనకు ఈ ప్రశ్నాపత్రాల ముద్రణ కాంట్రాక్టు విషయంలో సహాయపడిన కొందరు అధికారులకు ఏమేరకు ప్రతిఫలంగా దక్షిణతాంబూలాలు చెల్లించారో అధికారులు కూపీలాగగలిగారు. అవన్నీ రికార్డులకే పరిమితమయ్యాయి. ఇలాంటి సంఘటనలన్నీ విద్యావ్యవస్థప్రతిష్టతను దెబ్బతీస్తున్నాయి. చదువులతల్లి సరస్వతీదేవిని నడిబజారులో విక్రయించే ఘోరపరిస్థితికి చేరడం, చదివే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. నిత్య అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచాల్సిన విద్యావిధానం డబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం అత్యంత దురదృష్టకరం. ఇందుకు కోచింగ్ సెంటర్లను కానీ, మరికొన్ని విజిలెన్స్ కాలేజీలను కానీ నిందించి ప్రయోజనం లేదు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చి స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశం కల్పించిన వారిని నిందించాలి. అయితే వారిని విమర్శించే ముందు ఈ పరీక్షల నిర్వహణకు వేలాది రూపాయల జీతభత్యాలు తీసుకుంటూ బాధ్యత వహిస్తున్న కొందరు అధికారులను నిలదీయాలి. ఆయాశాఖల్లోని కొందరు అధికారుల అవినీతి, ఆశ్రితపక్షపాతం, అశ్రద్ధ వీటన్నింటిని మించి రాజకీయజోక్యం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు పటిష్టచర్యలు తీసుకుంటామని పాలకులు పదే పదే చెప్తున్నా అవి ఆచరణలోమాత్రం కన్పించడం లేదు. కేవలం కొందరు అధికారుల వల్లనే ప్రభుత్వం అప్రతిష్ట పాలవుతున్నది. పాలకులు ఇప్పటికైనా కళ్లుతెరిచి ఈసారి జరగబోయే పరీక్షలన్నింటిని పకడ్బందీగా నిర్వహించాలి. అక్రమాలకు బాధ్యులైనవారిని ఉద్యోగాల నుంచి తొలగించడమే కాకుండా క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేసివారి ఫొటోలను పత్రికలలో వాల్‌పోస్టర్ల ద్వారా ప్రచురించి ప్రజలకు తెలియ చేయాలి. పాలకులు అలాంటి కఠిన చర్యలు తీసుకోకపోతే డబ్బులతో ర్యాంకులు కొనుక్కోవాలని ఆశపడేవారికి, ప్రశ్నాపత్రాల వ్యాపారం చేసేవారికి జంకు భయం ఉండదు. ప్రశ్నాపత్రాల కొనుగోలులో భాగస్వాములవుతున్న కళాశాల యజమానులపై క్రిమినల్ చర్యలు చేపట్టి వారి పేరుపై విద్యావ్యాపారం చేయకుండా నిరోధించాలి. ర్యాంకులు పండించి రాత్రికిరాత్రే కుబేరులు కావాలనుకునే వీరి దురాశలకు అడ్డుకట్టవేయాలి.

> డబ్బుతో స్నేహితుల్ని సంపాదించడం సులభమే కానీ డబ్బు లేకుండా వారిని సంపాదించుకోవడమే అసలైన గొప్పతనం.
>
> క్రిస్టఫర్ బావిస్టర్



> కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు కానీ నటించే మిత్రుడు శత్రువు కన్నా ప్రమాదకరం.
>
> జాన్‌గే



# గాంధేయవాదుల బ్రాందీయం!

**ప్రభుత్వాలు రూపొందించే మద్యం విధానాలు, అందువల్ల పెరుగుతున్న మద్యం ఆదాయం అంతిమంగా సమాజంపై అనేక రూపాల్లో దుష్ప్రభావం చూపుతున్నది. తాగుడుమూలంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు, గృహహింస, లైగింక వేధింపులు లాంటి నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. ఎనభై శాతం ప్రమాదాలకు మద్యంమత్తే కారణమని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఏదిఏమైనా పాలకులే పూనుకొని జనానికి మద్యం మత్తు ఎక్కించే ప్రయత్నాలు చేయడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ఒకపక్క ప్రజాసంక్షేమం అంటూ అందుకోసం మరొకపక్క ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సంక్షోభంలోకి నెట్టడం ఏమాత్రం సమంజసంకాదు. అంతేకాదు మహాత్ముడు చూపించిన బాటలోనే నడుస్తామని చెపుతూ ప్రతిఏడాది క్రమం తప్పకుండా జరుపుకొంటున్న జయంతి,వర్ధంతులకు అర్థంపర్థం ఉండదు.**

దామెర్ల సాయిబాబ

'జనవరి ముప్పై సోదరా జాతికి ముప్పై నాదిరా, కరంచంద్ నేడుండినా ఈ నిషా బంద్‌కాకుండేనా' అన్నాడోకవి. నిజంగా గాంధీ మహాత్ముడే నేడుంటే ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యం ఇలా ఏరులా పారుండేదా? అనేది అందరిని వేధిస్తున్న ప్రశ్న. రేపు సోమవారం జనవరి 30 తేదీన దేశవ్యాప్తంగా గాంధీ మహాత్ముని వర్ధంతులు జరుపుకుంటారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు చోటా నాయకుల నుంచి దేశ నాయకుల వరకు ఎవరిస్థాయిలో వారు మహాత్మునికి శ్రద్ధాంజలి ఘటిస్తారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని, దేశ ప్రజలకు పిలుపునిస్తారు. ఢిల్లీలోని మహాత్ముని సమాధి వద్దకు రాష్ట్రపతి, ప్రధానమంత్రి, మంత్రులు, మాజీ మంత్రులు, ప్రతిపక్షనేతలు, ఒక్కరేమిటి అందరూ రాజకీయ నాయకులు మహాత్ముని స్మరించుకొని శ్రద్ధాంజలి ఘటిస్తారు. హైదరాబాద్‌లో కూడా బాపూఘాట్ వద్దకు వెళ్లి రాష్ట్రనాయకులు ఇదే కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తారు. ఆయనే తమకు ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తామని, ప్రజలు ఆ మార్గంలోనే నడవాలని పిలుపునిస్తారు. ఆ ఒక్కరోజు మద్యం తాగడం మానేస్తామని ప్రతిజ్ఞచేసే నేతలు కూడా లేకపోలేదు. ఏదిఏమైనా దేశవ్యాప్తంగా మహాత్ముని వర్ధంతి కార్యక్రమాలు క్రమం తప్పకుండా ఆనాటి నుంచి చేస్తూనేఉన్నారు. అలాగే జయంతి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. కానీ దేశంలో ఏదో ఒకటి,రెండు రాష్ట్రాలు తప్ప మద్యం ఏరులైపారుతున్నదనే చెప్పొచ్చు. మద్యాన్ని నిషేధించిన బీహార్ లాంటి రాష్ట్రాల్లో కల్తీ మద్యం తాగి పదుల సంఖ్యలో పేదలు మరణించారంటే నిషేధం ఏలా అమలౌతుందో అర్థమౌతుంది. మహాత్ముడు ఏం చెప్పారు, ఏం చేస్తున్నారు, విధానాలు ఎలా రూపొందిస్తున్నారు? ఎలా అమలు చేస్తున్నారో ఒక్కసారి మననం చేసుకుంటే మన నేతల మనసులకే తెలుస్తుంది. నిజానికి మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం మద్యనిషేధం. ఆనాడు కాంగ్రెస్‌పార్టీకి సంబంధించే కాదు ఇతర పార్టీలు కూడా మద్యపానాన్ని దేశం నుంచి పారద్రోలాలనేదే సిద్ధాంతం, నినాదం. ప్రధానంగా అఖిలభారత కాంగ్రెస్ సమావేశంలో ఎన్నో తీర్మానాలు చేశారు. మద్యానికి బానిసై అనారోగ్యం పాలై కుటుంబాలకు కుటుంబాలే రోడ్డున పడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుండి మద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగా స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీ నుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగా ఉన్న ఆంధ్ర,రాయలసీమ ప్రాంతాల్లో ఆనాడు దీనిని విజయవంతంగా అమలు చేశారు. ముఖ్యంగా మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించి చెప్పడంలోనూ, మరొకపక్క అక్రమంగా మద్యం తయారు చేసేవారిపై ఉక్కుపాదం మోపడంలోనూ ఆనాటి ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించింది. అందుకే అప్పట్లో తాగుబోతులు అంటేనే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలు ఉండకపోయేవి. ఎక్కడో రహస్యంగా మద్యం సేవించాలనుకున్నా, తాగి పదిమందిలోకి రావాలనుకున్నా భయపడేవారు. తాగుబోతులంటేనే ప్రజల్లో ఒకరకమైన హేయ భావం ఉండేది. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి పాలకులు విజయం సాధించారనే చెప్పొచ్చు. తాగుబోతులైన యువకులకు పెండ్లికావడం కూడా కష్టతరమైన పరిస్థితులు ఏర్పడ్డాయంటే ఆనాటి పాలకులు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్యవాదులు ఎంత త్రికరణశుద్ధిగా పనిచేశారో అర్థం చేసుకోవచ్చు. మద్యం రక్కసి రాష్ట్రాన్ని వదిలిపెట్టాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కానీ మారిన పరిస్థితులు, కలుషితమైన రాజకీయాలతో 1960ప్రాంతంలో నిషేధాన్ని అమలు చేయడం కష్టతరంగా పరిణమించింది. సారా తయారీదారులు కొందరు రాజకీయనాయకుల అండతో నిషేధానికి తూట్లు పొడవడం ప్రారంభించారు. మద్యనిషేధం వల్ల కోట్లాది రూపాయల ఆదాయం ప్రభుత్వం కోల్పోతుందని, దాన్ని ఎత్తివేయాలనే వాదన లేవదీశారు. దీనికితోడు అప్పుట్లో తెలంగాణ ప్రాంతంలో నిషేధం అమలులో లేకపోవడం వల్ల ఆదాయం ఆనాడు యాభై కోట్ల రూపాయలకుపైగా ఉండడం ఒకే రాష్ట్రంలో ఒక దగ్గర నిషేధం, మరొక చోట నిషేధం లేకపోవడం వంటి కారణాలతో ఎన్నో తర్జనభర్జనల అనంతరం 1969 ప్రాంతంలో నిషేధానికి స్వస్తిపలికారు. దీంతో ఆనాడు రాష్ట్రప్రభుత్వం మద్యం

## ఒక్క మాట

ద్వారా వంద కోట్లరూపాయల ఆదాయం సంపాదనతో ఆరంభమైంది. అప్పటి నుంచి అంచలంచెలుగా పెరుగుతూ వేలాది కోట్లకు చేరుకున్నది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైపోయింది. నియోజకవర్గాల్లో ఎన్ని మంచిపనులు చేసినా, ఎంత డబ్బు వెదజల్లినా, సారా, మద్యం పంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒక దశలో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగిపోయింది. సారా రాజుల సామ్రాజ్యాలు ఏర్పడ్డాయి. ప్రైవేట్ సైన్యాలు ఏర్పాటుచేసుకున్నారు. వారి అనుమతి లేకుండా అక్రమంగా సారా అమ్మేవారిపై దాడులు చేయడం లాంటి కార్యక్రమాలు ఆరంభమయ్యాయి. మరోపక్క రాజకీయ నాయకులు మద్యనిషేధాన్ని ఒక ఆయుధంగా మార్చుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. అధికారపక్షాన్ని ఇరుకునపెట్టేందుకు మద్యాన్ని నిషేధించాలంటూ ఉద్యమాలు ప్రారంభించారు. వారే అధికారంలోకి రాగానే ఆ నినాదాన్ని పక్కకు పెట్టారు. 1990లో నెల్లూరు జిల్లాలో మద్యం బాధిత కుటుంబాలకు చెందిన మహిళలు ఉద్యమించారు. వీరికితోడుగా కొందరు అధికారులు ఆనాడు కీలక బాధ్యతల్లో ఉన్న రాష్ట్ర గవర్నర్, ఆయన సతీమణి లాంటి వారు కూడా మద్యానికి వ్యతిరేకంగా గళంవిప్పారు. తీవ్రతను గ్రహించిన ఆనాటి ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డి 1994 ఏప్రిల్ ఒకటినసారాను నిషేధించి పాక్షికంగా నిషేధాన్ని అమలుకు శ్రీకారంచుట్టారు. కానీ అప్పటికే ఆరువందల కోట్ల రూపాయలకుపైగా ఆదాయం కోల్పోతుందని అధికారులు గగ్గోలు పెట్టారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉంటూ అధికార పీఠాన్ని అధిష్టించేందుకు ఆరాటపడుతున్న తెలుగుదేశాధీశుడు ఎన్టీరామారావు పాక్షిక నిషేధంతో ఆశించిన ఫలితాలు రావని సంపూర్ణ మద్యనిషేధమే సరైన మార్గమని పిలుపునిచ్చారు. అప్పటికే ఉద్యమిస్తున్న స్వచ్ఛంద సంస్థలతో గొంతు కలిపారు. ఆ ఎన్నికల్లో ఈ నినాదం తెలుగుదేశం పార్టీకి ఎంతో ఉపయోగపడింది. ప్రధానంగా మహిళలు ఆ మాటలు నమ్మి అఖండ మెజార్టీతో తెలుగుదేశాన్ని గద్దెనెక్కించారు. వేలాది మంది ప్రజలు, పార్టీ కార్యకర్తలు అభిమానుల సమక్షంలో హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ఎన్టీరామారావు ప్రమాణస్వీకారం చేసిన అనంతరం సంపూర్ణ మద్యనిషేధం ప్రకటిస్తూ ఫైలుపై తొలి సంతకం చేశారు. దీంతో మద్యానికి, సారాకు రాష్ట్రంలో ముగింపు పలికినట్లేనని అందరూ సంతోషపడ్డారు. ఆ తర్వాత వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం మద్యం అమ్మకానికి తెరతీసింది. చంద్రబాబును గద్దెదింపడానికి మళ్లీ కాంగ్రెస్‌నేతలు మద్యనిషేధాన్ని ఒక ఆయుధంగా వాడుకున్నారు. దశలవారీగా తగ్గిస్తామని వేదికలు ఎక్కి ఉపన్యాసాలు ఇచ్చారు. మేనిఫెస్టోలో కూడా చేర్చారు. కానీ అధికారంలోకి రాగానే ఆ హామీలన్ని విస్మరించి మద్యం ఎలా అమ్మాలి? ఎలా ఆదాయాన్ని పెంచుకోవాలి? అనే మార్గాన్వేషణ చేసి అమ్మకాలకు తెరలేపారు. అప్పటి నుండి మద్యం అమ్మకానికి అదుపు లేకుండాపోయింది. రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా రెండు రాష్ట్రాలు పోటీపడి అమ్మకాలు సాగిస్తున్నాయి. ఆదాయం కోసమే ప్రభుత్వ దుకాణం తెరిపించి మద్యం 'సేవించండి ప్రభుత్వానికి ఆదాయాన్ని చేకూర్చండి' అంటూ బతిమాలి, భంగపడి తాగించే దురదృష్టపు రోజులు నేడు నెలకొన్నాయి. అక్రమ సారాను నిరోధించలేక దానిస్థానంలో పేదలకు అందుబాటులో ఉండేవిధంగా చీప్‌లిక్కర్‌ను ప్రవేశపెట్టారు. రేపురాబోయే బడ్జెట్లోకూడా ఆయా రాష్ట్రప్రభుత్వాలు మద్యం ఆదాయం మీదనే భారీగా ఆశలు పెంచుకున్నట్లు తెలుస్తున్నది. ఒకప్పుడు ఎక్సైజ్ శాఖ అధికారులంటేనే గడగడలాడే ఈ అక్రమ సారా, మద్యం వ్యాపారులు ఇప్పుడు వారిని పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఒకపక్క లంచాలు, మరొకపక్క రాజకీయ ఒత్తిడులతో వానపాముల్లా కాలం గడుపుతున్నారు. అందుకు వీరిని నిందించేకంటే ఈ పాపానికి కారకులైన పాలకులను తప్పుపట్టాలి. ప్రజాసంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకునే నేతలు ఎన్ని లక్షల మంది నిరుపేద కుటుంబాలు ఈ మద్యం రక్కసికి బలైపోతున్నారో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ప్రభుత్వాలు రూపొందించే మద్యం విధానాలు, అందువల్ల పెరుగుతున్న మద్యం ఆదాయం అంతిమంగా సమాజంపై అనేక రూపాల్లో దుష్ప్రభావం చూపుతున్నది. తాగుడు మూలంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు, గృహహింస, లైగింక వేధింపులు లాంటి నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. ఎనభై శాతం ప్రమాదాలకు మద్యంమత్తే కారణమని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఏదిఏమైనా పాలకులే పూనుకొని జనానికి మద్యం మత్తు ఎక్కించే ప్రయత్నాలు చేయడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ఒకపక్క ప్రజాసంక్షేమం అంటూ అందుకోసం మరొకపక్క ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సంక్షోభంలోకి నెట్టడం ఏమాత్రం సమంజసం కాదు. అంతేకాదు మహాత్ముడు చూపించిన బాటలోనే నడుస్తామని చెపుతూ ప్రతిఏడాది క్రమం తప్పకుండా జరుపుకొంటున్న జయంతి,వర్ధంతులకు అర్థం పర్థం ఉండదు. ●

# ప్రజావాక్కు

## ఆరోగ్య భద్రత కల్పించాలి

**ఐక్యరాజ్యసమితి** సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా భారత దేశంలోఅందరికీ ఆరోగ్యభద్రత ముఖ్యమైనది. 2030 నాటికి ఈ లక్ష్యం చేరుకోవాలన్నది ఐరాస మనదేశానికి దిశానిర్దేశనం ఇచ్చింది. తాజా గణాంకాల ప్రకారం మనదేశంలో 41శాతం లోపు మాత్రమే ఆరోగ్య భద్రత అందుకున్నట్లు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఇటీవల తెలిపింది. దీనిలో 30 శాతం మహిళలు, 37శాతంమగవారు ఆరోగ్యభద్రత కలిగి ఉన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజలు ఇందులో పూర్తిగా వెనుకబడి ఉన్నారు. సిక్కు, ముస్లిం మైనారిటీల ప్రజలు, ఇతర బడుగు బలహీనవర్గాల ప్రజలు, గిరిజన ప్రజలు ఆరోగ్యభద్రతలో అట్టడుగున ఉన్నారు. యూనివర్సల్ హెల్త్‌కవరేజ్ అందరికీ అందుబాటులోకి తేవలసిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నది. ప్రభుత్వఆస్పత్రుల్లో తగినన్ని సదుపాయాలు, వైద్యుల కొరత, అన్ని రకాల రక్తపరీక్షలు, ఎక్సరే, స్కానింగ్, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు సదుపాయాలు లేకపోవడం వలన పేదవారు సైతం ప్రతీ ఒక్కరూ ప్రతీచిన్న అనారోగ్యానికి ప్రైవేట్,కార్పొరేట్ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ జేబులు ఖాళీ చేసుకుంటున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పుస్తకాలతో కుస్తీ

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వడంతో నిరుద్యోగులు గ్రంథాలయాలలో ఎక్కువ సమయం ఉంటున్నారు. రాష్ట్రంలోని ప్రతిగ్రంథాలయంలో తగిన వసతులు, కుర్చీలు, టేబుల్స్, ట్యూబ్‌లైట్స్, ఫ్యాన్లు, తాగునీరు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు సరఫరా చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## ఇళ్ల పథకంలో లోపాలు

**పేదలందరికీ** ఇళ్ల పథకంకింద వివిధ ప్రభుత్వ కాలనీలలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలను కాంట్రాక్టర్లు గాలికొదిలేస్తున్నారు. కనీసం నేలనుఎత్తు చేయకుండా నిర్మాణాలు చేపట్టడం వలన వరద ప్రవాహాలకు గురయ్యే ప్రమాదం ఉంది. ఇటీవలి కురిసిన వర్షాలకు కొన్నికాలనీలలో ఇళ్ల గోడలు కూలిపోవడం చూస్తుంటే నాణ్యత ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థమవుతోంది. కొన్నికట్టడాలలోపునాది గోడకింద ఇనుప చువ్వలు కనిపించడం, శ్లాబులలో పగుళ్ల వంటి లోపాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ఈకార్యక్రమంలో నాణ్యతా ప్రమాణాలను గాలికొది లేసే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-కె.నారాయణస్వామి, వరంగల్‌జిల్లా

## సొల్లు కబుర్లతో కాలక్షేపం?

మూడు రాజధానులు మావిధానం అంటూ మంత్రి బొత్సగారు బల్లగుద్ది మరీ చెబుతున్నారు. మరో మంత్రి ధర్మాన విశాఖ ఏకైక రాజధాని అంటారు. ముఖ్యమంత్రి రాజ్యాంగంలో రాజధానే లేదని చట్టసభలో రొమ్ము విరుచుకుని మరీ చెబుతారు. మూడు రాజధానుల్లో కూలగొట్టడం తప్పితే మూడు ఇటుకలు పెట్టింది లేదు. మరి వీరి విధానం ఏమిటి అని తరచి చూస్తే ప్రజలకు చెప్పిన హామీలు అమలు చేయలేక వివిధ ప్రాంతాల ప్రజల మధ్య ద్వేషభావాలు పెంచి రాజకీయ లబ్ధిపొందాలన్న కుతంత్రపు ఆలోచన మాత్రమే. వీరికో విధానం అంటూ ఏమీ లేదు. ప్రజలను ఎలామభ్యపెట్టాలా అన్నదే వీరివిధానం. అసలు వారికిపాలించే అర్హతఉన్నదా అన్నదిప్రజలు ఆలోచించుకోవాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## దిగజారుడు వ్యాఖ్యలు తగదు

ప్రభుత్వ సలహాదారుసజ్జల రామకృష్ణారెడ్డి, పలువురు మంత్రులు చంద్రబాబు, లోకేష్, పవన్‌కళ్యాణ్‌లపై వ్యక్తిగత వ్యాఖ్యలు, ధూషణలకు దిగడం వారిలో అభద్రతాభావానికి అద్దం పడుతున్నది. రాజకీయాల్లో ఎవరి ఎత్తుగడలు, వ్యూహాలు వారికి ఉంటాయి. విమర్శలు, ప్రతివిమర్శలు అంశాల ప్రాతిపదికగా ఉండాలేగానీ అసభ్య పదజాలంతో ధూషిస్తే ప్రజల్లో ఉన్న కాస్త విలువ పోతుంది. తప్పితే ఒరిగేది శూన్యం. అధికారంలో ఉన్నవారు ప్రజలకు జవాబుదారీ. ప్రజలకు ఏమి చేస్తామని చెప్పారో చేసి మెప్పించాలి. ప్రత్యర్థులను దూషించి ప్రజల మెప్పు పొందలేరు. ఈ వాస్తవం తెలుసుకోలేకపోతే మట్టికరుస్తారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## రిమోట్ ఓటింగ్‌తో కొత్త శకం

ప్రపంచంలోనే బలమైన ప్రజాస్వామిక వ్యవస్థ కలిగిన దేశంమనది. ప్రజాస్వామ్యవ్యవస్థకు మూలం ఓటు హక్కు. ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం రిమోట్ కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొందించడం శుభ పరిణామం. ఇవి అందుబాటులోకి వస్తే ప్రజాస్వామ్యవ్యవస్థ మరింత బలోపేతమవుతున్నది. విశాలమైన మనదేశంలో ఎంతోమంది వివిధ కారణాలతో కుటుంబాలతో వలస వెళ్లి జీవిస్తున్నారు. వారు ఎన్నికల సమయంలో ప్రయాణ ఖర్చు లుభరించి సొంతూరికి వెళ్లి ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. వలసదారులంతా ఉన్న చోటు నుంచే తమ ఓటు హక్కువినియోగించుకునేలా చేయాలన్న ఉద్దేశంతో రిమోట్ కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొందించడాన్ని దేశ ప్రజలు స్వాగతిస్తున్నారు.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

# సామాజిక అసమానతలు తొలిగేదెలా?


ఐ.పి.రావు

ఎంతో అభివృద్ధి చెందుతుందని పలువురు అంటున్న ప్రస్తుత మన భారతదేశం నుంచి ప్రతి సంవత్సరం లక్షల మంది భారత పౌరసత్వం వదులుకుని, విదేశాల్లో స్థిరపడాలని ఎక్కువ ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా బాగా చదువుకున్న మేధావులు, డాక్టర్లు, ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారు, వ్యాపారవేత్తలు ఉంటున్నారు. దీనికి ప్రధాన కారణం సమాజంలోఉన్న అసమానతలు, కులాలు, మతాలు, మూఢనమ్మకాలు, రాజకీయ నాయకుల తీర్పు, ప్రభుత్వాల విధానాలు, రకరకాల వివక్షతలు, అభద్రాభావం, పన్నుపోటు, రెడ్ టేపిజంఇటువంటివి అన్నీ మేధోవలసలకు కారణంగా కనపడుతుంది. మనదేశంలో ఎంతో పేరుప్రఖ్యాతులు ఉన్న ఉన్నతపాఠశాలలో, యూనివర్సిటీల్లో చదువుకున్నవారు, మనదేశ ప్రజలకు, దేశాభివృద్ధికి తోడ్పడకుండా, ఇతరదేశాల్లో స్థిరపడటానికి కారణాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా విశ్లేషణచేయాలి. వారి తెలివితేటలు, నైపుణ్యాలు, సంపద భారత జిడిపికి చేదోడువాదోడుగా ఉండవలసి ఉన్నది. అటువంటి పరిస్థితి పోయి, ఇతర దేశాల జాతీయ ఉత్పత్తికి, ఉద్యోగ కల్పనకు పెరగడానికి కారణం అవుతున్న నేపథ్యంలో మనదేశాన్ని మేధావుల కొరత ఎన్నో ఏళ్లుగా వేధిస్తుందని గ్రహించాలి. ఒక్క 2021లోనే భారత పౌరసత్వం వదులుకున్నవారు 1,60,000 ఒక లక్ష అరవైవేల మందికాగా, ఈ సంఖ్య 2022లో మరింత పెరిగి 1,80,000 ఒక లక్ష యాభైవేల మంది అయ్యారు. భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో మనదేశంలో నైపుణ్యాలు లేని కొరత, మేధావుల కొరత, జాతీయ స్థూల ఉత్పత్తి (జిడిపి)కి తీవ్రమైన నష్టంవాటిల్లనుంది. ఇతర దేశాల్లో వయస్సు మళ్లిన వారు అనగా వృద్ధజనాభా ఎక్కువగా ఉండుట వలనమనలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలనుంచి యువతులను, మేధావులను ఆకర్షిస్తూ ఆయాదేశాల్లో పౌరసత్వం ఇవ్వడానికి అనేకరాయితీలు ఇస్తున్నారు. అందుచేతనే మనదేశంలో ప్రతిభావంతులైన వారు ముఖ్యంగా డాక్టర్లు,ఇంజినీర్స్ విదేశీ వలసబాట పడుతున్నారు. ముఖ్యంగా ఇటలీ, జపాన్‌లో నేడు 23శాతం మంది 65 సంవత్సరాల వయసుపైబడిన వారు ఉండుటచే, సంతానోత్పత్తి తరుగుదల వలన ఇతర దేశాల యువతను, మేధావులను ఆకర్షిస్తూ వారి దేశాభివృద్ధికిచిత్తశుద్ధితో ముందుకుపోతున్నారు. ఆస్ట్రేలియా, ఇతర యూరోపియన్ దేశాల్లో కూడా వృద్ధ జనాభా పెరుగుదల వలన మనలాంటి దేశాల నుంచి యువతను ఆకట్టుకునేవిధంగా ఆయా ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగుతున్నాయి. మనదేశంలో ఉన్నరాజకీయ, సామాజిక, ఆర్థిక విధానాలు కూడా మనదేశ మేధావులు మనకు దూరంగా వెళ్లడానికి, మనదేశ పౌరసత్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉంటున్నారు. ఇకనైన ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. విద్య,వైద్యం, వాణిజ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మానవ వనరులు, మానవ సంపద సక్రమంగా వినియోగించుకోవాలని నిర్ణయాలు తీసుకోవడంవల్ల జిడిపి వృద్ధి చెందుతుంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అధిక ధరలు ద్రవ్యోల్బణం వంటివి కట్టడిచేయాలి. ముఖ్యంగా సామాజిక అసమానతలను పారద్రోలడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ●

# రోజులకే పరిమితమైన ముఖ్యమంత్రులు!

దాసరి ఆళ్వారస్వామి

ముఖ్యమంత్రి పదవీకాలం సహజంగా ఐదేళ్లు. ఎన్నికల అనంతరం శాసనసభా పక్షనేతగా నియమితులైన వ్యక్తి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడితే, మళ్లీ ఎన్నికల వరకూ ముఖ్యమంత్రిగా కొనసాగితే, మధ్యలో ఏ అడ్డంకులు, అవరోధాలు ఏర్పడకుండా ఉంటే అయిదేళ్ల పదవీకాలం పూర్తవుతుంది. అలా పదవీకాలం పూర్తి చేయకుండా మధ్యలో దిగిపోయే వారుంటారు. అందుకు అనేకానేక కారణాలుంటాయి. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడితే 16మంది ముఖ్యమంత్రులుగా కొనసాగారు. ఆ 16 మందిలో పూర్తికాలం(అయిదేళ్లు) పదవిలో కొనసాగింది ముగ్గురే. వారిలో ఒకరు నందమూరి తారక రామారావు, రెండవ వారు నారా చంద్రబాబునాయుడు, మూడవవారు డా.వై.యస్ రాజశేఖర్‌రెడ్డి. మిగిలిన 13మంది పూర్తికాలం పదవిలో కొనసాగలేకపోయారు. ఢిల్లీ అధిష్టానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రిపదవి నుంచి దిగిపోవలసి వచ్చేది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా నియమితులైన డా.నీలం సంజీవరెడ్డి పదవీకాలంమార్పులు అందుకు ప్రత్యక్ష సాక్ష్యం. ఆయన ఆ పదవిలో మూడుసార్లు కూర్చోవటం, దిగిపోవడం జరిగాయి. కాసు బ్రహ్మానందరెడ్డి కూడా మూడుసార్లు కూర్చోవటం, దిగిపోవడం జరిగాయి. ఇలా చీటికి మాటికి పదవుల మార్పిడి కాంగ్రెస్ పార్టీకి అలవాటనే అపఖ్యాతి మూటగట్టుకుంది. ప్రాంతీయ పార్టీ రూపకర్త నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా నియమితులు కావటానికి ఆస్కారం కల్పించింది. ఆయన్ని కూడా సజావుగా అయిదేళ్ల ముఖ్యమంత్రిగా కొనసాగనివ్వకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు కల్పించిన చరిత్ర ఉంది. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ నుంచి 2004 వరకూ ఏఒక్కరూ అయిదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగిన దాఖలాలు రాష్ట్రంలో లేవు. 2004లో డా.వై.యస్ రాజశేఖర్‌రెడ్డి 2009లో పదవీకాలం అయిదేళ్లు పూర్తయిన తర్వాత కూడా రెండవసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఏ ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రిగా కొనసాగిన చరిత్ర నందమూరి తారక రామారావుదే. 1985-1989 మధ్యకాలంలో ఆయన నిర్విఘ్నంగా ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఆ తర్వాత 1995 నుంచి 2004 వరకూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగి అత్యధిక సంవత్సరాలు ఆ పదవిలో కొనసాగిన చరిత్ర సొంతం చేసుకున్నారు. ఇక అత్యల్ప కాలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగిన చరిత్ర నాదెండ్ల భాస్కరరావుది. ఆయన ఆ పదవిలో 16 ఆగస్టు 1984 నుంచి 16 సెప్టెంబరు 1984 వరకూ కొనసాగి 31 రోజుల ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలిచారు. ఇంత తక్కువ రోజులు ముఖ్యమంత్రిగా కొనసాగింది నాదెండ్ల భాస్కరరావు అని ప్రజలు భ్రమ పడుతుంటారు. కాని ఆయన కన్నా తక్కువ రోజులు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి పదవి వదులుకున్న వారు దేశంలో చాలా మంది ఉన్నారు. 2016లో హారీష్ రావత్



ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగాఎన్నికైన మరునాడే రాజీనామా చేయాల్సిన విపత్కర పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పదవిని చేపట్టిన మరునాడే ఆయన రాజీనామా చేసి కాంగ్రెస్‌పార్టీ చరిత్రలో రికార్డు నెలకొల్పారు. అంతకుముందు 1998లో జగదంబికా పాల్ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి, అక్కడి రాజకీయ పరిణామాల కారణంగా మరునాడే పదవి నుంచి దిగిపోకతప్పిందికాదు. కర్ణాటక తాజా మాజీ ముఖ్యమంత్రి వారిద్దరి తర్వాత స్థానంలో నిలిచారు. మూడవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన యద్యూరప్ప ముఖ్యమంత్రి పదవీకాలం మూణాళ్ల ముచ్చటగా ముగిసిపోయింది. శాసనసభలో సంపూర్ణ మెజారిటీ లేకపోయినా కర్ణాటక గవర్నర్ యద్యూరప్ప చేత ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు. రాష్ట్రంలో నిరసనవెల్లువలు సుప్రీంకోర్టును తాకాయి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 15 రోజుల బలపరీక్ష గడువు కుదించబడి, బలపరీక్ష కూడా ఎదుర్కోకుండానే ముఖ్యమంత్రి పదవికి రాజీనామాచేసిన యద్యూరప్ప తక్కువ రోజుల ముఖ్యమంత్రుల జాబితాలో మూడవ వారిగా నిలిచారు. 2007లో భారతీయ జనతాపార్టీతరపునే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన యద్యూరప్ప కేవలం ఏడు రోజులు ముఖ్యమత్రిగా కొనసాగి రాజీనామా చేయక తప్పలేదు. 1968లోకాంగ్రెస్ అభ్యర్థిగా బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమితులైన సతీష్ ప్రసాద్‌సింగ్‌అయిదు రోజులు, 1990లో జనతాదళ్ అభ్యర్థిగా హరియానా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఓ.పి. చౌతాలా కూడా అయిదు రోజులే ముఖ్యమంత్రిగా కొనసాగారు. వీరి తర్వాత స్థానం నితీష్ కుమార్ ఆక్రమించారు. 2000సంవత్సరంలో సమతాపార్టీ అభ్యర్థిగా బీహార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టింది కేవలంఎనిమిది రోజులు. 1969లో కాంగ్రెస్‌పార్టీ తరపున బీహార్ ముఖ్యమంత్రిగా నియమితులైన బాలపాశవాన్ శాస్త్రి పదవీకాలం 13 రోజులు మాత్రమే. 1998లో కాంగ్రెస్ తరపున మేఘాలయరాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమితులైన యస్.సి మారన్ పదవీకాలం కూడా 13రోజులే. 1991లోఎన్.జె.పి అభ్యర్థిగా హరియానాముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఓ.పి చౌతాలా పదవీకాలం 14 రోజులు. 2008లో కాంగ్రెస్ అభ్యర్థిగా మేఘాలయ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించిన డి.డి లవంగ్ పదవీకాలం 16 రోజులే. 1961లో కాంగ్రెస్ అభ్యర్థిగా బీహార్ ముఖ్యమంత్రిగా నియమి తులైన దీప్ నారాయణ్‌సింగ్ పదవీకాలం 18రోజులు. 1983లోఎ.ఎల్.హెచ్.సి అభ్యర్థిగా మేఘాలయ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన బి.బి. లింగ్డో పదవీకాలం 30రోజులు. 1968లోకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బీహార్ ముఖ్యమంత్రిగా నియమించబడిన బి.పి. మాండల్ పదవీకాలం 31రోజులే. 1984లో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాదెండ్ల భాస్కరరావు పదవీకాలం 31రోజులే. ఇలాసుమారు 15 మందివరకూ రెండవ నెలలోకి ప్రవేశించకుండానే ముఖ్యమంత్రి పదవులకు రాజీనామా సమర్పించారు. రోజుల వ్యవధిలో పదవులకు రాజీనామా సమర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీవారు ఏడుగురు, బిజెపి వారు ఒకరు ఉన్నారు. తక్కువ రోజులకే ముఖ్యమంత్రులుగా రాజీనామా సమ ర్పించిన రాష్ట్రాలు బీహార్, మేఘాలయ ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ 17వ ముఖ్యమంత్రిగా వై.యస్.జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలుచేపట్టి మూడున్నరేళ్లుదాటింది. మిగిలిన కాలాన్ని పూర్తి చేస్తే అయిదేళ్లు పూర్తి చేసిన డా.వై.యస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత నాలుగవ ముఖ్యమంత్రిగా నిలుస్తారు. ●

# పంజాబ్‌లో ఉచిత వైద్యం కోసం మరో 400 మొహాల్లా క్లినిక్‌లు



**అమృత్‌సర్, జనవరి 27:** మోడల్ పాలన అందిస్తామంటూ పంజాబ్‌లో భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ అదే దిశగా పనిచేస్తోంది. ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించేందుకు ఇప్పటికే 100 మొహల్లా క్లినిక్‌లు ప్రారంభించగా, తాజాగా మరో 400 క్లినిక్‌లను ఆప్ చీఫ్, ఢిల్లీ సిఎం అర్వింద్ కేజ్రీవాల్, పంజాబ్ సిఎం భగవంత్ మాన్ రాష్ట్ర ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ కేవలం 10 నెలల్లోనే 500 మొహల్లా క్లినిక్‌లు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ ఆరోగ్యమంత్రి బల్బీర్‌సింగ్, ఆప్ ఎంపి రాఘవ్ చద్దా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం భగవంత్ మాన్ మాట్లాడుతూ ఢిల్లీలోని మొహల్లా క్లినిక్‌లను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ సిఎం అక్కడ బస్తీ దవాఖానాలు పెట్టారన్నారు. తమిళనాడు సిఎం ఢిల్లీ తరహాలో అక్కడ పాఠశాలలు నిర్మిస్తున్నారన్నారు. తాము విద్య, వైద్యం, పరిశ్రమల గురించే మాట్లాడుతున్నామని ద్వేషం గురించి కాదన్నారు. ఈ క్లినిక్‌లకు వచ్చే రోగుల సమస్యలకు సంబంధించిన రికార్డులను వారి మొబైల్ నంబర్‌తో అనుసంధానం చేసి రాష్ట్రంలోని ఏ క్లినిక్‌లోనైనా వచ్చే విధంగా చేస్తున్నట్లు చెప్పారు. రోగుల రికార్డులను కంప్యూటరీకరిస్తామన్నారు.

ఎన్నికల సమయంలో పంజాబీలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నట్లు చెప్పారు. పంజాబ్‌ను బ్రిటిష్ వారికన్నా రాజకీయ నేతలే దోపిడీ చేశారని మండిపడ్డారు. ఆ దోపిడీని తాము అడ్డుకుంటున్నామన్నారు. దేశ రాజధాని ఢిల్లీ తరహాలోనే పంజాబ్‌లోనూ విద్యలో నాణ్యతా ప్రమాణాలు పెంచేందుకు ఆప్ సర్కార్ చర్యలు ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రభుత్వ పాఠశాలల ప్రిన్సిపాళ్లను విదేశాల్లో శిక్షణకు పంపించాలని పంజాబ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది. విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యనందిస్తామంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా ఫిబ్రవరి 4న సింగపూర్‌కు తొలి విడతలో 36 ప్రభుత్వ పాఠశాలల ప్రిన్సిపాళ్లను పంపించబోతున్నారన్నారు.

# పరస్పరం గౌరవం, రక్షణతోనే స్వేచ్ఛా స్వాతంత్ర్యం



## ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్

**న్యూఢిల్లీ, జనవరి 27:** ఈ దేశంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఉంటాయనే విషయాన్ని పౌరులెవ్వరూ మరిచిపోకూడదని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) అధినేత మోహన్ భాగవత్ అన్నారు. మనమంతా పరస్పరం గౌరవించుకోవడం, రక్షించుకోవడం ద్వారా భారతీయులు గొప్పవారుగా అవుతారని ఆయన అన్నారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. దేశవాసుల్లో నెలకొన్న అంతర్గత కలహాలు, కుమ్ములాల వల్లనే బ్రిటిషర్లకు బానిసలుగా మారారే తప్ప శత్రువుల శక్తి సామర్థ్యాల వల్ల కాదని బి.ఆర్.అంబేద్కర్ అంటుండే వారని భాగవత్ అన్నారు. ఎవరైనా భారతదేశం స్వేచ్ఛా సమానత్వాలతో వర్ధిల్లాలంటే ప్రజల మధ్య సోదర భావాన్ని మరింతగా బలోపేతం చేసుకోవడం తప్ప మరో మార్గం లేదన్నారు. ప్రస్తుతం దేశంలో బానిసత్వం లేదు. ఆంగ్లేయులు ఎప్పుడో వెళ్లిపోయారు. మనం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అనుభవిస్తున్నాం. కాని జనంలో ఉన్న సామాజిక అసమానతల వల్లే బానిసత్వం ఏర్పడుతుందని, దాన్ని సోదరభావంతో తుదముట్టించ వచ్చు. ఆ దృష్టితోనే మన రాజ్యాంగంలో స్వేచ్ఛ, సమానత్వంతోపాటుగా సౌభ్రాతృత్వం అనే పదానికి చోటు కల్పించారని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ గుర్తు చేశారు. అంతేకాకుండా రాజ్యాంగ పరిషత్‌లో అంబేద్కర్ చేసిన ప్రసంగాన్ని చదవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశం ప్రజ్ఞాపాటవాలు ఉండే దేశంగా, ఈ దేశ ప్రజలు సర్వదా చురుకుగా ఉండేలా, అలాగే ప్రపంచం బాగోగులపై యోచిస్తూ ఉండేలా దేశవాసులంతా ఓ తీర్మానం చేసుకోవాలన్నారు. మనం ప్రతిఒక్కరితో సమానత్వంగా నడుచుకోవాలని, ప్రతిఒక్కరి స్వేచ్ఛను తప్పకుండా గౌరవించాలని, దీన్ని ఒక్కరు తమ మనస్సులో పదిలపర్చుకోవడం కూడా స్వేచ్ఛ అని ప్రతిఒక్కరూ ఆ విధంగా నడుచుకొన్నప్పుడే అందరికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభిస్తాయని మోహన్ భాగవత్ అన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి ఎన్నికయిన ప్రజా ప్రతినిధులు పార్లమెంటులో సహృద్భావంతో జరిపే వాద ప్రతివాదాలు, చర్చలు దేశ అభివృద్ధి కోసమైతే మంచిదే కానీ, ఆ చర్చలు ఒకరిని ద్వేషించడానికి ఓ కారణంగా మారకూడదని ఆయన హితవు పలికారు. అలా కాకుండా.. పార్లమెంట్‌లో అనేక రాష్ట్రాలకు చెందిన ప్రజా ప్రతినిధులు గ్రూపులుగా ఏర్పడి పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. ఇది కొంతవరకు మంచిదే. ప్రజాస్వామ్యంలో.. ఇటువంటి పద్ధతుల ద్వారానే చర్చలు జరగడం, సమస్యలకు పరిష్కారం సాధ్యమతుంది. చర్చల ద్వారా పార్లమెంట్‌లో ప్రజాప్రతినిధులు ఎంత విభిన్నంగా ఉన్నప్పటికీ భిన్నత్వంలోనే ఐకమత్యాన్ని, సమానత్వాన్ని కూడా మరిచిపోకూడదని భాగవత్ అన్నారు. అలాగే జమ్‌దోలిలోని కేశవ విద్యాపీఠ్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన మోహన్ భాగవత్.. జాతీయ పతాకంలోని మూడు రంగుల ప్రాముఖ్యతను కూడా వర్ణించారు. ఉదా రంగు దేశంలోని శాశ్వత జీవితానికి చిహ్నమని, ఆ రంగు మన దేశ స్వభావమని అన్నారు. ఉదా రంగు.. నిరంతం తూర్పు నుంచి పడమరకు భానుడు లేలేత కిరాణాలతో ఉదయిస్తూ మధ్యాహ్నం కల్లా ప్రచండంగా వెలుగులు, కాంతిని, వేడిని ఇస్తూ.. సాయంత్రానికల్లా మళ్లీ నెమ్మదిస్తూ ఇలా నిరంతరం శ్రమిస్తున్నట్లుగా ప్రతి భారతీయుడు దేశం కోసం సర్వదా శ్రమిస్తాడని, వ్యక్తి పరిజ్ఞానానికి, త్యాగానికి గుర్తు అని అన్నారు. అలాగే త్రివర్ణ పతాకంలోని మిగిలిన రెండు రంగుల్లో శ్వేతవర్ణం స్వచ్ఛత, అనుబంధానికి, ఆకుపచ్చ దేశ శ్రేయస్సుకు చిహ్నమని, దేశ పతాకాన్ని చూడగానే ఇదంతా ప్రతి ఒక్కరి మనస్సులో మెదలాలన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 99, మృతి ఒకరు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,437

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 99 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,437కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,802మంది కోలుకోగా 1896 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,739కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,100కి చేరగా,79,88,585 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,567కి చేరింది.అందులో 67,56,807మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,796 చేరింది.అందులో 40,32,312మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,636కి చేరింది.అందులో 35,56,540 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



# ప్రపంచంలోనే అందమైన వ్యక్తి ఎవరో తేల్చేసిన శాస్త్రవేత్తలు

**లండన్, జనవరి27:** బ్రిటిష్ నటుడు రెగె జీన్ పేజ్‌ను ప్రపంచంలోనే అత్యంత అందైన వ్యక్తిగా శాస్త్రవేత్తలు ప్రకటించారు. సంప్రదాయ ఫేస్ మ్యాపింగ్ పద్ధతి గ్రీన్ గోల్డెన్ రేషియో ఆఫ్ బ్యూటీ పైని ఉపయోగించి ఈ విషయాన్ని తేల్చారు. ఈ విధానంతో ఓ వ్యక్తి ముఖం ఎంత పరిపూర్ణంగా ఉందో లెక్కకట్టవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. బ్రిటన్‌కు చెందిన కాస్మొటిక్ సర్జన్ డాక్టర్ జూలియన్ డి సిల్వా కంప్యూటరైజ్డ్ బ్యూటీపై మ్యాపింగ్ ప్రక్రియ ద్వారా రెగె జీన్‌ను ప్రపంచంలోనే అత్యంత అందమైన వ్యక్తిగా నిర్ధారించారు. బ్యూటి పై మ్యాపింగ్ ప్రక్రియ ద్వారా జీన్ పేజ్ కళ్లు, ముక్కు, కనుబొమలు, పెదాలు, దవడ, ముఖం అమరికను అంచనావేశారు. అతడి ముఖం 93.65 శాతం ఖచ్చితత్వంతో ఉన్నట్లు గుర్తించారు. జీన్ తర్వాతి స్థానంలో థోర్ సినిమా నటుడు క్రిస్ హెమ్స్‌వర్త్ 93.53 శాతంతో రెండో స్థానంలో ఉండగా, బ్లాక్ పాంథర్ నటుడు మిఖాయెల్ బి జోర్డాన్ 93.46 శాతం, సింగర్ హ్యారీ స్టైల్ 92.30 శాతంతో వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా డాక్టర్ జూలియన్ డి సిల్వా మాట్లాడుతూ బ్యూటి పై మ్యాపింగ్ టెక్నిక్ ఓ వ్యక్తి శారీరకంగా అందంగా ఉన్నాడని చెప్పేందుకు అవసరమైన అంశాలను విశ్లేషించి ఖచ్చితమైన ఫలితాలను వెల్లడిస్తాయన్నారు. ఆపరేషన్లు చేసేటప్పుడు కూడా ఇవి తమకు ఉపయోగపడతాయని చెప్పారు. ఇవే ప్రమాణాలను ఉపయోగించి జీన్‌ను అందమైన వ్యక్తిగా గుర్తించినట్లు చెప్పారు. అతడి కళ్లు, పెదాలు ఖచ్చితమైన స్థానాల్లో ఉండడంతో అతడి ముఖం అత్యంత అందమైనదిగా పరీక్షల్లో నిర్ధారణ అయిందని వివరించారు.

# సింధు జలాల ఒప్పందాన్ని సవరించుకుందాం

## పాకిస్థాన్‌కు భారత్ నోటీస్



**న్యూఢిల్లీ, జనవరి 27:** సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో భారత్, పాకిస్థాన్ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో ఆ ఒప్పందాన్ని సవరించుకుందామని పాక్‌కు భారత్ నోటీస్ పంపినట్లు ప్రభుత్వవర్గాలు తెలిపాయి. సింధు జలాల ఒప్పంద కమిషనర్ల ద్వారా జనవరి 25న ఈ నోటీస్ పంపినట్లు ఆ వర్గాలు తెలిపాయి. పాక్ మొండి వైఖరి కారణంగానే నోటీస్ ఇవ్వాల్సి వచ్చిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. 'సింధు నదీ జలాల ఒప్పందాన్ని అమలు చేసే విషయంలో భారత్ ఎల్లప్పుడూ బాధ్యతతో వ్యవహరించింది. కానీ, పాక్ చర్యలు ఒప్పందం అమలుకు ఆటంకం కలిగిస్తున్నాయి. ఫలితంగా భారత్ ఇప్పుడు బలవంతంగా నోటీస్ జారీ చేయాల్సి వచ్చింద్ధి అని ఆ వర్గాలు తెలిపాయి. ఈ నోటీస్‌తో భారత్,పాక్ మధ్య 90 రోజుల్లోగా చర్చలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ నోటీస్ ద్వారా 62 ఏళ్ల కాలంలో నేర్చుకున్న పాఠాలతో ఈ ఒప్పందాన్ని అప్‌డేట్ చేసుకునేందుకు వీలు కలుగుతుంది. కిషన్‌గంగా, రాటిల్ జలవిద్యుత్ ప్రాజెక్టుల విషయంలో నెలకొన్న విభేదాలను పరిష్కరించుకునే విషయంలో గత ఐదేళ్లుగా పాక్ చర్చలను నిరాకరిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ నోటీస్ పంపామని భారత ప్రభుత్వవర్గాలు తెలిపాయి. కిషన్‌గంగా, రాటిల్ జలవిద్యుత్ ప్రాజెక్టులపై అభ్యంతరాలు వ్యక్తం చేసిన పాకిస్థాన్..వాటిని పరిశీలించేందుకు తటస్థ నిపుణులు కావాలని 2015లో అభ్యర్థన చేసింది. అయితే, ఆ తర్వాత యేడాదే ఆ అభ్యర్థనను వెనక్కి తీసుకుంది. మధ్యవర్తిత్వ న్యాయస్థానం తమ అభ్యంతరాలను పరిష్కరించాలని ప్రతిపాదించింది. పాక్ ద్వంద్వ వైఖరిని దుయ్యబట్టిన భారత్..ఈ వ్యవహారాన్ని తటస్థ నిపుణులకు అప్పగించాలని ప్రపంచ బ్యాంక్‌కు అభ్యర్థన చేసింది. ఈ పరిణామాలపై స్పందించిన ప్రపంచ బ్యాంక్..ఇరు దేశాల అభ్యర్థనలను నిలిపివేసింది. ఈ సమస్యకు శాంతియుత పరిష్కారాన్ని అన్వేషించాలని ఇరు దేశాలకు సూచించింది. ఆ తర్వాత పాక్ ఒత్తిడితో ఇటీవల ప్రపంచ బ్యాంక్ తటస్థ నిపుణుల అభ్యర్థన, మధ్యవర్తిత్వ కోర్టు ప్రక్రియ..రెండింటినీ ప్రారంభించింది. దీనిపై భారత ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఒకే అంశంపై రెండు సమాంతర చర్యలు ఎలా చేపడ్తారని ప్రపంచ బ్యాంక్‌ను ప్రశ్నించింది. అలా చేయడం సింధు జలాల ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని స్పష్టం చేసింది. ఇలాంటి ఉల్లంఘనల కారణంగానే ఒప్పందం సవరణకు నోటీస్ జారీ చేశామని భారత ప్రభుత్వవర్గాలు తెలిపాయి. సింధు నదీ జలాల వివాదాన్ని పరిష్కరించేందుకు భారత్, పాక్ మధ్య 1960 సెప్టెంబర్ 19న ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై భారత మాజీప్రధాని నెహ్రూ, పాక్ మాజీ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. తొమ్మిదేళ్ల సుదీర్ఘ చర్చల అనంతరం ప్రపంచ బ్యాంక్ సహకారంతో ఇరు దేశాల మధ్య నదీజలాల పంపకాలు జరిగాయి. సింధు జల ఒప్పందంలో భాగంగా సింధు, జీలం, చీనాబ్ నదులు పాక్‌కు తక్కగా..రావి, బియాస్, సట్లైజ్ నదులు భారత్‌కు దక్కాయి. రెండు దేశాల మధ్య సహకారం కోసం సింధు శాశ్వత కమిషన్ ఏర్పాటు చేశారు. దీనికి రెండు దేశాల కమిషనర్లు బాధ్యులుగా ఉన్నారు.

# బిజెపి నేత ఫ్యామిలీ ఆత్మహత్య!

**భోపాల్, జనవరి 27:** బిజెపికి చెందిన మాజీ కార్పొరేటర్ కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాద ఘటన మధ్యప్రదేశ్‌లో చోటు చేసుకుంది. అయితే తమ కుమారుడికి అరుదైన వ్యాధి వచ్చిన కారణంగానే తాము ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తండ్రి, బిజెపి నేత సంజీవ్ మిశ్రా తెలిపారు. తమ మృతికి ఇదే కారణమని చెప్పుకొచ్చారు. వివరాల ప్రకారం మధ్యప్రదేశ్‌లోని విదిషా జిల్లాకు చెందిన బిజెపి మాజీ కార్పొరేటర్ సంజీవ్ మిశ్రా (45)కు భార్య నీలం (42), ఇద్దరు కుమారులు అన్మోల్ (13), సార్థక్ (7) ఉన్నారు.



అయితే గత కొద్ది రోజులుగా సంజీవ్ కొడుకు అరుదైన కండరాల వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో తన కుమారుడి ఆరోగ్యాన్ని మెరుగయ్యేందుకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా ఎన్ని ఆసుపత్రులు తిరిగినా అతడికి నయం కాకపోవడంతో సంజీవ్ మిశ్రా మనస్థాపానికి లోనయ్యారు. ఈ క్రమంలో సంచలన నిర్ణయం తీసుకున్నారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి కారణంగా దంపతులు ఒత్తిడికి లోనయ్యారు. ఈక్రమంలో తమ కుమారులిద్దరికీ విషం తాగించారు. అనంతరం భార్యాభర్తలిద్దరూ కూడా పాయిజన్ సేవించి ఆత్మహత్య చేసుకున్నారు. కాగా పిల్లలిద్దరూ ఘటనా స్థలంలోనే మృతిచెందగా, సంజీవ్‌మిశ్రా, నీలం మాత్రం చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించారు. అయితే వీరి ఆత్మహత్యకు ముందు సంజీవ్ మిశ్రా ట్విట్టర్ వేదికగా శత్రువుల పిల్లలకు కూడా దేవుడు ఈ వ్యాధి నుంచి తప్పించాలి. నేను నా పిల్లలను రక్షించలేదు, అందుకే ఇకపై జీవించాలని అనుకోవడం లేదు అంటూ కామెంట్స్ చేశారు. ఇక వీరి ఆత్మహత్యలపై స్థానిక బిజెపి నేతలు సంతాపం తెలిపారు.

# బీహార్‌లో 100 మందిని కరిచిన కుక్క స్థానికుల దాడిలో హతం!

**అరా, జనవరి 27:** బీహార్‌లో ఓ వీధి కుక్క ఏకంగా 100మందికిపైగా కరిచింది. అరా పట్టణంలో ఈ దుర్ఘటన జరిగింది. కాగా, ఆ కుక్కను స్థానికులు చంపేసినట్లు తెలుస్తోంది. అయితే, అధికారులు దీనిని ఇంకా ధ్రువీకరించలేదు. శివగంజ్, షిట్లాతోలా, కెజి రోడ్డు, మహదేవరోడ్డు, సినిమా రోడ్డు, సదర్ హాస్పిటల్ ప్రాంతాల్లో 100మందికిపైగా వీధి కుక్క కాటుకు క్షతగాత్రులయ్యారు. 92మంది ఇప్పటికే చికిత్స తీసుకోగా. .మిగతావారు ప్రస్తుతం జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని భోజ్‌పూర్ ఎస్‌పి ప్రమోద్‌కుమార్ తెలిపారు. పోలీసులతోపాటు పౌరులు కుక్క కోసం గాలిస్తున్నారని ఎస్‌పి తెలిపారు. కుక్కను పట్టుకునేందుకు భద్రతా సిబ్బందిని మోహరించినట్లు ఎస్‌పి తెలిపారు. బాధితులకు యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ వేయిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ నీరోజ్ భగత్ తెలిపారు. అయితే, స్థానికుల దాడిలో పట్టణంలోని దూద్ కటోరా ప్రాంతంలో బుధవారం రాత్రే ఆ కుక్క చనిపోయినట్లు చెబుతున్నారు.



# ఇడి దర్యాప్తు పరిధి మనీలాండరింగ్ వరకే: ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, జనవరి 27:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి కేవలం నగదు అక్రమ ప్రవాహ నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ) సెక్షన్ 3లో పేర్కొన్న నిర్వచనం పరిధిలోకి వచ్చే మనీ లాండరింగ్ నేరాలపై విచారణ, దర్యాప్తు చేసే అధికారాలు మాత్రమే ఉన్నాయి. అంతే తప్ప సదరు నేరానికి సంబంధించిన ఇతర అభియోగాలు, అక్రమాలపై విచారణ జరిపే పరిధి ఈడీకి లేదు" అని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. అలాంటి వాటిపై విచారణ జరపడం ఇతర అధీకృత సంస్థల బాధ్యత అని స్పష్టం చేసింది. తన విచారణలో భాగంగా అలాంటి ఇతర నేరాలకు సంబంధించి సాక్ష్యాధారాలు లభిస్తే దర్యాప్తు నిమిత్తం వాటిని సంబంధిత సంస్థలకు అందచేయాలని న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ తన తీర్పులో పేర్కొన్నారు.

# అండమాన్ ఆదివాసులకు ఆధునిక వైద్యం

## గిరిజనుల మనసు గెలిచిన డాక్టర్

**పోర్టుబ్లెయిర్, జనవరి27:** నాగరిక ప్రపంచానికి సుదూరంగా ఉండటమే కాదు, ఆధునికుల పొడ ఏ మాత్రం గిట్టని ఆదిమ ఆటవిక తెగ అది. తమ ప్రాంతంలోకి కొత్త వాళ్లెవరైనా వస్తే విషపూరిత బాణాలతో దాడికి తెగబడతారు. అందువల్లే అటువైపు తొంగి చూడటానికి కూడా ఎవరూ సాహసించరు. అలాంటి ప్రమాదకరమైన జరావాలున్న అండమాన్ దీవుల్లోని ఓ భూభాగంలోకి డాక్టర్ రతన్ చంద్రకర్ సాహసోపేతంగా అడుగుపెట్టడ మే కాకుండా తన వైద్య సేవలతో అక్కడి గిరిజన తెగ ప్రజల మనసును గెలుచుకున్నారు. అంటువ్యాధులతో అంతరించి పోతున్న స్థానిక జాతిని రక్షించారు. ఆధునిక వైద్యంతో వారిని నాగరిక ప్రపంచంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. నిరుపమానమైన డా.రతన్ చంద్ర సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది. కేంద్రపాలిత ప్రాంతమైన అండమాన్ నికోబార్ దీవుల పాలనాధికారుల ఆదేశాలతో పోర్టుబ్లెయిర్‌కు 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న జరావా తెగ ఆవాస ప్రాంతమైన కడమ్తల, లఖ్రులుంగ్టలోకి 1998లో డాక్టర్ రతన్‌చంద్రకర్ భయ భయంగానే అడుగుపెట్టారు. ఆయనను చూడ గానే అక్కడి ప్రజలు చుట్టుముట్టారు. తొలుత ఓ గుడిసె లోకి ప్రవేశించిన రతన్ చంద్ర ఎలుగుబంటి దాడిలో గాయపడిన వ్యక్తికి తొలుత వైద్యం చేశారు. ఆ తర్వాత క్రమంగా స్థానికులకు దగ్గరై అక్కడ ప్రబలిన మశూచి, కళ్లకలక వంటి వ్యాధుల నుంచి రక్షించారు. వైద్య సేవలతో ఆదుకున్న రతన్ చంద్రను స్థానికులు స్నేహితునిగా భావించి చేరువయ్యారు. అంతరించే ముప్పు నుంచి జరావాలను ఆ వైద్యుడు కాపాడారు.



# ప్రపంచదేశాలను వీడని మహమ్మారి కరోనా

## 67.44 కోట్ల మందికి వైరస్ 67.55 లక్షలమంది మృతి

**న్యూఢిల్లీ, జనవరి 27:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో అయితే కొత్త వేరియంట్లపట్లమరింతగా ఆందోళన వ్యక్తం అవుతోంది. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 67.44కోట్లమందికికరోనాసోకి వారిలో 67.55 లక్షలమందిచనిపోయారు. మరో 43,623 మందికి విషమంగా ఉంది. రికవరీలు 64.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.12 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాలపరంగాచూస్తే 24.45 కోట్లమందికి వైరస్ సంక్రమించి 20.02 లక్షలమందిచనిపోయారు. మరో 6580 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 24.01కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 24.21 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.32 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.95 లక్షలమందిచనిపోయారు. మరో 8994 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 11.80 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.43 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాలపరంగాచూస్తే మొత్తం 21.23 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.27 లక్షలమందిచనిపోయారు. మరో 17,174 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 19.67కోట్లకుపైగానమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.76కోట్లమందికికరోనాసోకి వారిలో 13.46 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.56కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 6,32,263 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27కోట్లమందికికరోనాసోకి వారిలో 2,58,484 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,54,371 మందిపరిస్థితి విషమించినట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.38కోట్లమందికికరోనాసోకి 25,205 మందిచనిపోయారు. రికవరీలు 1.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,47,440 మందిపరిస్థితి విషమంగా ఉంది.



# ప్రజల బాధలు పట్టించుకోరా సిఎంపై ప్రశాంత్ కిషోర్ సెటైర్లు!

**పాట్నా, జనవరి 27:** బీహార్ రాజకీయాలపై రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్‌పై ప్రశాంత్ కిషోర్ మండిపడ్డారు. భాయ్ సాహెబ్‌కు ప్రజల గోగడు వినే సమయం కూడా లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే ట్విట్టర్ వేదికగా ఓ విడియోను షేర్‌చేసి నితీశ్ కుమార్ సర్కార్‌ను టార్గెట్ చేశారు. వివరాల ప్రకారం, బీహార్‌లోని రాఘోపూర్ ప్రజలు తమ ప్రాంతానికి రోడ్డు నిర్మాణం చేయాలని నిరసనలకు దిగారు. తమ నివాస ప్రాంతాల నుంచి ప్రధాన రహదారి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చూస్తూ రోడ్డుపై బైఠాయించి ఆందోళనలు చేపట్టారు.కాగా తమ గ్రామం మీదుగా డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్ వెళ్తున్నారన్న విషయం తెలుసుకున్న గ్రామస్తులు తమ గోడు తెలిపేందుకు రోడ్లపైకి వచ్చారు. ఈ నేపథ్యంలో తేజస్వీ కాన్వాయ్‌కి లైన్ క్లియర్ చేసే క్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. రోడ్డుపై నిరసనలు తెలుపుతున్న గ్రామస్తులను బలవంతంగా అక్కడి నుంచి ఖాళీ చేయించారు. దీంతో తేజస్వీ యాదవ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తులు నినాదాలు చేశారు. ఈ క్రమంలో తన వాహనాన్ని ఆపిన తేజస్వీ, వారితో కొద్దిసేపు మాట్లాడారు. కానీ రోడ్డు నిర్మాణం గురించి ఎలాంటి హామీ ఇవ్వకుండానే వెళ్లిపోయారు అంటూ ప్రశాంత్ కిషోర్ కామెంట్స్ చేశారు. మరోవైపు గ్రామస్తుల నిరసనలపై ప్రశాంత్ కిషోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రోడ్డు నిర్మాణం కోసం రాఘోపూర్ ప్రజలు గత 30యేళ్లుగా పోరాడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా వారికి రోడ్డు సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు మీడియాతో మాట్లాడుతూ, మా ప్రాంతంలో మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడంతో వర్షాకాలంలో పిల్లలు స్కూల్స్‌కు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బురద, వరద నీరు నిండిన రోడ్డు మీదుగా బడికి వెళ్లాల్సి వస్తోందంటున్నారు. రోడ్డు విషయంపై మేమంతా స్థానిక నేతలకు ఎన్నోసార్లు దరఖాస్తులు పెట్టుకున్నామని, ఫలితం మాత్రం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# మహారాష్ట్ర గవర్నర్‌గా కెప్టెన్ అమరీందర్‌సింగ్?

**ముంబయి, జనవరి 27:** మహారాష్ట్ర నూతన గవర్నర్‌గా బిజెపి నేత, పంజాబ్ మాజీ సిఎం కెప్టెన్ అమరీందర్‌సింగ్ నియమితులయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర ప్రస్తుత గవర్నర్ భగత్‌సింగ్ కోష్యారీ(81) తన పదవికి రాజీనామా చేయాలనుకుంటున్నట్లు ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో ఆయన స్థానాన్ని కెప్టెన్ అమరీందర్‌తో భర్తీ చేయనున్నట్లు బిజెపి వర్గాల సమాచారం. కోష్యారీ తన పదవీకాలంలో పలుమార్లు మహారాష్ట్రలోని ప్రతిపక్షాల నుంచి విమర్శలు ఎదుర్కొన్నారు.

# భూమిని ముద్దాడనున్న గ్రహశకలం!

**కేప్ కెనావెరల్, జనవరి 27:** బుల్లి గ్రహశకలమొకటి భూమికేసి అత్యంత వేగంగా దూసుకొస్తోంది. ఆ క్రమంలో మనకు అత్యంత సమీపానికి రానున్నట్లు తెలిసింది. ఎంత దగ్గరికంటే, దక్షిణ అమెరికా దక్షిణాగ్రానికి ఏకంగా 3,600 కిలోమీటర్ల సమీపానికి. అంటే అంతరిక్షంలో తిరుగుతున్న మన సమాచార ఉపగ్రహాల కంటే కూడా భూమిక పదింతలు సమీపానికి వచ్చి పడుతుందన్నమాట. ఇది జరిగేది శుక్రవారం ఉదయం 5 గంటల 57 నిమిషాలకు. అయితే ఈ గ్రహశకలం భూమిని ఢీకొట్టే ప్రమాదం దాదాపుగా లేనట్టేనని నాసా చెబుతోంది. 'ఎందకంటే భూమి గురుత్వాకర్షణ శక్తి వల్ల దాని మార్గం బాగా మారిపోతుంది. ఒకవేళ అది భూ వాతావరణంలోకి ప్రవేశించినా దాదాపుగా గాల్లోనే మండిపోతుంది' అంటోంది. మహా అయితే దాని ముక్కలు ప్రమాదరహితంగా భూమిపై పడితే పడొచ్చుట. ఓ గ్రహశకలం భూమికి ఇంత సమీపానికి రావడం మనకు తెలిసి ఇదే తొలిసారన్న నాసా.



# రుణం పెంపు కోసం అదనపు అనుమతికి యత్నాలు

**చివరి క్వార్టర్‌లోనే నిధుల ఒత్తిడి అధికం**

**రిజర్వ్ బ్యాంక్‌తో రాష్ట్ర ఆర్థిక శాఖ సంప్రదింపులు**

**2022-23లో రుణ లక్ష్యం రూ.53,970 కోట్లు**

**ఎఫ్ఆర్ఎంబి కింద రూ.37,650 కోట్లకు కుదింపు**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరం మరో రెండు నెలల్లో ముగుస్తుండటంతో, రుణ పరిమితి పెంపుపై ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఆర్థిక నియంత్రణలో భాగంగా బడ్జెట్‌లో పేర్కొన్న అప్పుల్లో కేంద్రం కోత పెట్టిన కారణంగా నిధుల సమస్య తలెత్తింది. మరోపక్క ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చివరి కార్వర్టర్‌లోనే నిధులు అత్యవసరం కానున్నాయి. చివరి కార్వర్టర్ కావడంతో చెల్లింపులకు సంబంధించి వివిధ శాఖలకు నిధులే అత్యవసరం కావడంతో ఆర్థిక శాఖ మల్లగుల్లాలు పడుతోంది. ఈ నేపథ్యంలోనే రుణ పరిమితిని పెంచే విషయంలో రాష్ట్రం తీవ్ర యత్నాలు చేస్తోంది. ఇందుకుగాను ఆర్థిక శాఖ అధికారులు రిజర్వ్ బ్యాంక్‌తో సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ విధంగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదనపు రుణాలకై అనుమతి కూడా తెచ్చుకుంది. ఇదే విధంగా తమకు కూడా రుణ పరిమితి పెంచుతుందనే నమ్మకంతో అధికారులు ఉన్నారు. ఇదే సమయంలో కేంద్రంలోని వివిధ శాఖల్లో రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులను మంజూరు చేయాలని ఆయా విభాగాల అధికారులు ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారు. కాగా 2022-23 వార్షిక బడ్జెట్‌లో 53,970 కోట్ల రూపాయల రుణాలు చే సేకరించనున్నట్లు పేర్కొంది. అయితే ఆర్థిక నియంత్రణలో భాగంగా ఎఫ్ఆర్ఎంబికి లోబడి కేంద్రం ఈ అప్పుల్లో 14,520 కోట్ల రూపాయలకు కోత పెట్టి 39,450 కోట్ల రూపాయలకే అనుమతించింది. అయితే తాజాగా ఇప్పుడు అందులో మళ్లీ 1,800 కోట్ల రూపాయలకు కోత పెట్టి 37,650 కోట్ల రూపాయల వరకే అప్పులు చేసేందుకు అవకాశం ఉన్నట్లు స్పష్టత ఇచ్చింది. ఈ లెక్కన బడ్జెట్ అంచనాల్లో మొత్తం 16,320 కోట్ల రూపాయల మేర కోత పడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇటీవల వరకూ 31 వేల కోట్ల రూపాయలకు పైగా అప్పులు సేకరించింది. కేంద్రం పెట్టిన కోతలు పోను ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా ఇంచుమించు 6,650 కోట్ల రూపాయలకే వీలుంది. అయితే ప్రతీ నెలా రాష్ట్రానికి వచ్చే ఆదాయం ఖర్చులకే సరిపోని పరిస్థితి నెలకొంది. కేవలం అప్పుల మీదే ఆధారపడి రైతు బంధు తదితర పథకాలతో పాటు, ఇప్పటికే చేసిన అప్పులకు కిస్తీలు, వాటికయ్యే వడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీలకే దాదాపు రూ.19 వేల కోట్లు కట్టాల్సి వస్తోంది. ఇందుకు గాను ప్రతీ నెలా సగటున రూ.1,583 కోట్లను బడ్జెట్ నుండి చెల్లిస్తోంది. ఇవి కాకుండా పాత అప్పుల వాయిదాలకు కనీసం నెలకు రూ.2 నుండి 3 వేల కోట్ల వరకూ కడుతోంది. ఈ నేపథ్యంలో ప్రతీ నెలా దాదాపు 4 వేల కోట్ల రూపాయలకు పైగా కిస్తీలు, వాటికి వడ్డీలకే పోతున్నాయి. దీనికి తగినట్లుగా ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో జనవరి నుండి మార్చి వరకూ చివరి క్వార్టర్‌కు సంబంధించి నిధుల వినియోగం పెద్దఎత్తున చేయాల్సి ఉంటుంది. ఈ చివరి క్వార్టర్‌లో కేవలం రూ.15,500 కోట్లకు మాత్రమే అప్పులు చేసేందుకు అవకాశం ఉండడంతో లావాదేవీలు పూర్తి చేయాల్సిన తరుణంలో ఈ నిధులు ఏ మూలకూ రావని ఆర్థిక శాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఆర్థిక సంవత్సరం ముగిసే సమయం దగ్గర పడుతుండడంతో వివిధ విభాగాలకు చెల్లించాల్సిన నిధులు తప్పనిసరి కావడంతో రుణ పరిమితిని పెంచాలని రిజర్వ్ బ్యాంక్ అధికారులను రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు కోరుతున్నారు.



## దిక్సూచిలా ఉండే మీడియా స్వరూపం మారింది

**వాస్తవ కథకాలను పరిగణనలోకి తీసుకుంటాం..**

**ఉద్దేశపూర్వకంగా చేసే అసత్యాలు పట్టించుకోం**

**నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** ఒకప్పుడు మీడియా సమాజానికి దిక్సూచిగా నిలబడే దని, ప్రస్తుతం దాని స్వరూపం మారిపోవడమేకాకుండా లక్ష్మణరేఖ దాటి పనిచేస్తుందని ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లకుండా వృత్తిధర్మాన్ని నిర్వర్తించాల్సిన బాధ్యత మీడియా సంస్థలపై ఉందని నగర సిపి సివి ఆనంద్ అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ 2023 డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ బాల్యంలో ఓ క్రీడాకారుడిగా,ఆతర్వాత సివిల్స్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థిగా పోలీస్ అధికారిగా మీడియాతోనే సమాజంలో తనకు గుర్తింపు లభించిందని అన్నారు. విధి నిర్వాహణలో కొన్ని సందర్భాల్లో తమ నుంచి దొర్లే తప్పులను తాము గ్రహించకపోవచ్చుని, మీడియా ద్వారానే వాటిని గుర్తించి సరిచేసుకుంటామన్నారు. ఇదే క్రమంలో పోలీసుల పనితీరుపై పనిగట్టుకుని చేసే అసత్య ప్రచారాల్నితాము అస్సలు పట్టించుకోమని వాస్తవాలు ఉండే కథనాలనే పరిగణంలోని తీసుకుంటామన్నారు.హెచ్‌యుజే అధ్యక్షులు శిగా శంకర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐజేయు అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎపి మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, విరహత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం



ప్లాస్టిక్ బొమ్మకు సిపిఆర్ చేస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**● గవర్నర్ తమిళిసై సౌందరరాజన్**

**హైదరాబాద్ (సికిందరాబాద్), జనవరి 27, ప్రభాతవార్త:** కార్డియో పల్మనరీ రిసక్టేషన్ (సీపీఆర్)పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కరోనా సమయంలో గాంధీ ఆస్పత్రి అందించిన సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. గాంధీ అలుమ్ని అసోసియేషన్, గ్లోబల్ అలియన్స్, అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అలుమ్నీ భవనంలో నిర్వహిస్తున్న కమ్యూనిటీ హ్యాండ్స్ ఆన్ కార్డియో పల్మనరీ రిసక్టేషన్ అవగాహన శిబిరాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో సీపీఆర్ అవగాహన కార్యాక్రమాన్ని చేపట్టామన్నారు. వృత్తిరీత్యా వైద్యురాలినైన తాను కొద్దిరోజుల క్రితం విమానంలో ప్రయాణిస్తున్న సమయంలో గుండెపోటుకు గురైన తోటి ప్రయాణికునికి సిపిఆర్ చేసి ప్రాణాపాయం నుంచి తప్పించినట్లు తెలిపారు. కొన్నిరోజుల తర్వాత సదరు ప్రయాణికుడు తన కార్యాలయానికి వచ్చి తాను ఐపిఎస్ అధికారినని, ప్రాణాలు కాపాడి నందుకు కృతజ్ఞతలు తెలిపాడని గుర్తుచేసుకున్నారు. ఆమెరికా వంటి దేశాల్లో పీపీఆర్ గురించి 60 శాతం మందికి అవగాహన ఉందని, మనదేశంలో సీపీఆర్‌పై విస్తృతంగా అవగాహన కార్యాక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరిని చైతన్యవంతులను చేయాలని, సామాజిక బాధ్యతగా గుర్తించి మూడు రోజులపాటు ఉచిత శిక్షణ ఇస్తున్న గాంధీ అలుమ్నీ అసోసియేషన్ నిర్వాహకులను అభినందించారు.

ఆహ్వానం లేకున్నా నిర్వాహకులను అభినందించేందుకే వచ్చినట్లు తెలిపిన గవర్నర్ తమిళసై ప్లాస్టిక్ బొమ్మకు స్వయంగా సీపీఆర్ చేశారు. రెండో రోజైన శుక్రవారం వందలాది మంది పోలీసులు, నర్సింగ్, పారామెడికల్, వైద్య విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఎంఈ రమేష్‌రెడ్డి, గాంధీ సూపరింటెండెంట్ రాజారావు, అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రతినిధి డెన్సిస్‌మెకాలే, అలుమ్నీ అధ్యక్ష కార్యాదర్శులు జీఆర్ లింగమూర్తి, ఏఆర్ రత్నం, వైద్యనిపుణులు రాజశేఖర్, రవీందర్ సురకంటి, వేమూరిమూర్తి, మహేశ్వరరెడ్డి, గోపాలపురం ఏసీపీ సుధీర్, చిలకలగూడ సీఐ గోదేషి నరేష్‌లతోపాటు వైద్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్- నేషనల్ గైడ్స్ కమిషనర్‌గా ఎమ్మెల్సీ కవిత నియామకం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 27:** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్,నేషనల్ గైడ్స్ కమీషనర్‌గా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నియమితులయ్యారు. ఈ మేరకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డైరెక్టర్ రాజ్‌కుమార్ కౌశిక్ అధికారికంగా ప్రకటించారు. ఎమ్మెల్సీ కవిత నేషనల్ గైడ్స్ కమీషనర్‌గా ఏడాది కాలం పాటు సేవలందించనునా న్నరు. 2015 నుంచి స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర చీఫ్ కమిషనర్‌గా ఎమ్మెల్సీ కవిత సేవలందిస్తూ,స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో దేశ వ్యాప్తంగా విద్యార్థుల భాగస్వామ్యం మరింతగా పెరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

## హైకోర్టులో సాహితి ఇన్‌ఫ్రా పిటిషన్

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** ఫ్రీ లాంచ్ పేరుతో అమాయకులను నిండా ముంచిన సాహితీ ఇన్‌ఫ్రా సంస్థ తనపై విడివిడిగా ఆయా పోలీసు స్టేషన్లలో నమో దైన కేసులను ఒకే చోటుకు మార్చాలని హైకోర్టులో శుక్రవారం పిటిషన్ దాఖలు చేసింది. ఈ సంస్థపై హైదరాబాద్, సైబరాబాద్‌లలో వేరు వేరుగా కేసులుండడం తెలిసిందే. బాధితుల ఫిర్యాదుల మేరకు ఈ కేసులు నమోదవగా వీటిని ఒకచోట వుండేలా చూడాలని ఆ సంస్థ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని పోలీసు శాఖను ఆదేశించిన హైకోర్టు కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 10వ తేదీకి వాయిదా వేసింది.

## ఆర్టీసిలో ఎఎం టు పిఎం పార్సిల్ సేవలు

**ప్రారంభించిన ఎండి సజ్జనార్**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** మరింత వేగవంతమైన రవాణా కోసం ఆర్టీసీ పార్శిల్ విభాగంలో ఏఎం టు పీఎం ఎక్స్‌ప్రెస్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ ఏఎం టు పీఎం ఎక్స్‌ప్రెస్ సేవలను శుక్రవారం సంస్థ ఎండి సజ్జనార్ ప్రారంభించి, దానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్గో సేవలు సత్ఫలితాలు వస్తున్నాయని, వాటిని మరింత వేగం, సురక్షితంగా అందించేందుకు ఏఎం టు పీఎం సర్వీసు హైదరాబాద్‌తో పాటు, అన్ని జిల్లా కేంద్రాల్లోని 99 ప్రాంతాల్లో అందుబాటులో ఉంటాయన్నారు. మధ్యాహ్నం 12 గంటల లోపు బుక్ చేస్తే అదే రోజు రాత్రి 9 గంటలకు, 12 నుండి రాత్రి 9 గంటల మధ్యలో బుక్ చేస్తే మర్నాడు మధ్యాహ్నం 12 గంటలకు పార్సిల్ గమ్యస్థానానికి చేరుతుందని చెప్పారు. ఈ సర్వీసు కింద 5 వేల రూపాయలకు మించని విలువైన ఒక కేజీ పార్శిళ్లే బుక్ చేస్తామన్నారు. ఈ ఎక్స్‌ప్రెస్ కొరియర్ ధర 99 రూపాయలుగా నిర్ణయించామని వెల్లడించారు. త్వరలో 5 కిలోల లోపు పార్శిళ్లను తిరుపతి, బెంగుళూరు, కర్నూలు, విజయవాడ తదితర నగరాలకు విస్తరిస్తామని తెలిపారు. కాగా డిసెంబరు నాటికి 37.21 లక్షల పార్శిళ్లను బట్వాడా చేశామని, తద్వారా రూ.68 కోట్లు సమకూరిందని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల రూపాయల లక్ష్యంగా కలిగిఉన్నామన్నారు. ప్రతీరోజూ 14వేల పార్శిళ్ల చొప్పు న ఇప్పటి వరకూ 1.7 కోట్ల పార్శిళ్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరి, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు

## జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్‌ను యథావిధిగా కొనసాగించాలి

**ఎమ్మెల్యే సంజయ్ వైఖరి మార్చుకోవాలి**

**తెలంగాణ పద్మశాలి సంఘం**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి ఇటీవల కాలంలో ఎమ్మెల్యే వేధింపులకు గురి చేస్తున్నాడని ఆ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. సిఎం కెసిఆర్ ఆ రాజీనామాను స్వీకరించకుండా యథావిధిగా తనను ఆపదవిలో కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కోరింది. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోశిక యాదగిరి మాట్లాడుతూ పద్మశాలి సామానిక వర్గానికి చెందిన మహిళలను ఎమ్మెల్యే ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు. దీనిని పద్మశాలి సమాజం వ్యతిరేకిస్తుందని తెలిపారు. అరాచక పాలన కొనసాగిస్తున్న ఎమ్మెల్యేపై సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు చర్యలు తీసుకుని భోగ శ్రావణిని యాథావిధిగా చైర్ పర్సన్‌గా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జగిత్యాల పద్మశాలి సంఘం భారీ నిరసన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్, కోశాధికారి గడ్డం వెంకటేష్, జనగామ ప్రెసిడెంట్ వేముల బాలరాజు, సంగారెడ్డి ప్రెసిడెంట్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం..**

# మూడేళ్లలో 416 మందిపై పిడి అమలు

**● డిజిపి అంజనీకుమార్ వెల్లడి**



మాదకద్రవ్యాల నిర్మూలనపై సిఐడి ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి హాజరైన డిజిపికి స్వాగతం పలికిన సిఐడి చీఫ్ మహేష్ భగవత్, ఎస్‌పి అనసూయ

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నామని, ఈ విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని డిజిపి అం జనీ కూమార్ తెలిపారు. గడచిన మూడేళ్ల కాలంలో 416 మంది స్మగ్లర్లపై పిడి అమలు చేసి జైళ్లకు తరలించామని ఆయన వెల్లడించారు. డిజిపి కార్యాలయంలో సిఐడి ఆధ్వర్యంలో శుక్రవారంనాడు మాదకద్రవ్యాల కట్టడికి అన్ని యూనిట్ల అధికారుల కు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని డిజిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కోటిక్స్ డ్రగ్స్, సైకోట్రోపిక్స్ చట్టాన్ని అమలు చేయడంలో తెలంగాణ సర్కారు దేశంలోనే ఆదర్శంగా వుందని తెలిపారు. గత ఏడాదిలో మాదకద్రవా ్యలను అక్రమంగా తరలిస్తున్న 1278 మందిపై కేసులు నమోదు చేయగా వీరిలో 218 మందిపై పిడి అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఇదే సమయంలో 2021 లో 152, 2020లో 46 మందితో కలిపితే మూడేళ్ల కాలంలో 416 మంది మాదకద్రవ్యాల స్మగ్లర్లపై పిడి అమలు చేశామని ఆయన తెలిపారు. ఇదే సమయంలో గ డచిన మూడేళ్ల వ్యవధిలో 7498 మంది డ్రగ్స్ స్మగ్లర్లను అరెస్టు చేయగా, 89,718 కిలోల గంజాయి, 711 కిలోల ఇతర మాదకద్రవ్యాలను జప్తు చేశామని ఆయన తెలిపారు. కాగా మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పోలీసులు సమర్థవంతంగా అడ్డుకోవాలని, వీటి మూలాల నుంచి గమ్యానికి వుండే లింకులను చేధించాలని, ఇదే సమయంలో గమ్యస్థానాల ప్రదేశాలను గుర్తించి వాటిని కూడా రట్టు చేయాలని డిజిపి కోరారు. రాష్ట్ర పోలీసు శాఖ మాదకద్రవ్యాల నిరోధంపై ఇప్పటికే కఠినంగా వుం దని, అయితే ఈ తరహా కేసులను విచా రించే పోలీసులు దర్యాప్తు విషయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై డిజిపి అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి అ ధ్యక్షత వహించిన సిఐడి చీఫ్ మహేష్ భగవత్ మాట్లాడుతూ వివిధ రకాల మాదకద్రవ్యాల మూలాలు, అవి రవాణా జరిగే గమ్యస్థానాల ప్రదేశాలను వివరించారు. ఎ న్‌డిపిఎస్ చట్టంలో నిర్దేశించిన విధానం ప్రకారం మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నివారించడంతో పాటు వాటికి సంబంధించిన కేసులను సమగ్రంగా విచారించాల లని, డ్రగ్స్‌ను ఎక్కడికక్కడ పట్టుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మాదకద్రవ్యాలకు మూలం కాదని, కేవలం రవాణాకు మాత్రమే వాడుకుంటున్నారని తెలిపారు. ఈ తరహా కేసుల విషయంలో అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆయన కోరారు. కాగా శిక్షణా కార్యక్రమంలో ఫోరెన్సిక్ నిపుణుల చేత అధికారుల కు పలు అంశాలపై వివరింప చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 220 మంది అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐడి ఎస్‌పి అనసూయ తదిత ర అధికారులు పాల్గొన్నారు.

## రేపు ప్రగతి భవన్‌లో బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 27:** ఈనెల 29వ తేదీన మధ్యాహ్నం 1 గంటకు ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరుగనుంది. మధ్యాహ్నం భోజనం అనంతరం సమావేశం ప్రారంభమవుతుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పార్లమెంట్‌లో చర్చించబోయే అంశాలపై, అనుసరించివలసిన వ్యూహంపై, అధినేత,సిఎం కెసిఆర్ పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేయనున్నారు.

## సీనియారిటీ లిస్టులో లోపాలు లేకుండా చూడాలి

**బదలీలు, పదోన్నతులు పారదర్శకంగా జరిగేలా చూడాలి**

**కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రారంభమైన ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలు ప్రకటించే ముందు ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్త వహించాలని మంత్రి సూచించారు. మన ఊరు-మనబడి పనులతోపాటు.. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల నేపథ్యంలో మంత్రి జిల్లా కలెక్టర్లు, డీఈవోలతో శుక్రవారం పాఠశాల విద్య కమిషనర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్య శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన, టీఎస్‌ఈడబ్ల్యూఐడీఎస్ ఛైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాను ప్రకటించే ముందు సరిచూసుకొని ప్రకటించాలని.. ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన బదలీలు, పదోన్నతుల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్లు ప్రాధాన్యతను ఇచ్చి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పాఠశాల విద్యలో మార్పుకు నాంది పలుకుతూ మన ఊరు- మన బడి కార్యక్రమం మొదటి విడతలో చేపట్టిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు.

# కరెంటు కోతలకు నిరసనగా రైతుల ధర్నా

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు చెబుతున్నా అది అమలు కావడం లేదని పలువురు రైతులు విమర్శించారు. కరెంటు కోతలతో పంటలకు నీరందక ఎండిపోతున్నాయని నిరసన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ కోతలకు నిరసనగా ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలో రైతులు ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రధాన రహదారిపై గంటల తరబడి రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయానికి కేవలం 5 గంటలు మాత్రమే కరెంటు సరఫరా చేస్తున్నారని, ఇందువల్ల పూత, విత్తన దశలో ఉన్న శెనగ పంట దెబ్బతింటోందని వాపోయారు. అలాగే వరి, మొక్కజొన్న, జొన్న తదితర పంటలకు నీరందక చేలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు వచ్చి 24 గంటల పాటు నాణ్యమైన కరెంటుకు హామీ ఇచ్చేంత వరకూ కదిలేది లేదని స్పష్టం చేశారు. చివరకు విద్యుత్ శాఖ ఏఈ వచ్చి రైతులతో చర్చలు జరిపారు. రెండు రోజుల్లో కరెంటు సమస్యకు పరిష్కారం చేపెడతామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

# అవధాన ప్రక్రియ తెలుగుభాషకే ప్రత్యేకం

**● మాజీ సిజెఐ ఎన్‌వి రమణ**

**● కన్నులపండువగా పంచసహస్రావధాని మేడసాని మోహన్‌కు కనకాభిషేకం**

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 27, ప్రభాతవార్త :** అనేక శతాబ్దాల నుండి భాష పరిణామక్రమంలో ఎన్నో ప్రక్రియలొచ్చాని, ఈ అవధాన ప్రక్రియ తెలుగుభాషకే ప్రత్యేకమని, అనేక సాహితీ తపస్సులను ఉద్భవించిన అవధానం అసాధారణ మేధస్సు, భాష వ్యాకరణంపై తిరుగులేని పట్టు, అద్భుత జ్ఞాపకశక్తి, అన్నింటికీ మించి సమయస్ఫూర్తి, ఇవన్నింటి మేళవింపే అవధానమవుతుందని, నేటి ఆధునిక సాంకేతిక భాషలో చెప్పాలంటే అవధానం సూపర్‌కంప్యూటర్ లాంటిదని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ స్పష్టం చేశారు. అవధానం చాలా క్లిష్టమైనది, వెయ్యి ఏళ్లకంటే పూర్వం నుండి వస్తున్న సాహితీ ప్రక్రియని, దీన్ని కాపాడుకొంటూ పోషించాల్సిన అవసరం అందరితోపాటు తెలుగు ప్రజలకు మరింత ఎక్కువగా ఉందన్నారు. అవధానాన్ని సామాన్యులు ఆస్వాదించాలంటే అందరికీ సులువుగా అర్థమయ్యేరీతిలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అపూర్వ పంచసహస్రావధాన సార్వభౌమ డా. మేడసాని మోహన్‌కు వంశీ సంస్థల స్వర్ణోత్సవాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని వంశీ ఇంటర్నేషనల్, శుభోదయం గ్రూప్ సంయుక్త నిర్వహణలో కనకాభిషేకం ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం సభాధ్యక్షతన రవీంద్రభారతి ప్రధాన వేదికపై నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథి విచ్చేసిన భారతదేశ సుప్రీం కోర్టు విశ్రాంత 48వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ, విశిష్ట అతిథులుగా శుభోదయం గ్రూప్ ఛైర్మన్-ఎండి డా. లక్ష్మీవరప్రసాద్, రసమయి డా. ఎం.కె.రాము, వంశీ సంస్థల వ్యవస్థాపకుడు శిరోమణి డా. వంశీరామరాజు తదితర అతిథులతో కలిసి సరస్వతీ పుత్రుడు డా. మేడసాని మోహన్‌ను ఘనంగా సత్కరించి కన్నులపండువగా కనకాభిషేకం కావించి ప్రసంగిస్తూ డా. మేడసాని మోహన్‌కి కనకాభిషేకమంటే తెలుగుభాష, సాహిత్యం, కళలను అభిమానించే ప్రతీఒక్కరికీ జరుగుతున్న సన్మానంగా భావించాలన్నారు. ఆయన టిటిడి తరఫున అన్నమాచార్య కీర్తనలను ప్రాచుర్యంలోకి తీసుకువచ్చారని, ఇప్పటివరకు 1200లకు పైగా వివిధ అవధాన కార్యక్రమాలు నిర్వహించిన అనేక బిరుదులు పొందిన ఘనుడని, భాషా ప్రేమికుల్ని చైతన్యపరిచిన మహానుభావుడని కొనియాడుతూ ఆయన్ను సన్మానించడం అదృష్టమని భావిస్తున్నానన్నారు. 1972లో స్థాపించిన వంశీ సంస్థ వ్యవస్థాపకుడు రామరాజు తెలుగు సంస్కృతి, సాహిత్యం, భాష, కళలతోపాటు అనేక సామాజిక కార్యక్రమాలు మొక్కవోని దీక్షతో అద్భుతంగా నిర్వహిస్తున్నందుకు, మున్ముందు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ తెలుగుభాషకు ఎనలేని సేవలు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి సంస్థలకు ఎల్లప్పుడు పూర్తి సహకారముంటుందని, తనవంతు ఆర్థిక సహాయంగా లక్షరూపాయలు అందజేశారు. సభకు వంశీరామరాజు స్వాగతం పలికిన అనంతరం డా. ఎం.కె.రాము అవధాని పరిచయం చేయగా, సాహితీ సుధానిధి డా. తిరుమల శ్రీనివాసా చార్యులు అధ్యక్షతన జరిగిన అష్టావధానంలో పృచ్ఛకులుగా డా. ఓలేటి పార్వతీశం, డా. సుమతి నరేంద్ర, డా. అక్కిరాజు సుందరరామకృష్ణ, డా. టి.గౌరీశంకర్, డా. ఆచార్య ఫణీంద్ర, డా. కావూరి సాంబశివరావు, చిక్కా రామదాసు పాల్గొనగా డా. మేడసాని మోహన్ విజయవంతంగా అష్టావధానం కావించి హాజరైన అశేష ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకు న్నారు. సభకుముందు శివశంకరి గీతాంజలిచే భక్తిసంగీత గానం ఆహుతులను ఆధ్యాత్మిక లోకంలో విహరింపజేసింది. ఈ కార్యక్రమాలు సంస్థ అధ్యక్షురాలు డా. తెన్నేటి సుధాదేవి, మేనేజింగ్ ట్రస్టీ శైలజ సుంకరపల్లి, కన్వీనర్ ఆర్.ప్రసన్నలక్ష్మి నిర్వహణలో విజయవంతంగా జరిగాయి.



పంచ సహస్రావధాని మేడసాని మోహన్‌కు కనకాభిషేకం కావించిన మాజీ సిజెఐ ఎన్.వి.రమణ, వంశీరామరాజు, పార్వతీశం, లక్ష్మీప్రసాద్ తదితరులు

# నేను బిజెపిలోకి వచ్చాక 800 కోట్లు ఖర్చు చేసిన కెసిఆర్

## నాకు ప్రజల సానుభూతి ఉంది

## దేశంలో తెలంగాణ భాగం కాదన్నట్లు వ్యవహరిస్తున్నారు: ఎమ్మెల్యే ఈటల



**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో 24గంటల కరెంటు ఇస్తానని చెప్తుందని, అయితే తెలంగాణలో ఏ గ్రామంలో అయినా రైతులకు 24గంటల కరెంటు వస్తుందని చెప్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. శుక్రవారం ఢిల్లీ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ రైతులు 24గంటల కరెంటు వస్తుందని చెప్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కళ్లు నెత్తికెక్కి, అహంకారం ఎక్కి, బలుపెక్కి, దమ్ముందా అంటూ చాలెంజ్ విసురుతున్నారని, దమ్ములేని మీకు అన్నారు. రాజకీయాలకు కొత్త అయిన కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా ఉన్న ఢిల్లీ హాస్పిటల్, స్కూళ్ల పరిశీలించి మా రాష్ట్రంలో అమలు చేస్తానని చెప్పడానికి సిగ్గుడాలన్నారు. తెలంగాణ దేశంలో భాగం కాన్నట్లు మాట్లాడుతున్నారన్నారు. నా మీద ఎవరికి సానుభూతి అక్కర్లేదు, నా మీద ప్రజలు సానుభూతి ఉందన్నారు.

జనవరి 26న ముఖ్యమంత్రి కెసిఆర్ రాజ్యాంగం పట్ల వ్యవహరించిన తీరు అత్యంత జుగుప్సాకరంగా ఉందన్నారు. కెసిఆర్ ఏలుబడిలో ఉన్న కొంత మంది ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్సీలు గవర్నర్ విషయంలో వాడిన భాష తీరు చూస్తే యావత్ మహిళా లోకం సిగ్గుతో తలదించుకుందన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, సుప్రింకోర్టు చీఫ్ జస్టిస్, గవర్నర్, ముఖ్యమంత్రి పదవులు రాజ్యాంగ బద్దంగా సంక్రమించిన పదవులన్నారు. వచ్చే గౌరవం వ్యక్తిగతమైనది కాదని, ఆ కుర్చీకి ఇచ్చే గౌరవం అన్నారు. గవర్నర్‌ను అవమానపరచడం అంటే రాజ్యాంగాన్ని అవమాన పరచడం లేదన్నారు. ఒక మహిళా గవర్నర్ విషయంలో వ్యవరిస్తున్న తీరును సభ్యసమాజం గమనిస్తుందన్నారు. కానీ అలా జరగడం లేదన్నారు. గణతంత్ర ఉత్సవాలను నిషేదించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ చరిత్రకు ఎక్కిందన్నారు.

నేనే ఫ్యూడల్ వ్యవస్థలో పుట్టానని సిఎం కెసిఆర్ చెప్పుకుంటున్నారని, దొరలెక్క మాట్లాడుతున్నానవి దేవేందర్‌గౌడ్ ప్రశ్నిస్తే తాను దొరనే అని సమాధానం చెప్పారన్నారు. దొరల వ్యవస్థలో పురుషాధిక్యం ఉంటుందని, స్త్రీల పట్ల చులకన భావన ఉంటుందన్నారు. అందుకే ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క మహిళా, ఒక్క బిసి ఎమ్మెల్యేల లేకుండా శాసనసభ నడిపించాడన్నారు. బోడిక శోభ ఉద్యమకారిణి అని, ఒకే ఒక్క మహిళా ఎమ్మెల్యే ఉంటే ఆమెకు టికెట్ ఇవ్వలేదన్నారు. ఈ మహిళ నా చెప్పుచేతల్లో ఉండదు, బానిసత్వం ఉండదు, ప్రశ్నించే తత్వం ఉంటుందని, ప్రశ్నించే వారు ఉండవద్దు అని ఉన్నొక్క గొంతును నొక్కి మహిళా జాతిని అవమానపరిచిన వ్యక్తి కెసిఆర్ అన్నారు. రాష్ట్రంలో మహిళల పట్ల సిఎంకు చులకన భావం ఉందని, అందుకే పాఠశాలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

జగిత్యాల మున్సిపల్ చైర్మన్ నశ్రావణి ఏడుస్తూ రాజీనామా చేసిందన్నారు. ఒక మహిళా చైర్మన్ అని చెప్పి ఒక్క ఉన్న మీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఇబ్బంది పెడుతున్నారని ఏడుస్తున్నారన్నారు. మహిళల పట్ల ఎంత చులకన భావన ఉందో చూడవచ్చున్నారు. తెలంగాణలో మోటార్లు కాలిపోని, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోని, కంటి రెప్పపాటు పోకుండా విద్యుత్ ఇస్తే దేనికంటే దానికి ఉంటానని చాలెంజ్ విసిరారు. గిరిజన కాలనీల్లో, హరిజన వాడలలో మీటర్లు లేవని, కరెంట్ కట్ చేశారన్నారు. ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కుతున్న, రాచరికపు కుటుంబ పాలనను రాష్ట్రం మీద రుద్దుతున్న ఏకైక వ్యక్తి కెసిఆర్ అన్నారు. కెసిఆర్ బానిసలు, కెసిఆర్ సందించిన సైకో శాడిస్టులు మా మీద మాట్లాడినంత మాత్రాన ఫలితం లేదన్నారు. ఆ మాటలను స్ఫూర్తిగా తీసుకుని కొట్లాడాతామన్నారు. ఈ ముఖ్యమంత్రి నేనా, మేము ఎన్నుకున్నదని ప్రజలందరూ అనుకుంటున్నారు. కెసిఆర్ 2023 డిసెంబరు తరువాత కొనసాగే ఆస్కారం లేదన్నారు. నామీద ప్రజల సానుభూతి ఉందని, నేను బిజెపికి వచ్చిన తరువాత రూ.800కోట్ల రూపాయలను సిఎం కెసిఆర్ ఖర్చు చేశారన్నారు.

# బదలీల్లో సమస్యలను పరిష్కరించాలి

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల బదలీల్లో ఉత్పన్నమవుతున్న సమస్యలను పరిష్కరించాలని తెంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) డిమాండ్ చేసింది. అలాగే బదలీలకు జీరో సర్వీసు ఉపాధ్యాయులకు కూడా అవకాశమివ్వాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంత రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వారు విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణకు విజ్ఞప్తి చేశారు. కేటగిరి–4 ప్రాంతాలలో పనిచేస్తున్న ఉపాధ్యయులకు స్పెషల్ పాయింట్లను ఇవ్వాలని.. ఏయే ప్రాంతాలు కేటగిరీ–4కి చెందుతాయో కలెక్టర్ల ద్వారా ప్రామాణికంగా నిర్ణయించాలన్నారు. స్పౌజ్‌లో అప్పీల్ చేసు కున్న ప్రధానోపాధ్యాయులు, ఎస్ఏలు, ఎస్జీటీలందరికీ బదలీలు చేయాలని కోరారు.

# కెసిఆర్ పాలనకు చరమ గీతం పాడుదాం

- విజయశాంతి పాతికేళ్ల రాజకీయ ప్రస్థానంలో బిజెపి నేతలు
- రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్
- హాజరైన తరుణ్‌చుగ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పలువురు నేతలు
- తెలంగాణ రాకూడదనే కెసిఆర్ సహా

చాలామంది ఎంపిలు భావించారు: విజయశాంతి



**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** చిన్నచిన్న సమస్యలకు ఇబ్బందిపడి భావోద్వేగాలతో బిజెపికి దూరమైన వారిని నేను ఒక్కటే కోరుతున్నా, సైద్ధాంతిక భావాలుండి పార్టీని వీడిన వారంతా బిజెపిలోకి రావాని, అందరం కలిసి కెసిఆర్ నియంత పాలపై పోరాటం చేద్దామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌న పిలుపునిచ్చారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి రాజకీయాల్లోకి వచ్చి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తమిళనాడు సహాయ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు జితేందర్‌రెడ్డి, వివేక్, మాజీ మంత్రి బాబుమోహన్, మాజీ ఎంపిలు చాడా సురేష్‌రెడ్డి, రవీంద్రనాయక్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి, రాణిరుద్రమలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయశాంతిని ఘనంగా సన్మానించారు. సినిమా రంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన వాళ్లు రాజకీయాల్లో కొనసాగడం మామూలు విషయం కాదు. సినిమా గ్లామర్ ప్రపంచం. రాజకీయాల్లో ప్రశంసలకంటే విమర్శలే ఎక్కువ అన్నారు. అవన్ని తట్టుకుని తెలంగాణ ఉద్యమకారిణి గర్జిస్తూ 25 ఏళ్లు పూర్తి చేసుకోవడం సంతోషం అన్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో మధ్యలో పార్టీని వీడినప్పటికీ తిరిగి పార్టీలోకి వచ్చిన విజయశాంతికి చివరి మజిలీ బిజెపి కావాలన్నారు. ఛాయ్‌వాలా ప్రధాని అయ్యారు, ఆదివాసి మహిల రాష్ట్రపతి అయ్యారు. తాను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడినైనా తప్పు చేస్తే అడిగే హక్కు కార్యకర్తలకు ఉంటుందని, నేనుసరి జేసుకోకపోతే హైకమాండ్‌కు చెప్పుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రాంతీయ పార్టీల్లో ఆ పరిస్థితి ఉండదన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన విజయశాంతి, తెలంగాణ ఉద్యమస్ఫూర్తిని కొనసాగిస్తున్నారన్నారు. కెసిఆర్ తన యాస, భాష, జిమ్మిక్కులతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని, ఏ ఆశయం కోసం తెలంగాణ సాధించుకున్నామో, ఆ ఆశయ సాధన కోసం మనమంతా పోరాడతాం అన్నారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ విజయశాంతి అంటే మహిళలకు ప్రత్యేక అభిమానం అన్నారు. కెసిఆర్ లేకపోయినా తెలంగాణ బిల్లుకు మద్దతు పలికారని, ఎవరికి తలవంచకుండా విజయశాంతి పోరాటం చేశారన్నారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ మాట్లాడుతూ తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడేందుకు విజయశాంతి ఎంతో పోరాటం చేశారన్నారు. తెలంగాణ ఉద్యమకారులను బిఆర్ఎస్ వాడుకుని వదిలేసిందన్నారు. మాజీ ఎంపి విజయశాంతి మాట్లాడుతూ తనది చాలా పెద్ద ప్రయాణం అన్నారు. 1998 జనవరి 21 వాజ్‌పేయి, అద్వానిలను కలిసానని, నాకు బిజెపి సిద్ధాంతాలు నచ్చాయన్నారు. తెలంగాణలో జరిగిన అన్యాయంపై పోరాడేందుకు రాజకీయాల్లోకి వచ్చాను, నాకుపదవులపై ఆశ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనే కోరిక ఉండేదన్నారు. అందుకే సమైక్యవాదులతో పోరాడేందుకు తల్లి తెలంగాణ పార్టీ పెట్టాను, ఆ రోజు పార్టీని వీడినందుకు ఏడ్చాను. నాలుగున్నరేళ్లు పార్టీని నడిపి ఎన్నో సమస్యలపై పోరాడానన్నారు. తెలంగాణ పేరుతో ముసుగు కప్పుకుని వచ్చి నమ్మించి మోసం చేశారన్నారు. విలీనం చేసినప్పటికీ నుంచి నేను ఏనాడు ప్రశాంతంగా లేను అన్నారు. టార్చర్ అనుభవించానని, ఎంపిగా పోటీ చేసిన సమయంలో ఒడగట్టేందుకు కుట్రచేశారన్నారు. 2013లో తెలంగాణ ప్రకటనరాగానే అదే రోజు రాత్రినన్ను సస్పెండ్ చేశారని, నా తప్పేమిటో చెప్పలేదన్నారు. నాకు విముక్తి కలిగిననందుకు ఆనందంగా ఉందన్నారు. పార్లమెంటులో బిల్లు పెట్టినప్పుడు తెలంగాణ రాకూడదనే కెసిఆర్‌తో సహా చాలా మంది ఎంపిలు భావించారన్నారు. నా ఒంట్లో ఊపిరి ఉన్నంత వరకు తెలంగాణాకు సేవ చేసుకుంటానన్నారు. మోడి మళ్లీ ప్రధాని అవుతారని, సంజయ్ నాయకత్వంలోనే బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు.

# ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే ఎవరికి పట్టం?

- ఇండియాటుడే-సీ ఓటర్ సర్వే ఫలితాలు



**న్యూఢిల్లీ, జనవరి 27:** దేశంలో ఇప్పటికీ మోడీ హవాయే నడుస్తోంది. ఇప్పటికిప్పుడు దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలు మోడీకే పట్టం కడతారని ఇండియాటుడే–సీఓటర్ నిర్వహించిన 'మూడ్ ఆఫ్ ద నేషన్ పోల్' సర్వేలో వెల్లడైంది. దేశవ్యాప్తంగా బిజెపి 284 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధిస్తుందని ఈ సర్వే అంచనా వేసింది. కాంగ్రెస్‌కు 191 స్థానాలు వస్తాయని అంచనా వేసింది. ప్రధాని నరేంద్ర మోడీ పనితీరు పట్ల సంతోషంగా ఉన్నామని 72శాతం మంది ప్రజలు చెప్పారు. పిఎం మోడీ పనితీరు అంశంలోనే ప్రజల అభిప్రాయాలను గమనించినట్లయితే, 2020 జనవరిలో బాగుందని చెప్పిన వారు 68శాతం మంది ఉంటే, 2020 ఆగస్టులో 78శాతం మంది, 2021 జనవరిలో 74శాతం మంది, 2021 ఆగస్టులో 54శాతం, 2022 జనవరిలో 63శాతం మంది, 2022 ఆగస్టులో 66శాతం మంది, 2023 జనవరిలో 72శాతం మంది మోడీ పనితీరును మెచ్చుకున్నారు. మధ్యలో 2021 ఆగస్టులో మాత్రం మోడీ పనితీరు పట్ల సానుకూలంగా స్పందించే వారి సంఖ్య తగ్గినట్లు తెలుస్తోంది. దేశంలోని 67శాతం మంది ప్రజలు మోడీ ఆధ్వర్యంలోని ఎన్డియే ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలన తర్వాత కూడా సంతృప్తి వ్యక్తంచేశారు. ద్రవ్యోల్బణం, కరోనా మహమ్మారి, మూడేళ్లుగా చైనాతో సరిహద్దు సమస్యలు ఉన్నప్పటికీ ప్రజా వ్యతిరేకతను మోడీ ప్రభుత్వం అధిగమించగలిగినట్లు ఈ సర్వే తెలిపింది. ప్రతి ఆరు నెలలకు మూడ్ ఆఫ్ ద నేషన్ పోల్‌ను ఇండియాటూడే–సీఓటర్ సంస్థలు నిర్వహిస్తూ ఉన్నాయి. దేశవ్యాప్తంగా 1,40,917 మంది ఈ సర్వేలో పాల్గొని అభిప్రాయాలు వెల్లడించారు. అసంతృప్తితో ఉన్నవారు 2022 ఆగస్టులో 37శాతం మంది ఉంటే, 2023 జనవరిలో వీరి సంఖ్య 18 శాతానికి తగ్గినట్లు ఈ సర్వే తెలిపింది. కరోనా మహమ్మారిని ఎదుర్కోవడంలో మోడీ ప్రభుత్వం బాగానే పనిచేసినట్లు 20శాతం మంది భావిస్తున్నారు. ఆర్టికల్ 370 రద్దు చేయడాన్ని 14 శాతం మంది మెచ్చుకున్నారు. రామమందిర నిర్మాణం పెద్ద విజయంగా 12శాతం మంది భావిస్తున్నారు. ఎన్డీయే ప్రభుత్వం వైఫల్యాల గురించి ప్రశ్నించగా, ధరల పెరుగుదల అని 25శాతం మంది చెప్పారు. నిరుద్యోగాన్ని కట్టడి చేయడంలో విఫలమైనట్లు 17 శాతం మంది తెలిపారు. కరోనా కట్టడిలో మోడీ ప్రభుత్వం విఫలమైనట్లు 8శాతం మంది భావిస్తున్నారు.



ఆటోలో మరచి పోయిన 9 లక్షల రూపాయల బంగారు నగలను చార్మినార్ పోలీసులు కడపకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి సుగుణకు అందజేస్తున్న దృశ్యం

# ఆటోలో మరిచిపోయిన బంగారు ఆభరణాలను మహిళకు అప్పగించిన చార్మినార్ పోలీసులు

**హైదరాబాద్ (చార్మినార్), జనవరి 27, ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ రికాబ్‌గంజ్‌లో పాత కడప జిల్లాకు చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగస్థురాలు ఆటోలో దాదాపు 9 లక్షల రూపాయలు విలువ గల బంగారు ఆభరణాలను ఆటోలో మరిచి పోయిన సంఘటన శుక్రవారం సాయంత్రం చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.... అన్నమయ్య కడప జిల్లాకు చెందిన సుగుణ వైద్య ఉద్యోగి. కాగా శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో సుగుణ తన కుమారుడైన బాలచారి రాజశేఖర్ రాజు తో కలిసి బేగం బజార్‌లో ఆటో ఎక్కి పాతబస్తీ రికాబ్‌గంజ్‌లో ఉన్న వస్త్రాల మార్కెట్‌లో బట్టలు ఖరీదు చేయటానికి ఆటోలో వచ్చారు. ఆటో దిగిన సమయంలో సుగుణ తన హ్యాండ్ బ్యాగులో ఉన్న 9 లక్షల రూపాయలు విలువ గల బంగారం ఆభరణాలను మరిచి పోయారు. ఈ విషయాన్ని బాలచారి రాజశేఖర్ రాజు చార్మినార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సిసి కెమెరాలు ఆధారంగా బోయినపల్లిలో ఆటోను పట్టుకున్నారు. ఆటో వెనుక సీటు భాగంలో ఉన్న బంగారు ఆభరణాల హ్యాండ్ బ్యాగ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దక్షిణ మండలం డిసిపి పి.సాయి చైతన్య సమక్షంలో 9 లక్షల రూపాయల బంగారు నగలను చార్మినార్ పోలీసులు అన్నమయ్య కడప జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి సుగుణకు అందచేశారు. కాగా రెండు గంటల వ్యవధిలోనే బంగారం ఆభరణాలను పట్టుకున్నందుకు డిసిపి సాయి చైతన్య చార్మినార్ పోలీసులను అభినంధించారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ సిఐ గురునాయుడు, అడిషనల్ సిఐ మల్లేశంతో పాటు పలువురు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నేషనల్ జ్యూట్ బోర్డును కోల్‌కతాలో విలీనం చేయొద్దు

## కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్‌కు లేఖ రాసిన మల్లురవి



**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని నేషనల్ జ్యూట్ బోర్డును కొల్‌కతాలో విలీనం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసిందని, ఈ ఆలోచన విరమించుకోవాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర, జౌళి శాఖ మంత్రి పీయూష్‌గోయల్ లేఖ రాసారు. దేశ జాతీయ ఆర్థిక వ్యవస్థలో జనపనార పరిశ్రమ గణనీయమైన స్థానాన్ని ఆక్రమించిందని, జూట్ ఉత్పత్తులను అత్యధికంగా ఉత్పత్తి చేసే వారిలో ఒకరమన్నారు. అందులో ఆంధ్రప్రదేశ్ దేశంలో నాల్గవ స్థానంలో ఉండటమే కాకుండా ఉత్పత్తిదారులను ఎంఎస్ఎంఈలకు చెందిన 90శాతం మహిళలు ఉన్నారన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తయారీదారులు ప్రత్యక్షంగా, పరోక్షంగా నేషనల్ జ్యూట్ బోర్డు హైదరాబాద్‌పై ఆధారపడి ఉన్నారన్నారు. రెండు రాష్ట్రాలు తమ అభివృద్ధి, మనుగడ కోసం శిక్షణ, పథకాల వివరాలు, ప్రదర్శన స్పాన్సర్‌షిప్‌లు, బిల్లుల సమర్పణలు, జ్యూట్ ముడి సరుకు బ్యాంకుల ఆధాయాన్ని ఒక్కడి నుంచి పొందుతాయన్నారు. హైదరాబాద్‌లోని నేషనల్ జ్యూట్ బోర్డును కోల్‌కతాలో విలీనం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం వల్ల తయారీదారులందరూ తీవ్ర ఆందోళనకు గురౌతున్నారన్నారు. నిస్సాయ స్థితిలో ఉన్నారని, తక్షణమే ఈ విలీన ప్రక్రియను విరమించుకోవాలని లేఖలో కారు. ఈ పరిశ్రమపై ఆధారపడిన కుటుంబాల ప్రయోజనాల కోసం ఇలాంటి నిర్ణయాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మోడీ మహాళ్లుగా రాజ్‌భవన్‌లు

## స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 27:** రాష్ట్రాలలోని రాజ్‌భవన్‌లను మోడీ మహల్‌లుగా ప్రధాని మార్చుకున్నారని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వంపై గవర్నర్ తమిళిసై వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల సిఎంలే తెలంగాణ సాధించిన ప్రగతని నిండు మనసుతో ప్రశంసిస్తుంటే రాష్ట్ర గవర్నర్ మాత్రం విషం చిమ్మడం తెలంగాణ ప్రజలకు ఆవేదన కలిగిస్తోందన్నారు. ఆదానీ, అంబానీల ఆస్తులు పెరగడమే అభివృద్ధిగా నమ్మే కాషాయ పార్టీ ప్రేమికులకు తెలంగాణ ప్రగతి విప్లవం ఎప్పటికీ అర్థం కాదన్నారు. యాదాద్రి, కాళేశ్వం, సెక్రటేరియట్, కలెక్టరేట్‌లు ఇలా ఎన్నో అద్భుత నిర్మాణాలను రాష్ట్ర ఆత్మగౌరవ కేతనాలుగా సిఎం కెసిఆర్ నిర్మించారని తెలిపారు.

# రియల్ ఎస్టేట్ రంగంలో ఆగని ప్రీవెంచర్ మోసాలు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త తరహాలో పుట్టుకొచ్చిన ప్రీ వెంచర్ మోసాలు ఆగడం లేదు. గత డిసెంబర్ నెలలో పటాన్‌చెరు కేంద్రంగా ఏర్పాటైన సాహితీ ఇన్‌ఫ్రా అనే సంస్థ అపార్ట్‌మెంట్ల నిర్మాణం పేరిట వేలాది మంది నుంచి రూ.900 కోట్ల రూపాయలను వసూలు చేసి బిచాణా ఎత్తివేయగా తాజాగా కూకట్‌పల్లిలో జయత్రి ఇన్‌ఫ్రా అనే సంస్థ ఇదే తరహాలో వంద కోట్ల రూపాయలను మింగేసింది. మొదటి ఘటనలో సాహితీ ఇన్‌ఫ్రా యజమాని లక్ష్మీ నారాయణను, రెండవ ఉదంతంలో జయత్రి ఇన్‌ఫ్రా ఎండి కాకర్ల శ్రీనివాసరావును పోలీసులు కటకటాల్లో నెట్టినా బాధితులకు ఎవరు న్యాయం చేస్తారనేది తెలియ రావడం లేదు.

ఉమ్మడి ఎపి హయాంలో రియల్ ఎస్టేట్ రంగంలో అనేక మోసాలు వెలుగు చూడడం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రియల్ ఎస్టేట్ మాఫియా ఆగడాలు తగ్గుతాయని సామాన్య ప్రజలు భావించగా ప్రస్తుతం దానికి భిన్నంగా జరుగుతుండడం సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఉన్నది లేనట్లు చూపుతూ కనికట్టు విద్య మాదిరిగా ఇంద్రజాలం, మహేంద్రజాలాన్ని ప్రదర్శిస్తూ అమాయకులను నిండా ముంచుతున్న రియల్ ఎస్టేట్ కంపెనీలు అన్ని ప్రాంతాలలో తిష్ట వేసినా వీటి ఆగడాలను నివారించేందుకు వున్న రెరాతో పాటు ఆయా ప్రాంతాలలోని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ విభాగం, ఆఖరుకు పోలీసులు సైతం మొద్దు నిద్రను వీడకపోవడం విమర్శలకు తావిచ్చేలాగా వుంది. సాహితీ ఇన్‌ఫ్రా, జయత్రి ఇన్‌ఫ్రా అనే కంపెనీలు వేలాది మంది అయాకులను ఏకంగా 1000 కోట్ల రూపాయలకు శఠగోపం పెట్టడం సర్కారీ విభాగాల వైఫల్యాలను ఎత్తిచూపింది.. ఇందులో సాహితీ ఇనఫ్రా వరకు వస్తే నగర శివార్లలోని పటాన్‌చెరు వద్ద గల అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో 23 ఎకరాలలో 32 అంతస్తులతో 10 టవర్లు నిర్మిస్తున్నట్లు ఆ సంస్థ 2019లో భారీ ఎత్తున మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో పాటు ఆకర్షణీయమైన బ్రౌచర్లు, ప్లెక్సీలు విడుదల చేసింది. ఇందులో భాగంగా ఫ్లాట్లు కావాల్సిన వారు వంద శాతం డబ్బుల ను సింగల్ పేమెంట్‌గా ముందుగా చెల్లిస్తే మార్కెట్ ధరకన్నా తక్కువకు రిజిస్ట్రేషన్ చేస్తామని ప్రచారం చేసింది. కంపెనీ తరపున వందల సంఖ్యలో ఉద్యోగులు జంట నగరాలు, శివార్లలో భారీగా ప్రచారం చేయడంతో బీద, మధ్య తరగతి ప్రజలు ఫోలోమంటూ క్యూ కట్టి సదరు గోల్‌మాల్ కంపెనీలో మొదటి విడతగా 1800 మంది వరకు తలా 30 లక్షల రూపాయల నుంచి 40 లక్షల రూపాయల వరకు డబ్బులు చెల్లించారు. ఈ క్రమంలో సాహితీ ఇన్‌ఫ్రా కంపెనీ అమాయకుల నుంచి మొదట విడతగా 539 కోట్ల రూపాయలను, రెండవ విడతగా 341 కోట్ల రూపాయలను వసూలు చేసింది. ఏడాది వ్యవధిలో ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రకటించిన

**నిన్న సాహితీ ఇన్‌ఫ్రా రూ.900 కోట్ల గోల్‌మాల్,**

**తాజాగా జయత్రి ఇన్‌ఫ్రా రూ.100 కోట్ల హాంఫట్**

**మొద్దు నిద్ర వీడని సర్కారీ విభాగాలు**

**నిండా మునిగిన అమాయకులు.. బాధితుల గోడు వినేదెవరు?**

కంపెనీ నిర్వాహకులు మూడేళ్లు దాటినా నిర్మాణం పనులు మొదలు పెట్టక పోవడంతో బాధితులు ఈ సంస్థ గురించి ఆరాతీయగా సాహితీ ఇన్‌ఫ్రా కంపెనీ చెప్పినట్లుగా 23 ఎకరాల భూమి లేదని తేలింది. ఈ కంపెనీకి వున్నది కేవలం తొమ్మిది ఎకరాల భూమి మాత్రమేనని తేలింది. ఇదే సమయంలో ఈ సంస్థ ప్రాజెక్టుకు ఇప్పటి వరకు హెచ్ఎండిఎ అనుమతి కూడా లభించలేదని తేలింది. ఈ క్రమంలో గత ఏడాది జూలై నెలలో కంపెనీ కార్యాలయం వున్న జూబ్లీహిల్స్ వద్ద బాధితులు ఆందోళనకు దిగడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. ఇదే సమయంలో కొందరు బాధితులు హైదరాబాద్ సిసిఎస్‌లోనూ ఫిర్యాదు చేశారు. దీంతో ఈ కేసును సిసిఎస్‌కు బదిలీ చేశారు. మరోవైపు బాధితుల ఆందోళనతో కంపెనీ యాజమాన్యం దిగివచ్చి 13 శాతం వడ్డీతో బాధితులకు డబ్బులు ఇస్తామని చెప్పినా కేవలం 150 మందికి మాత్రమే డబ్బు ఇచ్చారని పోలీసుల విచార ణలో తేలింది. దీని తరువాత సాహితి ఇన్‌ఫ్రా మోసాలపై సిసిఎస్ పోలీసులు భిన్నకోణాల్లో విచారించి ఈ కంపెనీ గోల్‌మాల్ నిజమని తేల్చారు. ఇదే సమయంలో బాధితులకు న్యాయం జరిగేలా ప్రయత్నాలు చేసినా కంపెనీ ఎండి లక్ష్మీ నారాయణ చెల్లింపులకు ససేమిరా అనడంతో పోలీసులు ఏమీ చేయలేక చివరకు అరెస్టు చేసి జైలు కు తరలించారు.


### ఇదే తరహాలో జయత్రి మోసాలు

ఇదిలావుండా జయత్రి ఇన్‌ఫ్రా మోసాలు కూడా ఇదే రకంగా వున్నాయి. సాహితి ఇన్‌ఫ్రా తరహాలోనే చందానగర్, నిజాంపేట్, అమీన్‌పూర్‌లలో మార్కెట్ ధరకన్నా తక్కువ ధరకు అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇస్తామని, అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు వద్దనుకున్న వారికి అభివృద్ధి చేసిన ఖాళీ స్థలాలు ఇస్తామని నమ్మించిన ఈ సంస్థ కెపిహెచ్‌బి కేంద్రంగా 2020 నుంచి కార్యకలాపాలు నిర్వహించి వందలాది మంది నుంచి సుమారు వంద కోట్ల రూపాయలను వసూలు చేసి బోర్డు తిప్పేసింది. ఒక్కొక్కరి నుంచి 25 లక్షల రూపాయల నుంచి 30 లక్షల రూపాయల వరకు వసూలు చేసి అందరిని నిండా ముంచిన ఈ సంస్థ గురించి ఇటీవలే అసలు నిజాలు వెలుగులోకి రావడంతో బాధితులు నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయసాగారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో సంస్థ యజమాని కాకర్ల శ్రీనివాస్‌ను అరెస్టు చేశారు. అయితే బాధితులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదులు చేయడం కొనసాగుతూనే వుంది. ఈ రెండు సంస్థల మోసాలను పరిశీలిస్తే రియల్ ఎస్టేట్ రంగంలో మోసాలను నివారించేందుకు ఏర్పాటైన రెరాతో పాటు పోలీసు, రిజిస్ట్రేషన్, రెవెన్యూ విభాగాలు ఘోరంగా విఫలమయ్యాయని చెప్పాలి. ఇక రెవెన్యూ విభాగం గురించి చెప్పుకుంటే సాహితీ విషయంలో కేవలం తొమ్మిది ఎకరాల భూమి కలిగి వుండగా ఆ సంస్థ 23 ఎకరాలు వున్నట్లు బహిరంగంగా ప్రకటించినా దీనిపై సమాచారం సేకరించడంలో అధికారులు విఫలమయ్యారు. ఇక పోలీసు శాఖ గురించి చెప్పుకుంటే ఇటువంటి మోసాలను నివారించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పేరిట ఓ విభాగం వున్నా ఆ విభాగంలోని అధికారులు కూడా అమాయకులు మోసపోవడాన్ని ఆపలేక పోయారు.

# విద్యుత్ కొనుగోలుపై మార్గదర్శకాలకు కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** మిగులు రాష్ట్రాల నుండి విద్యుత్ కొనుగోలు ప్రక్రియను సులభతరం చేసేందుకుగాను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు తదితర దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ బోర్డులు ఒక అంగీకారానికి వచ్చాయి. విద్యుత్ కొనుగోలు ప్రక్రియకు సంబంధించి దక్షిణాది ర్టాష్టాలు పరస్పర సహకారం ఇచ్చుకునేందుకు వీలుగా ఉండేలా మార్గదర్శకాలను రూపొందింపచేసేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసుకున్నాయి. ప్రస్తుతం మిగులు విద్యుత్‌ను విక్రయించాలనుకునే రాష్ట్రాలు, కొనుగోలు చేయాలనుకునే రాష్ట్రాలు విద్యుత్ మార్పిడి ద్వారానే లావాదేవీలు జరపాల్సి ఉంది. ఇందుకు ఒక రోజు ముందుగానే సమాచారం ఇవ్వాలి. ఈ ఏర్పాటు ప్రకారం మిగులు రాష్ట్రాలు అదనపు విద్యుత్‌ను వెంటనే బహిరంగ మార్కెట్‌లో విక్రయించేందుకు అవకాశం లేదు.

ఎంత అవసరం ఉన్నా సంబంధిత రాష్ట్రం కరెంటు కొనుగోలు వెంటనే చేసేందుకు వీలు లేకుండా ఉంది. ఒక రోజు ముందుగానే డిమాండ్‌ను అంచనా వేయాల్సి ఉంటుంది. ప్రతిపాదిత ఒప్పందంలో దక్షిణాది రాష్ట్రాలు పరస్పర ఒప్పందాలను కుదుర్చుకుంటాయి. తదుపరి సదరన్ రీజియన్ లోడ్ డిస్పాచ్ సెంటర్ ద్వారా విద్యుత్ లావాదేవీలు జరుపుతాయి. వీటిపై దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సంస్థలు ఇటీవల హైదరాబాద్‌లో సమావేశమయ్యాయి. మార్గదర్శకాల రూపొందిన తదుపరి తుది నిర్ణయం తీసుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు అగస్టు 20వ తేదీన కేరళలో సమావేశం కానున్నట్లు తెలంగాణ విద్యుత్ శాఖ అధికవర్గాలు వెల్లడించాయి.



# వెండి'తెర' సత్యభామ

టాలీవుడ్‌లో మరో విషాదం చోటుచేసుకుంది. సీనియర్ నటి జమున (86) మృతితో తెలుగు చిత్రపరిశ్రమకు మరో అరుదైన కథానాయిక శాశ్వతంగా దూరమై అనంత లోకాలకు చేరింది. తెలుగు, తమిళం సహా ఇతర దక్షిణాది భారత భాషల్లో 200కు పైగా చిత్రాల్లో సమున నటించారు..అంతేకాదు, హిందీ సినిమాల్లోనూ నటించారు. 'మిలన్' (1967)లో ఉత్తమ సహాయ నటిగా ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు గెలుచుకున్నారు.. ఇది మూగ మనసులు (1964) కి హిందీ రీమేక్.. జమున వ్యక్తిగతం గురించి పరిశీలిస్తే ఆమె కర్ణాటకలోని హంపిలో జన్మించారు.. ఆమె అసలు పేరు జానాబాయి.. ఆమెతల్లిదండ్రులు నిప్పని శ్రీనివాసరావు, కౌసల్యాదేవి.. జమున తల్లిదండ్రులు కులాంతర వివాహం చేసుకున్నారు.. ఇది ఆ కాలంలో చాలా అరుదైన సంఘటన.. తండ్రి శ్రీనివాసరావు వ్యాపారవేత్త.కాగా జమున బాల్యం గుంటూరుజిల్లా దుగ్గిరాలలో గడిచింది.. అసలు పేరు జనాబాయి. జన్మనక్షత్రం రీత్యా నది పేరు ఉండాలని జోతిష్యులు చెప్పటంతో ఆమె పేరు ను జమునగా మార్చారు. అంతేకానీ సినిమా కోసం ప్రత్యేకంగా ఆమె పేరు మార్చుకోలేదు.. సీనియర్ నటుడు దివంగత జగయ్యది కూడ దుగ్గిరాల కావటంతో జమున కుటుంబానికి జగ్గయ్యతో కొంత పరిచయం ఏర్పడింది. సహజంగా బెరుకు అనేది లేని జమున పాఠశాల విద్యనుంచే నాటకాలపై ఆకర్షితురాలయ్యారు.



ఆంధ్రప్రదేశ్‌లోని, గుంటూరు జిల్లా, 'ఆంధ్రాప్యారిస్' తెనాలికి సమీపంలోని మండూరు గ్రామంలో 'ఖిల్జీ రాజ్యపతనం' అనే నాటిక ప్రదర్శన కోసం నటుడు జగ్గయ్య ప్రత్యేకంగా జమునను ఎంపికచేసి తీసుకెళ్లారు. ఇదే నాటికలో మరో ప్రముఖ నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు కూడ నటించారు.. ఆపై నాటక ప్రదర్శనల్లో జమున ప్రతిభ నలుమూలలా పాకటంతో సినిమా అవకాశాలు ఆమెను వెతుక్కుంటూ వచ్చాయి..

**స్వగతం:** 1936 ఆగస్టు 30న జమున జన్మించారు. పాఠశాలలోనే రంగస్థల నటిగా కెరీర్ ప్రారంభి ఆ తర్వాత జమున తల్లి ప్రోత్సాహంతో గాత్ర సంగీతం, హార్మోనియం నేర్చుకున్నారు. అప్పట్లో డాక్టర్ గరికిపాటి రాజారావు తను నటించిన 'మా భూమి' అనే స్టేజీ షో చూసి 1952లో ఆయన తీసిన 'పుట్టిల్లు' సినిమా లో నటించే అవకాశం కల్పించారు.. జమున భర్త జూలూరి రమణారావు శ్రీ వెంక టేశ్వర విశ్వ విద్యాలయంలో జువాలజీ ప్రొఫెసర్‌గా పనిచేశారు. జమునతో ఆయన వివాహం 1965 లో జరిగింది.. కాగా జమున భర్త 2014లో గుండెపోటుతో మృతి చెందారు.వీరికి కుమారుడు వంశీ కృష్ణ, కుమార్తె స్రవంతి ఉన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వీరుం టున్నారు.



## సత్యభామగా ఎనలేని క్రేజ్

ఎన్ని పాత్రల్లో నటించినా బాగా పేరొచ్చింది సత్యభామ పాత్రే.. ఆ పాత్రలో ఇప్పటికీ ఆమె తప్ప మరొకరిని ఊహించలేం అన్నట్టుగా నటించారు. 'వినాయకచవితి' చిత్రంలో తొలిసారిగా సత్య భామగా ఆమె కన్పించారు. ఆ తర్వాత 'శ్రీకృష్ణతులాభారం' చిత్రంలో కూడ అదే పాత్రలో కన్పించారు. ఈసినిమాలో సత్యభామ ఆహార్యం గురించి ఆమె ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారట..

**తొలి అడుగు:** బివి రామానందం తీసిన 'పుట్టిల్లు' ఆమె తొలి చిత్రమైంది.. ఆ తర్వాత అక్కినేని నాగేశ్వరరావు, జగ్గయ్య, నందమూరి తారక రామారావు వంటి నటుల సరసన నాయికగా నటించి ప్రేక్షకు లను మెప్పించారు.

**సినీ'తెర' సత్యభామ:** దాదాపు 200 చిత్రాల్లో తిరుగులేని కథానాయికగా నిలిచిన జమున టాలీవుడ్ లెజండరీ హీరోల సరసన నటించారు. అక్కినేని, ఎన్టీఆర్, జగ్గయ్య, శోభన్‌బాబు తదితర నటుల సరసన హీరోయిన్‌గా తెరపై మెప్పించారు. ఎన్ని పాత్రల్లో నటించినా ఆమెకు బాగా పేరొచ్చింది సత్యభామ పాత్రే... ఆ పాత్రలో ఇప్పటికీ ఆమె తప్ప మరొకరిని ఊహించలేం అన్నట్టు గా నటించారు. 'వినాయకచవితి' చిత్రంలో తొలిసారిగా సత్యభామ గా ఆమె కన్పించారు. ఆ తర్వాత 'శ్రీకృష్ణ తులా భారం' చిత్రంలో కూడ అదే పాత్రలో కన్పించారు. ఈసినిమాలో సత్యభామ ఆహార్యం గురించి ఆమె ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారట.. దర్శకుడు కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలోని పాత్రే ఆమె పేరు తెచ్చి పెట్టింది. కళపై ఉన్న ఆసక్తితో నాటకాల్లో 'బుర్రకథ బ్రహ్మ' నాజర్ వద్ద శిక్షణ తీసుకోవటం తన నట జీవితానికి పట్టం కట్టిందన్నారు. ఆమె చేసిన 'మిస్సమ్మ', 'ఇల్లరికం', 'లేత మన సులు', 'గుం డమ్మ కథ' చిత్రంగా విజయవంతమై రజ తోత్సవాలు జరుపుకున్నాయి. 'మహానటి' సావిత్రిని 'అక్కా..'. అని పిలిచే జమున అప్పట్లో మహా నటి సావిత్రికి జమున సమకాలికురాలు అయి నప్పటికీ సావిత్రిని అక్కయ్యా.. అని పిలిచేవారు.. అయితే జమున అంద చందాలకు ఆ రోజుల్లో వీరాభిమా నులు, యువ తరం లేనే లేరు.. అమె అందాల రూపాన్నే ఊహించుకునే అభిమానులు ఎందరో.. పలు క్లాసిక్ చిత్రాల మేటి హీరోయిన్‌గా ఆ స్ఫురద్రూపాన్ని మర్చి పోవటం అంత తేలికయ్యేది కాదు.

**ఓసారి దుగ్గిరాలలో..** మహానటి సావిత్రి సైతం నాటక ప్రదర్శనలు ఇచ్చేవారు.. ఓసారి అనుకోకుండా దుగ్గిరాలలో సావిత్రి ప్రదర్శన ఇచ్చే తరుణంలో జమున ఇంటిలోనే వారు దిగారు. అలా చిత్ర సీమకు ముందే సావిత్రిని 'అక్కా' అని పిలుస్తూ సాగారామె.. సావిత్రి స్ఫూర్తితో జమున నాటకాల్లో నటిం చటం మొదలు పెట్టారు. ఆ తరుణంలోనే ప్రముఖ నటుడు జగ్గయ్య వీరిద్దరికీ నాటకాల్లో అవకా శాలు కల్పిస్తూ వాటికి ఆయనే దర్శ కత్వం వహించేవారు.



## సావిత్రిని మించిన అందగత్తెగా మంచి ఫాలోయింగ్

అప్పట్లో సావిత్రిని మించిన అందగత్తెగా జమునకు మంచి ఫాలోయింగ్ ఉండేదంటే అతిశయోక్తి కాదు. జమున తెలుగు సినిమా నటి గా ఖ్యాతి ఘడించారు. తెలుగు మాతృభాష కాకపోయినప్పటికీ తెలుగు నేలపై పెరిగి, తెలుగు చలన చిత్రసీమలో అరుదైన కథానాయికగా గుర్తింపు పొందారు.

**తొలిచిత్రం 'పుట్టిల్లు':** జమున తొలిచిత్రం 'పుట్టిల్లు' ఆ తర్వాత 'దొంగరా ముడు', 'మిస్సమ్మ', 'చిరంజీవులు', 'ముద్దుబిడ్డ', 'భాగ్యరేఖ', 'భూకైలాస్', 'ఇల్లరికం', 'గులేబకావళి కథ', 'గుం డమ్మ కథ', 'బొబ్బిలి యుద్ధం', 'మంచి మనిషి', 'మూగమనసులు', 'రాముడు-భీముడు', 'మంగ మ్మ శప థం', 'దొరికితే దొం గలు', 'తోడు-నీడ', 'పూల రంగడు', 'రాము', 'మట్టిలో మాణిక్యం', 'పడంటి కాపురం', 'తాసి ల్దార్ గారి అమ్మాయి', 'సంసారం', 'మనుషులంతా ఒక్కటే', 'ఉండమ్మా బొట్టుపెడతా' .. ఇవన్నీ జమున కెరీర్‌లో చరిత్రలో నిలిచిపోయే క్లాసిక్ మూవీస్..

**ఎన్టీఆర్, ఎఎన్నార్‌లకు సరిజోడు:** అగ్ర హీరోలు ఎన్టీఆర్, ఎఎన్నా ర్‌ల సరసన సరిజోడు హీరోయిన్ జమున తన నటనా విశ్వరూ పాన్ని చాటుకున్నారు. 'ఉండమ్మా బొట్టుపెడతా' చిత్రంలో కృష్ణ సరసన నటించారు. ఆసినిమాతో కృష్ణకు ఫ్యామిలీ ఆడియెన్స్‌లోనూ అప్పట్లో మంచి గుర్తింపు దక్కింది.. అంతేకాకుండా స్టార్‌డమ్ కోసం దాదాపు 12 ఏళ్లుగా పరితపిస్తున్న శోభన్‌బాబుకు జమునతో నటించిన 'తాసిల్దార్ గారి అమ్మాయి' ఆయ నకు పెద్ద బ్రేక్ ఇచ్చింది.. అంతేకా కుండా హరనాథ్‌తో జమున నటిం చిన చిత్రాలే ఆయనికి హీరోగా మంచి పేరుతెచ్చిపెట్టాయి.. కృష్ణంరాజును 'రెబల్‌స్టార్'గా నిలిపిన 'కటకటాల రుద్రయ్య'లో జమున కృష్ణంరాజుకు జోడీగా, అలాగే తల్లిపాత్రలో విలక్షణ పాత్రల్లో నటించారు. ఇలా అనేక మంది స్టార్‌హీరోలకు విజయనాయికగా ఆమె అలరించారు.



తన కంటే చిన్న వారితో సైతం హీరోయిన్‌గా నటించి అలరించారామె. సత్యభామగా తెరపై ఆమె అభినయం తీరు, అనితర సాధ్యం.. అమె ఎందరో నవ తరం హీరోలకు జీవితాన్నిచ్చారు కూడ.. తనకంటే చిన్న వయసు హీరోల సరసన నటించిన వారికి జీవితాన్నిచ్చిన అరుదైన నటి.

**అందుకున్న పురస్కారాలు:** 1968లో ఉత్తమ సహాయ నటిగా 'మిలన్' చిత్రానికి ఫిల్మ్‌ఫేర్ పుర స్కారం. 1964లో ఉత్తమ సహా య నటిగా 'మూగ మనసులు' చిత్రానికి ఫిల్మ్‌ఫేర్ అవార్డు, 2008 లో ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ జాతీయ పురస్కారం, 2021 సెప్టెంబర్ 17న సాక్షి మీడియా 2019, 2020 ఎక్స్‌లెన్స్ అవార్డుల కార్యక్రమంలో 'జీవిత సాఫల్య పురస్కారం' అందుకున్నారు.

**రాజకీయరంగ ప్రవేశం:** సినిమా తారలుగా రాణించి రాజకీయాల్లో ప్రవేశించిన కథానాయికల్లో జమున ముందువరుసగా ఉంటారు. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ అంటే ఆమెకు ఎనలేని అభిమానం, గౌరవం నన్ను రాజకీయాల్లోకి లాక్కొచ్చాయని అమె అనేవారు.అంటూ ఆమె తన రాజకీయ జీవితం గురించి చెప్పేవారు.. 1980ల్లో కాంగ్రెస్ పార్టీ చేరిన జమున రాజమండ్రి నియోజకవర్గం నుంచి 1989లో లోక్‌సభకు పోటీ చేసి ఎన్నికల్లో విజయం సాధించారు.. ఆ తర్వాత రాజకీయాల నుంచి తప్పుకున్నారు. 1990లో బిజెపీ తరపున పార్టీ ప్రచారం చేశారు.

**ఆమె చేసిన కొన్ని చిత్రాలు**

పుట్టిల్లు, నిరుపేదలు, బంగారు పాప, వదినగారి గాజుఉల, దొంగరాముడు, సంతోషం, చింతామణి, చిరంజీవులు, తెనాలి కామకృష్ణ, భాగ్యరేఖ, దొంగల్లో దొర, వినాయక చవితి, సతీ అనసూ య, భూకైలాస్, పెళ్లినాటి ప్రమా ణాలు, శ్రీకృష్ణ మాయ, పెళ్లినాటి ప్రమా ణాలు, శ్రీకృష్ణమాయ, అప్పు చేసి పప్పు కూడు, ఇల్లరికం, వచ్చిన కోడలు నచ్చింది, సిపాయి కూతురు, కృష్ణప్రేమ, మోహినీ రుక్మాంగద, ఖడ్గవీరుడు, ఈడూ జోడూ, వీర సేనాపతి, రాముడు-భీముడు,



దొరికితే దొంగలు, పల్నాటి యుద్ధం, శ్రీకాకుళ ఆంధ్ర మహా విష్ణుకథ, పెళ్లిరోజు, అత్తా ఒ కోడలే, ఏకవీర, మేనకోడలువంటి చిత్రాలతోపాటు 2021లో అన్నపూర్ణమ్మగారి మనవడు చిత్రాల్లో నటించారు.

**200 చిత్రాల హీరోయిన్‌గా జమున చరిత్రలో నిలిచారు. భౌతికంగా దూరమైనా.. ఇప్పటికీ, ఎప్పటికీ తెలుగు లోగిళ్లలో జమున వెలుగులు ప్రసరిస్తూనే ఉంటాయి..**

✦ కె.సురేష్‌బాబు




















## 'రావణాసుర' ఫస్ట్ గ్లింప్స్

ధమాకా, వాల్తేరు వీరయ్య చిత్రాల్లో రెండు విభిన్నమైన పాత్రల్లో అలరించిన మాస్ మహా రాజ రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ దర్శ కత్వం వహిస్తున్న తన తాజా చిత్రం 'రావణా సుర'లో యాక్షన్ ప్యాక్డ్



పాత్రలో కన్పించ నున్నారు. ఈ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ రవితేజ ఆర్‌టి టీమ్‌వర్క్స్, అభిషేక్ నామా అభిషేక్ పిక్చర్స్ నిర్మాణంలో గ్రాండ్‌గా రూపొందుతోంది.. రవితేజకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మేకర్స్ ఈచిత్రంలో రవితేజ పాత్రను పరిచ యం చేస్తూ గ్లింప్స్‌ను విడుదల చేశారు. రవితేజ డ్యూయల్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో కన్పించారు. లాయర్‌గా పవర్‌ఫుల్‌గా కన్పిస్తూనే మరో గెటప్‌లో స్టైలిష్‌గా ఆకట్టుకున్నారు. రెండు గెటప్‌ల్లో సిగార్ తాగుతూ కన్పించారు. ఓ అజ్ఞాత వ్యక్త అమ్మాయిలను చంపటం కూడ వీడియోలో కన్పిస్తుంది. టీజర్ అవుట్ స్టాండింగ్‌గా ఉంది. రవితేజపాత్ర చాలా ప్రత్యేకంగా ఉంటుందని తెలుస్తోంది. సుధీర్‌వర్మ ఈచిత్రంలో రవితేజను లాయర్ పాత్రలో ముసు పెన్నడూ చూడని విధంగా హై యాక్షన్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. సుశాంత్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో అనూఇమ్మా న్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా,దీక్షా నగార్కర్, పూజిత పొన్నాడ హీరోయిన్లుగా నటిస్తు న్నారు. ఏప్రిల్ 7న వేసవిలో రావణాసుర థియేటర్లలో విడుదల కానుంది.

## 'హంట్' డిఫరెంట్ మూవీ:

నైట్రో స్టార్ సుధీర్‌బాబు హీరోగా భవ్య క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత వి.ఆనందప్రసాద్ నిర్మించిన చిత్రం హంట్.. సీనియర్ హీరో శ్రీకాంత్, భరత్‌నివాస్ ప్రధానపాత్రల్లో నటించారు.. మహేష్ దర్శకత్వం



వహించారు. గురువారం థియేటర్లలో విడుదలై హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది.. సుధీర్‌బాబు మాట్లాడుతూ, సినిమాకు మంచి స్పందన వస్తోందన్నారు. అందరినీ ధన్యవాదాలు అని అన్నారు. దర్శకుడు మహేష్, నటుడు భరత్, సినిమాటోగ్రాఫర్ అరుల్ విన్సెంట్ తదితరులు మాట్లాడారు.


## రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా



యువ హీరో రక్షిత్ అట్లూరి హీరోగా, కోమలి ప్రసాద్ హీరోయిన్‌గా రూపొందుతున్న చిత్రం శశివదనే.. గోదావరి నేపథ్యంలో సినిమా తెరకెక్కుతుంది.. గౌరి నాయుడు సమర్పణ లో ఎస్‌విఎస్ కన్‌స్ట్రక్షన్స్ ప్రై.లి ఎజి ఫిల్మ్ కంపెనీ పతాకాలపై సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వంలో అహితేజ బెల్లంకొండ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. త్వరలోనే ఈసినిమా రిలీజ్ కు రెడీ అవుతోంది.. శుక్రవారం నిర్మాత అహితేజ బెల్లంకొండ టైటిల్ ప్రోమోను విడుదల చేశారు.

## 'మైఖేల్' ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేస్తుంది:

హీరో సందీప్‌కిషన్ గతంలో ఎన్నడూ లేనివిధంగా యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో కన్పించనున్న ప్రతిష్టాత్మక చిత్రం మైఖేల్... సందీప్ కిషన్ తొలి పాన్‌ఇండియా చిత్రమిది.. రంజిత్ జయకోడి దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ సేతుపతి, వరలక్ష్మీశరత్‌కుమార్, దివ్యాంక కౌశిక్, వరుణ్ సందేశ్, గౌతమ్‌మీనన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. కరణ్ సి ప్రొడక్షన్స్, ఎల్‌ఎల్‌పి , మోస్ట్ హ్యాపె నింగ్ ప్రొడక్షన్ హౌస్ శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్‌పి కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి.. భరత్ చౌదరి, పుస్కూర్ రామ్మోహనరావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి నారా యణదాస్ నారంగ్ సమర్పకులు.. ఫిబ్రవరి 3న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో దర్శకుడు రంజిత్ జయకోడి మీడియాతో మాట్లాడారు. మాది చెన్నై, దర్శకుడిగా మూడు సినిమాలు చేశాను. నా తొలి చిత్రం విజయ్ సేతుపతిగారితో చేశాను. తర్వాత హరీష్ కళ్యాణ్‌తో మరో సినిమా చేశాను.. మూడో సినిమా కూడ విడుదలకు సిద్ధమవుతోంది.. మైఖేల్ నాకు నాలుగో సినిమా..మైఖేల్ మూవీ ఒక జోనర్ అని చెప్పలేం.. ఇందులో 70,80 90 అలా మూడు కాలాలు ఉంటాయి.. ఎక్కువ భాగం 90లో ఉంటుంది. కథ చాలా ఆసక్తికరంగా ఉంటుంది.. గ్యాంగ్‌స్టర్ డ్రామా ఉన్న బ్యూటిఫుల్ రొమాంటిక్ లవ్‌స్టోరీ ఇది.. మా నిర్మాతల ప్రోత్సాహాన్ని అభినందించాలి.. సినిమాను క్వాలిటీగా తీయంటం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపారు... సినిమా అయిదు భాషల్లో విడుదల చేస్తున్నాం..



## ధోని ఎంటర్‌టైన్‌మెంట్స్ 'ఎల్‌జిఎం' ప్రారంభం



మహేంద్ర సింగ్ ధోనీ సాక్షి ప్రొడక్షన్ హౌస్, ధోనీ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తున్న ఎల్‌జీఎం షూటింగ్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది.. సాక్షితోపాటు పలువురు ప్రముఖులు పూజా కార్యక్రమానికి హాజరయ్యారు.. నూతన దర్శకుడు రమేష్ తమిళమణి దర్శకత్వం వహిస్తున్నారు. సాక్షి కాన్సెప్ట్‌తో స్వయంగా రూపొందిస్తున్నారు. నటులు హరీష్ కళ్యాణ్, నదియా, ఇవానా ప్రధానపాత్రలు పోషిస్తున్నారు.

# తెలుగు తెర 'సత్యభామ' జమున



తెలుగు చిత్ర పరిశ్రమలో హీరోయిన్లుగా రాణించిన వాళ్లు చాలా మందే ఉన్నారు. వారిలో కొంతమంది మాత్రమే తమ దైన నటనా ప్రతిభతో ప్రేక్షకుల మనసులో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. అలాంటి వారిలో సీనియర్ హీరోయిన్ జమున ఒకరు. ఆమె మాతృభాష తెలుగు కాకపోయినప్పటికీ తెలుగింటి అమ్మాయిగా ప్రేక్షకుల మదిలో నిలిచి పోయింది. ఆమె తెలుగు, తమిళం, కన్నడ, హిందీ చిత్రాల్లో నటించారు. దాదాపు 30 ఏళ్లపాటు హీరోయిన్‌గా రాణించిన జమున శుక్రవారం మృతిచెందారు. వందలాది పాత్రల్లో నటించిన జమునకు 'వినాయకచవితి' చిత్రంలో పోషించిన సత్యభామ పాత్రే మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. 'శ్రీకృష్ణతులాభారం'లో కూడా ఆమె అదే పాత్ర పోషించి మెప్పించింది. ఇప్పటి నుంచీ తెలుగు వాళ్లకి సత్యభామ అంటే జమునే. అలా తెలుగు ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేసుకున్న జమున మనమధ్య లేకపోవడం బాధాకరం.

1936 ఆగస్టు 30న కర్ణాటక రాష్ట్రంలోని హంపీలో జమున జన్మించింది. ఆమె తల్లి దండ్రులు నిప్పని శ్రీనివాసరావు, కౌలల్యాదేవి. తండ్రి ఒక వ్యాపారవేత్త, ఆమె బాల్యంలోనే కుటుంబం ఆంధ్రప్రదేశ్‌కు తరలివచ్చింది. జమున బాల్యం గుంటూరు జిల్లా దుగ్గిరాలలో గడిచింది. జమున అసలు పేరు జనాబాయి. కానీ జన్మనక్షత్రం రీత్యా ఏదైనా నదిపేరు ఉండాలిని జ్యోతిష్కులు చెప్పడంతో ఆమె పేరు మధ్యలో 'ము' అక్షరం చేర్చడం జరిగింది. అలా ఆ విధంగా ఆమె పేరు జమునగా మారింది. 'నేను టీనేజ్‌లో రాణిలాగా ఉండేదాన్ని ఎందుకంటే అమ్మా, నాన్న, తమ్ముడు, మరదలు మా ఇంట్లోనే ఉండేవారు. అంతా అమ్మా చూసుకునేది. ఆమెకు క్రమశిక్షణ ఎక్కువ. నా విషయంలో మరింత జాగ్రత్త గా ఉండేవారు' అని జమున చెపుతారు జమునకు చిన్నప్పటి నుంచే నాటకాలు అంటే చాలా ఇష్టం. స్కూల్‌లో చదువుకునే సమయంలో నాటకాల్లో నటించారు. తెనాలీ సమీపంలోని మండూరు గ్రామంలో ఖిల్జీరాజ్యపతనం అనే నాటిక ప్రదర్శన కోసం నటుడు జగయ్య ప్రత్యేకంగా జమునను ఎంపికచేసి తీసుకెళ్లారు. అలా ఆమెను ఓ నాటక ప్రదర్శనలో దర్శకుడు గరికపాటి రాజారావు చూశారు. తన సినిమాలో ఆమెకి హీరోయిన్‌గా అవకాశం ఇచ్చారు. అలా 'పుట్టిల్లు' సినిమాతో కథానాయకగా జమున సినీరంగ ప్రవేశం చేశారు. తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత అక్కినేని, ఎన్టీఆర్, జగ్గయ్యలతో బాటు ఇతర ప్రముఖ నటులతో కలిసి వందలాది చిత్రాల్లో హీరోయిన్‌గా నటించింది. అయితే ఆమె పోషించిన సత్యభామ పాత్రే ఆమెను మరింతగా పేరు ప్రఖ్యాతలు వచ్చేలా చేసింది. సత్యభామ పాత్రను ఆ స్థాయిలో పోషించినవారెవరూ లేరు. ఆ పాత్రలో ఆమెను తప్ప మరొకరిని ఊహించుకోవడం కూడా కష్టమే. తెలుగులోనే కాదు. తమిళం, హిందీ భాషల సినిమాల్లో కూడా నటించింది. ఆ చిత్రాలు కూడా ఘనవిజయాలనే అందుకున్నాయి. ఆమె నటించిన మిస్సమ్మ, ఇల్లరికం, ఇలవేల్పు, లేతమనసులు, గుండమ్మ కథ చిత్రాలు విజయవంతమయ్యి రజతోత్సవం జరుపుకున్నాయి. అయితే శ్రీకృష్ణతులాభారం సినిమాలో ఎన్టీఆర్ కృష్ణుడిగా నటిస్తే జమున సత్యభామగా యాక్ట్‌చేశారు. ఈ చిత్రంలో జమున కృష్ణుడిని కాలితో తన్నే సీన్ ఉంటుంది. ఈ సన్నివేశంపై ఎన్టీఆర్ అభిమానుల నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. అయితే తన పాత్ర కోసమే అలా చేయాల్సి వచ్చిందని ఆమె వివరణ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. కానీ అప్పటికీ ఇప్పటికీ తెలుగువాళ్లకు సత్యభామ అంటే జమునే గుర్తొస్తుంది. సత్యభామ పాత్ర గురించి ఆమె మాట్లాడుతూ.. 'వినాయక చవితి' సినిమాలో అమాయకత్వం నిండిన సత్యభామగా చేశాను. నాకు పెళ్లి అవ్వక ముందు చేసిన సినిమా అది. ఆ తర్వాత పెళ్లయిన కొత్తలో 'శ్రీ కృష్ణ తులాభారం'లో సత్యభామగా చేసే అవకాశం వచ్చింది. 'పెళ్లయింది కదా. లావయ్యుంటుంది. ఏం బాగుంటుంది' అని కొంతమంది అన్నారు. 'ఏం పెళ్లయితే లావైపోతామా? అనుకున్నాను. చెప్పాలంటే పెళ్లి తర్వాత ఇంకా పరిణతి వచ్చి, నా అందం రెట్టింపు అయింది. అప్పుడు సత్యభామగా నన్ను చూసి, అందరూ భేష్ అన్నారు. మూడోసారి 'శ్రీకృష్ణ విజయం'లో ఆ పాత్ర చేసినప్పుడు బిడ్డల తల్లిని, అయినా నా అందం, ఆహార్యం చెక్కు చెదరలేదు. అలా సత్యభామగా నేను కరెక్ట్ అనే పేరు తెచ్చుకోగలిగాను' అని అన్నారు జమున. పాత రోజుల్లో ఆత్మాభిమానం ఎక్కువ. కాంచనమాల, కన్నాంబ, తర్వాత కృష్ణవేణి, వరలక్ష్మి తరం తర్వాత మేం వచ్చాం. ఒక్కొక్కరం 20, 30 ఏళ్లు నటించాం. ఇప్పటి హీరోయిన్లు ఇలా వచ్చి అలా వెళ్తున్నారు. ఏ పాత్ర సృష్టించినా దాని స్వభావం, తీరు తెన్నులను రచయిత గమనిస్తారు. ఆపాత్ర ఎవరు చేస్తే బాగుంటుందనే ఆలోచన చేస్తారు. సావిత్రి పొగరుగా నటిస్తే అంగీకరిస్తారా. ఆమె పాత్రలు సాఫ్ట్‌గా ఉండాలి. జమున ఏడుపు గొట్టు పాత్రలు వేస్తే ప్రేక్షకులు అంగీకరిస్తారా? జమున సత్యభామలా ఉండాలనుకుంటారు. అలాంటి నటన జన్మతహః ఉండాలి అప్పుడే పాత్రలో ఒదిగిపోతాం అంటారు జమున. సూర్యకాంతం నాకు చాలా క్లోజ్. మంచి తల్లి అందరినీ బిడ్డల్లా చూసేది. సెట్‌లో అందరికీ భోజనం పెట్టేందుకు పెద్ద క్యారేజీ తెప్పించేది దగ్గరుండి తినిపించేది. ఆమె గుండమ్మ కథ, మిస్సమ్మ ఇల్లరికం, ఇలవేల్పు, లేత మనసులు సహా సుమారు 200కు పైగా సినిమాల్లో నటించారు. 1964, 1968లో ఉత్తమ సహాయ నటిగా జమునకు ఫిల్మ్ ఫేర్ అవార్డులు అందుకున్న జమునకు 2008లో ఎన్టీఆర్ జాతీయ పురస్కారం దక్కింది. ఇలా వైవిధ్యమైన పాత్రలతో అలరించిన జమున 1989లో రాజమండ్రి నుంచి కాంగ్రెస్ ఎంపిగా గెలిచారు. ఆ తర్వాత కొంత కాలానికే ఆమె రాజకీయాల నుంచి తప్పుకున్నారు. 1965లో జూలూరి రమణరావును వివాహం చేసుకున్నారు జమున. ఆయన శ్రీ వెంటేశ్వర విశ్వవిద్యాలయంలో జువాలజీ ప్రొఫెసర్‌గా పనిచేశారు. 2014నవంబరు 10లో గుండెపోటుతో మరణించారు ఆయన. వారి కుమారుడు వంశీకృష్ణ, కూతురు స్రవంతి ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నారు. ❑



# భాస్కరుడు లోకబాంధవుడు




మన భారతీయులు సంప్రదాయాలకి, దైవారాధనకు చాలా పెద్దపీట వేశారు. అందునా దైవచింతనాలో మన వాళ్ళు ఇతర దేశస్తులకన్నా ముందుంటారు. ఇలా దైవ చింతనలో ఉండే మన పూర్వీకులు కానీ, మనం కానీ మిగతా ఏ దేవుళ్ళని ప్రత్యక్షంగా చూడలేదు. కానీ సూర్య భగవానుని మాత్రం మనమంతా ప్రత్యక్షంగా ప్రతినిత్యం చూస్తూనే ఉన్నాం. అటువంటి సూర్య భగవానుడు భూమండలంలోని సమస్త పదార్థాలకు మూలం. సజీవ శక్తిదాయకుడు. అందుకే భాస్కరుడు లోకబాంధవుడు అయ్యాడు. అద్భుతమైన శక్తిగా అందరూ ప్రశంసించేది ఆ సూర్యనారాయణుడినే. అన్ని జీవరాశులకు వెలుగునిచ్చే ఆదిత్యుని కరుణా కటాక్షాలను పొందే సుదినమే రథసప్తమి. ఈ రోజుని సూర్యుడు అవతరించినటువంటి రోజుగా రథసప్తమిని వేడుకగా జరుపుకుంటాము. దీనిని 'సూర్యజయంతి' అని కూడా అంటాము. అంటే సూర్యుని పుట్టినరోజు. ఇది మాఘ మాసంలో సప్తమి రోజున వస్తుంది. ఈ రోజు సూర్యోదయ కాలంలో ఆకాశంలో నక్షత్రాలు రథాకారంలో ఏర్పడతాయి. రథసప్తమి వ్రత విధానం ఎంతో విశిష్టతను సంతరించుకుంది. ఈ వ్రత విధానాన్ని, వ్రత ఫలాన్ని శ్రీకృష్ణుడు ధర్మరాజుకి చెప్పిన విధానాన్ని తెలుసుకుందాం. పూర్వ కాలంలో కాంబోజ దేశాన్ని యశోధర్ముడు అనే రాజు పరిపాలిస్తుండేవాడు. రాజుకి ఒక కుమారుడు ఉన్నాడు. ఇతను ఎప్పుడూ అనారోగ్యంతో బాధపడుతుండేవాడు. ఈ అనారోగ్యానికి కారణం ఏమిటని రాజు ఋషుల్ని అడిగాడు. 'నీ కుమారుడు పూర్వజన్మలో పరమ లోభి. రథసప్తమి మహత్తు వల్ల నీకు ఈ జన్మలో జన్మించాడు. లోభితనం వల్ల అనారోగ్యంతో బాధపడుతున్నాడని' చెప్తాడు ఋషి. ఏ రథసప్తమి వ్రతం వల్ల నీ కుమారుడు జన్మించాడో అదే రోజు వ్రతం ఆచరిస్తే పాపములు తొలగిపోయి చక్రవర్తి అయ్యే మాహార్దశ కలుగుతుందని' చెప్పాడు. ఋషులు తెలిపిన విధంగా రాజు వ్రతమాచరించి దానికి తగిన ఫలితం రాజుకు దక్కిందని శ్రీకృష్ణుడు చెబుతాడు. ఇలా ఎన్నో మహత్తులు ఉన్నాయి ఈ రథసప్తమికి రవి మకర రాశిలో ఉన్నప్పుడు వచ్చే సప్తమిని 'మకరి' అంటారు. ఈ సమయంలో సూర్యకిరణాలు భూమి మీద పుష్కలంగా పడతాయి.

ఆ సౌరశక్తి ప్రధానంగా జిల్లేడు చిక్కుడు, రేగు చెట్లను పారే నీటిలో ఉంటుంది. అందుకే ఈ రోజు చేసే పూజ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. అలాగే రథసారధికి, రథానికి ప్రాధాన్యత ఉంది. సూర్యుడు ఎప్పుడు రథం లేకుండా మనకి కనబడడు. 365 రోజులు, 24 గంటలు, ప్రతిక్షణం కూడా రథంలో ఉండి తిరుగుతూనే ఉంటాడు. ఆయన తన విధిని నిర్వర్తించడానికి సహకరిస్తున్నటువంటి రథం పేరు 'రథసప్తమి' అని ఈ పండక్కి పెట్టుకోవడం జరిగింది. ఎల్లవేళలా ఏడు గురాలు ఉన్నటువంటి రథం మీద సంచరిస్తుంటాడు. ఇలా సూర్యుడు బొంగరంలా తన చుట్టూ తాను తిరగడానికి కారణం ఆయన రథానికి ఒకే ఒక చక్రం ఉండటమే. 'హయశ్చ సప్త చందస్స తన్వామాని భోద/సప్తయం జంతి రథమేక చక్రమే ఆశ్వం సప్తనామ' అని వేదాలు చెప్తున్నాయి. ఈ రోజు ఏడు జిల్లేడు ఆకులు, ఏడు చిక్కుడు, రేగు ఆకులను మన శరీరంపై ఉంచుకొని సూర్యునికి నమస్కరించి తలస్నానం చెయ్యాలి. సూర్య బింబంలో ఉండే ప్రాణ శక్తిని పుచ్చుకొని జిల్లేడు ఆకు బ్రహ్మస్థానంలో ఉండేటువంటి వేడిని తట్టుకునే శక్తిని ప్రసాదిస్తుంది. రేగుపండు ఆకు, చిక్కుడు ఆకు మనలో ఉన్న చెడుని తీసివేస్తుంది. ఆపై తేజస్సు నిలబడుతుంది. స్నానానంతరం చిక్కుడు, రేగు, గరిక, అక్షితలు, పూలు కలిపిన జలంలో కానీ, పాలతో కానీ, రాగి పాత్రతో కానీ ఆర్ఘ్యమిస్తారు. ఆదిత్య హృదయం పారాయణం చేస్తూ సూర్య నమస్కారం చెయ్యాలి. ఈ రథసప్తమి రోజు ఆవు పేడతో చేసిన పిడకల మంటపై చెరుకు ముక్కతో కలుపుతూ ఆవుపాల పాయసాన్ని చేసి చిక్కుడు ఆకులో పెట్టి సూర్య కిరణాలు పడే తులసి చెట్టు దగ్గర పెట్టి నివేదన చేసే ప్రసాదాన్ని స్వీకరించాలి. ఇలా శాస్త్రోక్తంగా చేయడం వల్ల సూర్యగ్రహం వల్ల కలిగే దోషాలన్నీ తొలగి శుభం చేకూరుతుంది. అలాగే మన సంప్రదాయంలో నోములు సుమంగళీ వ్రతాలు, ఉదయ కుంకుమ నోములు, గడప గౌరీ నోములు, పువ్వు తాంబూలం, పండు తాంబూలం నోములు అని.. ఇలా ఎన్నో ఉన్నాయి.



ఈ నోములన్నీ ఈ రథసప్తమి రోజు స్త్రీలు నోచుకుని సంవత్సరం అంతా ఆచరించి మరుసటి సంవత్సరం ఇదే రోజు ఉద్యాపన చేసుకుంటారు. నోములు, వ్రతాలు చేయడం వెనుక శాస్త్రీయ నియమాలు ఉన్నాయి. ఇలా పూజకి ఉపయోగించే పళ్ళు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆరోగ్యపరంగా కూడా సౌరశక్తి మనకి ఎంతో ముఖ్యం. ప్రస్తుత కాలంలో విద్యుత్ శక్తి, అణుశక్తి తగ్గిపోతున్నో తరుణంలో ఈ ప్రపంచం ఉన్నంతకాలం సౌర శక్తి ఉంటుంది. అందుకే సౌర శక్తిని పూజించడమే ఈ రథసప్తమి+సూర్య జయంతి యొక్క ప్రాముఖ్యత. భూమి మీదకి వచ్చే ఈ కిరణాల్లో సప్తవర్ణాలు ఉంటాయి. అలాగే చెట్లు పూలు, వాటి ఆకులు రకరకాల రంగుల్లో ఉన్నాయంటే ఈ సప్తవర్ణాలే కారణం. వీటి వల్ల మనం కూడా ఎంతో ఆరోగ్యంగా ఉంటాము. ఇలా ఎన్నో అద్భుతాలు దాగివున్న ఈ రథసప్తమిని ప్రతి ఒక్కరు ఆచరించి సూర్యభగవానుడి అనుగ్రహంతో పాటు ఆయురారోగ్యాల్ని పొందాలి. ఆదిత్యుడి స్ఫూర్తితో అద్భుత విజయాలు సొంతం చేసుకుంటారని కోరుకుంటూ రథసప్తమి వుభాకాంక్షలు.

- పింగళి భాగ్యలక్ష్మి

# గారాబం మితిమీరితే ..

పిల్లలన్నాక ముద్దుచేస్తాం. గారాలు పోతుంటే మురిపెంగా చూస్తాం. కానీ మితిమీరితే అదొక మానిసిక జబ్బుగా పరిణమిస్తుందనీ.. అది పిల్లలకీ, పెద్దలకీ కూడా చేటేనంటున్నారు మనోవిశ్లేషకులు.

ఉద్యోగినులైన తల్లులు పిల్లలతో ఎక్కువ సమ యం గడపలేక పోతు న్నామనే అపరాధ భావంతో వాళ్లే మడిగినా కొనిస్తుం టారు. దాంతో చిన్నారుల ఆశలకు రెక్కలు రావడం సహజం. వాళ్ల కోరికలు నెరవేర్చనప్పుడు కోపా వేశాలతో ఎదిరించడం పరి పాటి అవుతుంది.



- పిల్లలను అక్కున చేర్చుకోవాలి. అచ్చటా ముచ్చటా తీర్చాలి. కానీ ప్రేమ వేరు, గారాబం వేరు. మంచి మార్కులు తెచ్చుకుంటే లేదా తోటి పిల్లలకు సాయం చేస్తే మెచ్చుకోండి, ప్రేమ కురిపించండి. కానీ ఎవరినైనా గేలి చేసినా, కటువుగా మాట్లాడినా అది తెగువ, ధైర్యం కాదు. చిన్నతనంలో సరిచేయకుంటే ఆ లక్షణాలు బలపడిపోతాయి.
- స్కూలుకు వెళ్లనంటే ఫరవాలేదనడం, హోంవర్క్ చేయలేనంటే మీరే చేసివ్వడం లాంటివి ప్రేమకు సంకేతం కాదు. చేతు లారా చెడగొట్టడం, క్రమశిక్షణ విషయంలో అలసత్వం చూపితే ఆనక మూల్యం చెల్లించాలి. జీవితంలో అవసరమైన నైపుణ్యాలను నేర్చుకోలేరు.
- పిల్లల కోరికలన్నీ తీర్చలేనంద మాత్రాన ప్రేమ లేనట్లు కాదని అర్థమయ్యేలా చెప్పండి. వాస్తవికతను పరిచయం చేయండి. కుటుంబ పరిస్థితి, మీ మానసిక స్థితిని వివరించండి.
- దేనికీ కాదనక, కోరిందల్లా ఇవ్వడం అలవాటు చేస్తే, ఇక ప్రతిదానికీ మంకుపట్టు పడతారు. అబ ద్ధాలు చెప్పడం, కోపతాపాలు ప్రదర్శిం చడం, రుబాబు చేయడం, దొంగి లించడం, దుర్భాషలాడటం లాంటి అవలోణాలు ఏర్పడే ప్రమాదముంది. భవిష్యత్తులో ఎవ్వరి మాటా వినరు. బాధ్యతారాహిత్యం,విసుగు, చిరాకు, మొండితనం అలవడతాయి.
- అమిత గారాబంగా పెరిగిన పిల్లలు తామే అధికులమను కుంటారు. తాము చెప్పిందే వినాలనుకుం టారు. ఇతరులను లక్ష్యపెట్టకపోగా చులకన చేస్తారు. ఏదైనా ఇచ్చే ముందే దాన్నోసారి ఆలోచించుకోండి. ❑

# మొక్కలకు ప్రేమను పంచండి

మను షల్లా ఏ మొక్కలకు కూడా సరైన పోషణతో పాటు, కొద్దిగా ప్రేమ అవసరం. అప్పుడే అవి ఆరోగ్యంగా, చక్కగా ఎదుగుతాయి.

**వేర్లను విడదీసి:** మొక్క నాటేటప్పుడు దాని వేర్లను పరిశీలించండి. ఆ వేర్లు చిక్కుపడి ఉంటే వాటిని విడదీయండి. అలాగే ముదిరి పోయి లేదా కుళ్లిపోయిన భాగాలను కత్తిరించండి. వేర్లకు ఎలాంటి హాని చేయకుండా జాగ్రత్తగ మొక్కని నాటాలి.

**మట్టిలో పోషకాలు:** తోటపని చేస్తున్నప్పుడు... మొక్కను నాటే మట్టి ఎంత సారవంతంగా ఉందో గమనించుకోవాలి. మొక్క తత్వాన్ని బట్టి అందులో కోకోపీట్, ఎన్‌పికెలు ఉండే సమగ్ర ఎరువునీ, ఓ అరచెంచా వేపపిండినీ కలిపి సిద్ధం చేసుకుని నాటుకోఆలి. ఆ తర్వాత ఓ ప్రణాళిక ప్రకారం దానికి పోషకాలు అందిస్తే చక్కగా ఎదుగు తుంది.



పునరుత్తేజానికి.. మొక్క, కొత్త వాతావరణంలో ఇమడ లేకపోయినప్పుడు ఆకులు వాడిపోయి, రంగు తేలిపోతాయి. ఇలాంటి సందర్భంలో ఎప్సమ్ స్టాల్‌ను వేస్తే దానికి కొంత ఉపశమనం. మొక్క ఆహారాన్ని తయారు చేసుకునే విధంగా క్లోరోఫిల్ ఉత్పత్తిని పెంచుతుంది. ఫలితంగా మొక్క కఠిన పరిస్థితుల నుండి వేగంగా కోలుకోవడంతోపాటు పోషకాలను సులువుగా గ్రహించగలుగుతంది.

నీళ్ల పోసేటప్పుడు : మొక్కకు నీళ్ల పోసేప్పుడు దాని అవసరాల్ని అర్థం చేసుకోవాలి. ఎంత విరామంలో నీళ్లను అందిచాలో తెలుసుకోవలి. ఒకవేళ ఎప్పుడైనా వారం పదిరోజులు ఊరు వెళ్లిల్సి వస్తే.. మట్టిలో కాసిని హైడ్రోజన్ క్రిస్టల్స్‌ని కలపండి. ఇవి మొక్కలకు అవసరమయ్యే తేమను భద్రపరిచి నెమ్మదిగా అందిస్తాయి. ❑

చెలి చిట్కా

చీమల బెడద ఎక్కువగా ఉన్న ప్రాంతంలో దాల్చిన చెక్క పెడితే అవి అక్కడి నుంచి వెళ్లిపోతాయి. ❑



# ఇవి పోషకాల సిరి

ఈ కాలంలో కొన్ని పదార్థాలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. సంప్రదాయం పేరు చెప్పి తిన్నా.. వీటి నుంచి అందే పోషకాలు ఎంతో మేలు చేస్తాయి.

**బెల్లం...** శరీరం నుంచి ట్యాక్సిన్లనూ తొలగించి కాలేయాన్ని కాపాడుతుంది. బెల్లంలోని ఐరన్ రక్తహీనతకు చెక్ పెడుతుంది. ఇందులోని పొటాషియం శరీరంలో అధిక సోడియం నిల్వల్ని నిర్వీర్యం చేసి రక్తపోటుని అదుపులో ఉంచుతుంది. ఒంట్లోని నీటిని తగ్గిస్తుంది. ఓ చిన్న బెల్లం ముక్క నోట్లో వేసుకుంటే చాలు త్వరగా జీర్ణమవుతుంది. బెల్లం శరీరంలోని అనేక ఎంజైమ్‌లను ఎసిటిక్ ఆమ్లంగా మార్చి జీర్ణవ్యవస్థ పనితీరుని మెరుగు పరుస్తుంది.



**చెరకు..** ఇవాళ కట్టెల పొయ్యి మీద.. చేసే పొంగలిని కలియబెట్టడానికి చెరుకు గడలను వాడతారు. అది అదనపు రుచిని తెచ్చిపెడుతుంది మరి. అతి దాహం, అతి వేడితో బాధపడే వారికిది చక్కటి పరిష్కారం. ఇందులో ఎక్కువగా ఉండే పీచు కొవ్వుని త్వరగా కరిగిస్తుంది. పిండి పదార్థాలూ, మాంసకృత్తులు, పొటాషియం, జింక్, ఫాస్పరస్, క్యాల్షియం వంటి ఖనిజాలూ, ఎ,బి,సి విటమిన్లూ సమృద్ధిగా ఉండటం వల్ల పోషకలేమి సమస్య రాదు. ఖనిజాలు దంతాలకూ, ఎముకలకూ బలాన్నిస్తే.. పీచు కొలెస్ట్రాల్ స్థాయుల్ని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇతర పోషకాలు మూత్రపిండాలూ, కాలేయ ఆరోగ్యాన్ని కాపాడతాయి.



**రేగు..** భోగి రోజున భోగిపళ్ల పేరుతో పిల్లల తలపై పోస్తారు. ఇలా చేస్తే దిష్టి పోతుందనీ, శక్తి అంది ఆయురారోగ్యా లూ పొందుతారని నమ్మకం. రథసప్తమి రోజున జిల్లేడు ఆకుపై ఈ పండ్లను ఉంచి పెద్దలూ స్నానం చేస్తారు. వీటిలో పోషకాలు పుష్కలం విటమిన్ ఎ, పొటాషియం, జింక్, మాంగనీస్ వంటివెన్నో వీటి నుంచి అందుతాయి. నేరుగా తొనొచ్చు. వడియాల్లానూ పెట్టుకోవచ్చు. పచ్చళ్లూ చేసుకోవచ్చు. ఎలా తిన్నా.. రక్తహీనత తగ్గుతుంది. ఎముకలు ఆరోగ్యంగానై ఉంటాయి.



**నువ్వులు...** అరిసెలూ, పాకుండలూ, కొబ్బరి బూరెలూ, నువ్వుండలు, జంతికలూ.. ఇలా ఏ పిండి వంటైనా కమ్మదనం రావాలంటే నువ్వులను చేర్చాల్సిందే వీటిలో శక్తినిచ్చే పోషకా లెన్నో. ముఖ్యంగా ఫైటోకెమికల్స్, సెసామిన్ అనే సమ్మేళనం. ఆస్టో ప్రోసిన్ వంటివి క్యాన్సర్ నిరోధ కాలుగా పనిచేస్తాయి. వీటిల్లో ఉండే కాపర్, విటమిన్ బి6 వంటివి కణ జాల నిర్మాణానికి అత్యవసరం. నువ్వుల్లో ఉండే మెగ్నీషియం నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కీళ్ల నొప్పుల బాధితులు రోజూ ఒక స్పూను నువ్వులు తింటే మచిది. హార్మోన్ల అసమతుల్యతా ఇది మంచి మందు. ❑



# ఇన్‌ఫ్లుయెంజా-2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

వ్యాధి **లక్షణాలు:** ఇన్ఫెక్షన్ సోకిన 2-4 రోజులకి వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి. జలుబు ముక్కు కారడం, ముక్కులు మూసుకొని పోవడం, తుమ్ములు, తలనొప్పి, కండరాలలో బాధ. గొంతునొప్పి కంటిన్యూగా పొడిదగ్గు. కళ్లు వెలుతుర్ని చూడలేకపోవడం, వికారం, వాంతులు, కీళ్ళనొప్పులు, వళ్ళు నొప్పులు, చెమటలు, కండ్లు లాగినటు ఒడడం, ఆకలి లేకపోవడం, కన్ఫ్యూజన్ వంటి లోణాలుంటాయి. ఉన్నట్టుండి జ్వరం 101-102 డిగ్రీ ఎఫ్ వరకు 2-3 రోజులు చలి, వణుకు, నడుంనొప్పితో ఉండి తగ్గిన వ్యాధి లక్షణాలు 7-10 రోజుల వరకుంటాయి.

**రిస్క్ ఫ్యాక్టర్స్ :** జనసమర్థ్యమున్న పాఠశాలలు, హాస్పిటల్స్, హాస్టల్స్, 65 సంవత్సరాలు పైబడ్డా వృద్ధులు, 6 నెలలనుండి 5 సంవత్సరాల లోపు పిల్లలు, దీర్ఘకాలిక శ్వాసరోగులు, గుండె, కిడ్నీ, లివర్ రోగులు, ఆస్త్మా, టిబి ఎంఫసీమా వంటి రోగులు, గర్భిణీ స్త్రీలు, డయాబెటిస్, స్థూలకాయులు, రక్తహీనత, ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవారు, అమెరికన్స్‌లో రిస్క్ ఎక్కువగా ఉంటుంది.

**కాంప్లికేషన్స్ :** బాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్, బ్రాంకైటిస్, న్యూమోనియా, సైనసైటిస్, చెవిలో ఇన్ఫెక్షన్, లివర్ మెదడు వ్యాధులు, రే సిండ్రోమ్, లింఫ్ గ్రంథులు వాపు, క్రూప్, ఫిట్స్, ఛాతీనొప్పి, డీ హైడ్రేషన్, బ్రీతింగ్ ప్రాబ్లమ్స్, మెనింజైటిస్, ఎన్‌సెఫలైటిస్, ఆస్త్మా, హార్ట్ ప్రాబ్లమ్స్ వంటి కాంపికేషన్స్ ఏర్పడతాయి.



**చికిత్స :** ఫ్లూ జ్వరానికి క్రోసిన్ వంటి పారసిటమాల్ మందులు, ఆంటిబయాటిక్స్ పనిచేయవు. ఆంటి వైరల్, జలుబు మందుల్ని వాడాల్సి ఉంటుంది. విశ్రాంతి అవసరం. డీ హైడ్రేషన్ లేకుండా ద్రవ పదార్థాలు, బార్లీ గంజి, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలి. నొప్పులు ఎక్కువగా ఉండే పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా తీసుకోవచ్చు. దగ్గినప్పుడు, తమ్మినపుడు మోచేయి అడ్డం పెట్టుకోవాలి. ముఖానికి మాస్క్ పెట్టుకోవాలి. చేతులు, శారీరక పరిశుభ్రత చాలా అవసరం. ముఖం, కండ్లు, ముక్కు అపరిశుభ్రమైన చేతులతో రుద్దరాదు. జన సమర్థమున్న ప్రాంతానికి వెళ్లకుండా, గాలి, వెలుతురు ఉన్న ఇంటిలో సపరేట్‌గా ఉండి రెస్ట్ తీసుకోవాలి.

**హోమియో చికిత్స :** జెల్సీమియం, ఫైటోలక్కా, బాప్టీషియా, ఆర్స్ ఆల్బ్, రైస్టాక్స్, యుపటోరియం, మెగ్నీషియా పాస్, నేట్రం సల్ఫ్, ఫెర్రంఫాస్, కాలీమలార్ మందుల్ని వ్యాధి లక్షణాల్ని బట్టి వాడాల్సి ఉంటుంది. ❑

# తొలి టి-20లో భారత్ ఓటమి

## 21 పరుగుల తేడాతో కివీస్ గెలుపు

### వాషింగ్టన్ సుందర్ ఒంటరిపోరాటం వృధా



**రాంచి:** న్యూజిలాండ్‌తో వన్డేసిరీస్ క్లీన్‌స్వీప్‌చేసిన ఉత్సాహంతో ఉన్న టీమిండియా తొలి టి-20లో బోల్తాపడింది. సూర్యకుమార్‌యాదవ్, వాషింగ్టన్ సుందర్ మినహా ఏ ఒక్కరూ చెప్పుకోదగిన విధంగా ఆడలేకపోయారు. అటు బౌలర్లుకూడా భారీగా పరుగులు సమర్పించుకున్నారు. దీనితో కివీస్‌జట్టు చేతిలోభారత్ 21 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. 30 బంతుల్లో 59 పరుగులు చేసి న్యూజిలాండ్ విజయంలో కీలకపాత్రపోషించిన డారెల్ మిచెల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా వచ్చాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 176 పరుగులు చేసింది. 177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా ఆదిలోనే మూడు వికెట్లను కోల్పోయి కష్టాల్లోపడింది. ఇషాన్‌కిషన్ నాలుగు పరుగులుచేసి ఐదు బంతుల్లోనే ఔట్ అయ్యాడు. రాహుల్‌త్రిపాఠి ఆరు బంతుల్లో ఒక్కరన్ తీయలేకపోయాడు. శుభమన్‌గిల్ ఆరుబంతుల్లో ఏడుపరుగులేచేసి పేలవప్రదర్శన చూపించాడు. తక్కువస్కోరుకే వీరంతా పెవిలియన్‌చేరారు. దీనితో భారత్ 3 ఓవర్లలో 15పరుగులకే మూడువికెట్లను నష్టపోయింది. అనంతరం క్రీజులోకి వచ్చిన సూర్యకుమార్‌యాదవ్ తాను ఎదుర్కొన్న తొలిబంతినే బౌండరీ దాటించి తన ఉద్దేశం చాటిచెప్పాడు. తనదైన శైలిలో మైదానం నలువైపులా షాట్లు ఆడి భారత శిబిరంలో ఉత్సాహం నింపాడు. కెప్టెన్ హార్దిక్‌పాండ్యానుంచి ఆతడికి మంచి సహకారం అందింది. ఇద్దరూ కలిసి భారత ఇన్నింగ్స్ నిర్మించేపనిచేసారు. ఈ క్రమంలో సూర్యకుమార్‌యాదవ్ 34 బంతుల్లో 47 పరుగులు, ఆరుఫోర్లు రెండుసిక్స్‌లు చేసాడు. ఇదే ఊపులో భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించి ఇష్ సోది బౌలింగ్‌లో ఫిన్ అలెన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌చేరాడు. తర్వాత కాసేపటికే హార్దిక్ పాండ్యా కూడా ఔట్ అయ్యాడు. 20బంతుల్లో 21 పరుగులు చేసి బ్రాస్‌వెల్ బౌలింగ్‌లో రిటర్న్‌క్యాచ్ ఇచ్చి ఔట్‌అయ్యాడు. చివరిలో యువఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ భారత శిబిరంలో ఆశలు రేపాడు. కేవలం 25 బంతుల్లోనే టి20ల్లో తొలి అర్ధసెంచరీ నమోదుచేసాడు. అయితే అప్పటికే చేయాల్సిన పరుగులు ఎక్కువగా ఉండటం రన్‌రేట్‌పెరగడంతో ఆతడు పోరాడినా ఫలితం దక్కలేదు. చివరి ఓవర్‌లో భారత విజయానికి 33 పరుగులు కావాల్సి ఉండగా 11 పరుగులుమాత్రమే వచ్చాయి. అర్ధసెంచరీ తర్వాత మరో మూడు బంతులు ఎదుర్కొన్న వాషింగ్టన్ సుందర్ అదనంగా పరుగులేమీ చేయకుండానే పెవిలియన్ చేరాడు. అటు బంతితోనూ రాణించిన వాషింగ్టన్ సుందర్ కీలక సమయంలో ఒకేఓవర్‌లో రెండు వికెట్లను పడగొట్టి కివీస్ జోరుకు కళ్లెంవేసాడు. నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 155పరుగులు చేసిన భారత్ 21పరుగుల తేడాతో ఓడిపోయింది. భారత బౌలర్ అర్ష్‌దీప్‌సింగ్ చివరి ఓవర్‌లో 27 పరుగులు సమర్పించుకున్నాడు. కివీస్ విజయంలో ఈపరుగులే కీలకమయ్యాయి. న్యూజిలాండ్ బౌలర్లలో బ్రాస్‌వెల్ రెండు, మిచెల్‌శాంట్నర్ రెండు, ఫెర్గుసన్ రెండు వికెట్లు తీయగా జాకోబ్, ఇష్‌సోదీలు తలోవికెట్ తీసారు. భారతబౌలర్లలో వాషింగ్టన్‌సుందర్ రెండు వికెట్లు తీయగా కుల్దీప్ యాదవ్ అర్ష్‌దీప్‌సింగ్, శివమ్‌మావి తలోవికెట్ తీసారు.





## ఇక్కడే మొదలు.. ఇదే నాకు వీడ్కోలు!

### చివరి గ్రాండ్‌స్లామ్ ఓటమి తర్వాత సానియా మీర్జా

**మెల్‌బోర్న్:** భారత టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా తన చివరిగ్రాండ్‌స్లామ్ మ్యాచ్‌నోటమితో ముగించింది. ఆస్ట్రేలియా ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో ఫైనల్‌చేరిన సానియా తుదిమ్యాచ్‌లో మాత్రం ఓటమి పాలయింది. రోహన్ బోపన్నతో కలిసి మిక్స్‌డ్ డబుల్స్‌లో ఫైనల్స్‌చేరుకున్న సానియా బ్రెజిల్‌కు చెందిన లూసియా స్టెఫాని రఫెల్ మాటోస్ చేతిలో 6:7, 2:6 తేడాతో ఓటమి చవిచూసింది. తన కుమారుడు చూస్తుండగా చివరి గ్రాండ్‌స్లామ్ మ్యాచ్ ఆడిన సానియా భావోద్వేగానికి లోనయింది. మెల్‌బోర్న్‌లోనే తన కెరీర్ ప్రారంభం అయిందన్న సానియా గ్రాండ్‌స్లామ్ కెరీర్‌ను ఇక్కడే ముగించానని సంతృప్తిని వ్యక్తంచేసింది. తన కొడుకు చూస్తుండగా గ్రాండ్‌స్లామ్ ఫైనల్ ఆడతానని తానెప్పుడూ ఊహించలేదంటూ హైదరాబాదీ టెన్నిస్‌ప్లేయర్‌ఉద్వేగానికి గురైంది. సానియా మాట్లాడిన విడియోను ఆస్ట్రేలియా ఓపెన్ ట్వీట్‌చేసింది. 18 ఏళ్లక్రితం మెల్‌బోర్న్‌లో సానియా తొలిసారి గ్రాండ్‌స్లామ్ బరిలోకి దిగింది. 2005లో జరిగిన ఆస్ట్రేలియా ఓపనెన్ సింగిల్స్ థర్డ్‌రౌండ్‌లో తాను సెరీనా విలియమ్స్‌చేతిలో ఓడిన అంశాన్ని సానియా గుర్తుచేసుకుంది. సానియాతో కలిసి ఆడటం తనకెంతో ప్రత్యేకమని రోహన్ బోపన్న తెలిపాడు. దురదృష్టవశాత్తూ మేం టైటిల్ గెలవలేకపోయాం కానీ భారత టెన్నిస్‌కు నువుచేసిన సేవలకు ధన్యవాదాలు అంటూ తన సహచరప్లేయర్‌కు బోపన్న వీడ్కోలుపలికాడు. ఆరవ ఏటనే టెన్నిస్ ప్రారంభించిన సానియా 2003లో వింబుల్డన్ ఛాంపియన్‌షిప్స్ బాలికల డబుల్స్ టైటిల్‌ను గెలిచింది. 2004లో హైదరాబాద్ ఓపెన్ డబుల్స్ టైటిల్‌నునెగ్గింది. 2013లో ఆమె సింగిల్స్‌నుంచి రిటైర్ అయింది. 20 ఏళ్లపాటు టెన్నిస్ ఆడిన సినాయా ఇటీవలే టెన్నిస్‌కు పూర్తిగా రిటైర్మెంట్‌ప్రకటించింది. ఆస్ట్రేలియా ఓపెన్, దుబాయిఓపెన్ తర్వాత ఆటనుంచి తప్పుకుంటానని చెప్పింది. వచ్చేనెలలో దుబాయ్ ఓపెన్‌తర్వాత సానియా ఆటకుపూర్తిగా విరామం ప్రకటిస్తున్నది. సానియా కెరీర్‌లో ఆరు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు, 43 డబుల్స్‌టైటిళ్లు గెలిచింది. తొలిమిక్స్‌డ్ డబుల్స్ భాగస్వామి కూడా రోహన్ బోపన్న కావడం గమనార్హం. పాకిస్థాన్ క్రికెటర్ షోయబ్‌మాలిక్‌ను సానియా వివాహమాడింది.

## ఇంటివాడయిన అక్షర్‌పటేల్



**ముంబయి:** భారత క్రికెటర్ అక్షర్‌పటేల్ ఇంటివాడయ్యాడు. వదోదరలో మేహా పటేల్‌ను పెళ్లాడాడు. వివాహంకోసమే అక్షర్ న్యూజిలాండ్ వన్డేసిరీస్‌కు దూరంగా ఉన్నాడు. తన పెళ్లికి సంబంధించిన ఫోటోలు విడియోలను పటేల్‌షేర్‌చేయలేదు. ఆతడి ఫ్యాన్స్‌మాత్రం ట్విట్టర్‌లో ఫోటోలు, విడియోలను షేర్‌చేసారు. మేహా డైటీషియన్ న్యూట్రీషియనిస్టుగా పనిచేస్తున్నారు. డిటీ మేహాపేరిట ఓ సొంతవెంచర్‌కూడా ప్రారంబించింది. అక్షర్‌మేహా చాలాకాలంగాస్నేహితులు ఇద్దరూ తర్వాతప్రేమలోపడ్డారు. 2022 జనవరి 20న అక్షర్ తన పుట్టినరోజున ఇద్దరి నిశ్చితార్థం జరిగింది. మేహా పటేల్‌పరంగాచూస్తే సోషల్ మీడియాలో చురుకుగా ఉంటుంది. ఇన్‌స్టాలో రీల్స్ పోస్టుచేయడమంటే ఇష్టం. ఆమె తన చేతిపై అక్ష్ అనే అక్షరాలు టాటూ వేయించుకున్నారు. శ్రీలంకతో ముగిసిన టి20 వన్డే సిరీస్‌లలో అక్షర్ అద్భుతంగా రాణించాడు. శ్రీలంకతో జరిగిన రెండో టి20లో సూర్యకంటే బాగా ఆడిన అక్షర్ 31 బంతుల్లో 65 పరుగులుచేసి జట్టును గెలిపించ ేయత్నంచేసాడు. సంగీత్‌ఫంక్షన్‌లో కూడా అక్షర్‌మేహా దంపతులు డ్యాన్స్‌చేయగా బంతిని బ్యాట్‌తోకొట్టినట్లు తర్వాత క్యాచ్ అందుకున్నట్లు అక్షర్ స్టెప్పులేసాడు. క్రికెటర్లు జయదేవ్ ఉనద్కత్, మహ్మద్‌కైఫ్ తదితరులు వీరి పెళ్లికి హాజరయ్యారు.

## పెళ్లయిన వెంటనే క్రికెట్‌పై రాహుల్ ఫోకస్!

**ముంబయి:** బాలివుడ్ తార అతియాశెట్టిని పెళ్లిచేసుకున్న క్రికెటర్ ఓపెనర్ కెఎల్‌రాహుల్ వెనువెంటనేక్రికెట్‌పై ఫోకస్ పెట్టేసాడు. ఫిబ్రవరిలో జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుండటంతో ఇప్పటినుంచే జిమ్‌లో కసరత్తులు ప్రారంభించాడు. జిమ్‌లో చెమటచిందిస్తున్న విడియోను క్రికెటర్‌ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. పెళ్లికారణంగా న్యూజిలాండ్‌తోసిరీస్‌కు దూరం అయిన రాహుల్ ఫిబ్రవరి రెండున జట్టుతో కలుస్తున్నాడు. నాగ్‌పూర్‌వేదికగా భారత్‌ఆస్ట్రేలియామధ్య తొలిటెస్టుజరుగుతుంది. అంతకుముందు ముంబయిలో భారత క్రికెటర్లు సన్నాహక శిబిరం నిర్వహిస్తారు. ఈక్యాంప్‌లో రాహుల్ ఇతర క్రికెటర్లతోకలిసి రెడ్‌బాల్ కికెట్ ప్రాక్టీస్‌చేస్తాడు. సొంతగడ్డమీద పదినెలలక్రితమే టెస్టు మ్యాచ్ ఆడటంతో ఈ క్యాంప్ అత్యంత కీలకంగా మారింది. ప్రమాదానికిలోనయిన రిషబ్‌పంత్ బోర్డర్‌గావస్కర్ ట్రోఫీకి దూరం కావడంతో టెస్టుల్లోనూ రాహుల్ వికెట్‌కీపర్‌గా వ్యవహరించాల్సి రావచ్చు. బంగ్లాదేశ్ సిరీస్‌లో రాహుల్ బ్యాట్‌తోపెద్దగా రాణించ లేదు. కానీ ఆసీస్‌తో టెస్టుసిరీస్‌లో రాహుల్ రాణించగలడని అభిమానులు ధీమాగా ఉన్నారు.



## కీలకపదవిలో బ్రియాన్‌లారా

**పోర్టావుప్రిన్స్:** వెస్టిండీస్ దిగ్గజ బ్యాటర్ బ్రియాన్ లారాకు కీలకపదవి లభించింది. దశ దిశలేకుండా ఉన్న జట్టును గాడినపెట్టేందుకు లారాను పర్‌ఫార్మెన్స్ మెంటార్‌గా బాధ్యతలుఅప్పగించింది. కొన్నాళ్లుగా విండీస్ జట్టు ప్రదర్శన నాసిరకంగా తయారైంది. చిన్నజట్లచేతిలోనూ అనూహ్యంగా పరాజయాలు చవిచూస్తున్నది. విండీస్‌ను గాడినపెట్టేందుకే లారాను ఈ పదవికి ఎంపికచేసినట్లు క్రికెట్ వెస్టిండీస్‌ప్రకటించింది. మూడు ఫార్మాటకలలో జాతీయ జట్టు బోర్డు అకాడమీ కోసం పనిచేస్తాడు. వ్యూహాత్మక సలహాలతోపాటు గేమ్‌సెన్స్‌ను మెరుపరిచేందుకు ప్రధాన కోచ్‌లకు ఆతడు సాయం చేస్తాడు. ఆటగాళ్లు, కోచ్‌లతో గడిపానని, క్రికెట్ వెస్టిండీస్‌తో చర్చించానని, గేమ్‌పరంగా ఆటగాళ్లకు సహకరించగలని విశ్వసిస్తున్నట్లు తెలిపాడు.

## ఫైనల్స్‌కు చేరిన అండర్19 ఉమన్ ఇండియా!

### కివీస్ జట్టుపై 8 వికెట్లతేడాతో ఘనవిజయం



**న్యూఢిల్లీ:** భారత్ అమ్మాయిలు రికార్డు కొట్టేసారు. అండర్ 19 మహిళల టి20ప్రపంచకప్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లారు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలిసెమిఫైనల్‌లో భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. అంతకుముందు ద్వైపాక్షిక సిరీస్‌లో కివీస్‌ను 5:0తో చిత్తుచేసిన భారత మహిళలు మెగా టోర్నీ నాకౌట్ మ్యాచ్‌లోనూ అదేజోరు చూపించారు. ఎనిమిది వికెట్ల తేడాతో 34 బంతులు మిగిలి ఉండగానే విజయంసాధించారు. ముందు బ్యాటింగ్ ప్రారంభించిన న్యూజిలాండ్ తొమ్మిది వికెట్లనష్టానికి 107 పరుగులు చేయగా భారత్ జట్టు లక్ష్యఛేదనలో రెండు వికెట్లనష్టానికి 110 పరుగులుచేసి ఫైనల్‌కు దూసుకువెళ్లింది. ముందుగా బౌలర్లు ప్రత్యర్థిని తక్కువస్కోరుకే పరిమితం చేయగా అద్భుత ఫామ్‌లో ఉన్న ఓపెనర్ శ్వేత అజయ్ అర్ధసెంచరీతో జట్టును విజయతీరాలకు చేర్చింది. సెమీస్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ షఫాలీ వర్మ 10 పరుగులవద్దనేఔట్ అయింది. కానీ టోర్నీ ప్రారంభంనుంచి నిలకడగా రాణించిన శ్వేతా సంజయ్‌షెరావత్ 45 బంతుల్లో 61 పరుగులుచేసి నాటౌట్‌గానిలిచింది.విజయానికి 15 పరుగుల దూరంలో సౌమ్య ఔట్‌అయినా తెలుగు అమ్మాయి గొంగడి త్రిష ఐదుపరుగులతో కలిసి శ్వేత లాంఛనంగా మ్యాచ్‌ముగించింది. ఇక అమ్మాయిల అండర్19 టి20 ప్రపంచకప్ నిర్వహిస్తుండటం ఇదేతొలిసారి. కాగా ఈటోర్నీలో ఫైనల్‌చేరిన తొలిజట్టుగా టీమిండియా రికార్డుసాధించింది.

# 11 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

## సెన్సెక్స్, నిఫ్టీల భారీ పతనం

**ముంబై, జనవరి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. కీలక సూచీలు రెండు శాతానికిపైగా కుంగి ఇన్వెస్టర్లను కోలుకోలేని దెబ్బకొట్టాయి. క్రితం సెషన్‌లోనూ సూచీలు భారీ నష్టాలను చవిచూసిన విషయం విదితమే. రెండు రోజుల వరుస నష్టాలతో ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.10లక్షల కోట్లు ఆవిరయ్యాయి. అదానీ గ్రూప్ షేర్ల పతనం కూడా మార్కెట్లపై ప్రభావం చూపాయి. హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక నేపథ్యంలో అదానీ టోటల్ గ్యాస్ షేర్ 20శాతం వరకు క్షీణించింది. తర్వాత అదాని ఎంటర్‌ప్రైజెస్ 18శాతం, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ 16శాతం వరకు నష్టపోయాయి. దీనికి బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలు, విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు



కూడా తోడయ్యాయి. చివరికి సెన్సెక్స్ 874.16 పాయింట్లు క్షీణించి 59,330.90 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 287.60 పాయింట్లు నష్టపోయి 17,604.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.49 వద్ద నిలిచింది. టాటా మోటార్స్, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎన్‌టిపిసి, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు మాత్రమే లాభపడ్డాయి. ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్‌బ్యాంకు, కోటక్‌మహీంద్రా బ్యాంకు, టెక్‌మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## విమాన ప్రయాణికులకు ఊరట..

**న్యూఢిల్లీ, జనవరి 27:** విమాన ప్రయాణికులు తరచుగా ఎదుర్కొనే సమస్య విమానాల రద్దు, టిక్కెట్ల రద్దు లాంటివి.అయితే ఇలాంటి వారు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) తాజా మార్గదర్శకాలను అందుబాటులోకి తెచ్చింది. విమాన ప్రయాణికుల కోసం డిజిసిఎ కొత్త నియమాలను తెస్తోంది. వీటి ప్రకారం బోర్డింగ్ తిరస్కరించబడినా లేక రద్దు, విమానాలు ఆలస్యం అయినప్పుడు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన నిబంధనలను సవరించబడ్డాయి. వీటి ప్రకారం ఇప్పుడు దేశీయ విమాన టిక్కెట్ల ధరలో గరిష్టంగా 75శాతం మొత్తాన్ని ప్రయాణికులకు రీయింబర్స్ చేయాలని విమానయాన సంస్థలను ఆదేశించింది. విదేశీ ప్రయాణాలు చేసేటప్పుడు ఇదే సమస్య ఎదురైతే డౌన్‌గ్రేడ్ చేయబడిన అంతర్జాతీయ ఫ్లైయర్‌లకోసం దూరాన్ని బట్టి రీయింబర్స్‌మెంట్ మొత్తం మారుతుందని డిజిసిఎ వెల్లడించింది. 1500 కిలోమీటర్లలోపు ప్రయాణించే విమానానికి 30శాతం, 1500-3000 కి.మీ మధ్య ప్రయాణించే విమానానికి 50 శాతం, 3500 కి.మీ కంటే ఎక్కువ ప్రయాణించే విమనాల విషయంలో 75 శాతం తిరిగి చెల్లించబడుతుందని డిజిసిఎ





ప్రకటించింది. తాజాగా సవరించిన రూల్స్ ఫిబ్రవరి 15 నుంచి అమల్లోకి వస్తాయని తెలుస్తోంది. రిఫండ్ అమౌంట్ పన్నులతో సహా టిక్కెట్ ధర ఆధారంగా ఉంటుంది. ఇటీవల బెంగళూరు నుంచి గో ఫస్ట్ విమానం బోర్డింగ్ కోసం వేచి ఉన్న 50 మంది ప్రయాణికులను విడిచి వెళ్లిపోయింది. ఇలాంటి సందర్భంలో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతారు. అందుకే భారత పౌర విమానయాన రంగం పేలవమైన సేవలపై పరిశీలనలో ఉంది.

## ఆతిథ్య రంగానికి ఇన్‌ఫ్రా హోదా

**ముంబై, జనవరి 27:** ఆతిథ్య రంగం తమకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హోదా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. దీనివల్ల ఆర్‌బిఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లెండింగ్ నిబంధనల కింద దీర్ఘకాలానికి నిధులను పొందే వెసులుబాటు లభిస్తుందని పేర్కొంది. పర్యాటకం, హాస్పిటాలిటీకి పరిశ్రమ హోదాను పలు రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించినప్పటికీ, కావాల్సిన ప్రోత్సాహకాలు, అధికారులు ఈ రంగానికి రావడం లేదని ఫెడరేషన్ ఆఫ్ హోటల్‌అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌హెచ్‌ఆర్‌ఎఐ) ఆవేదన వ్యక్తంచేసింది. ఆర్‌బిఐ నిబంధనల కింద దీర్ఘకాలిక రుణాలు పొందేందుకు పరిశ్రమకు భారత ప్రభుత్వం ద్వారా మౌలిక రంగం హోదా కావాలని ఎఫ్‌హెచ్‌ఆర్‌ఎఐ సెక్రటరీ జనరల్ జైసన్ చాకో



పేర్కొన్నారు. దీనివల్ల నాణ్యమైన వసతి సదుపాయాల సరఫరా పెరుగుతుందని, దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల డిమాండ్‌ను పెంచుతుందని చాకో అభిప్రాయపడ్డారు. పర్యాటకాన్ని జాతీయ ఏజెండాగా మార్చేందుకు రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో ఆతిథ్యాన్ని చేర్చాలని పరిశ్రమ కోరింది. దేశంలో ఆతిథ్య పరిశ్రమ సమగ్రాభివృద్ధికి వీలుగా ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు అమలుకుగాను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మెరుగైన సమన్వయం అవసరమని అభిప్రాయపడింది. వచ్చే బడ్జెట్‌లో కనీస ప్రత్యామ్నాయ పన్ను విషయంలో 2023 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు వెసులుబాటు కల్పించాలని పశ్చిమ భారత్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రదీప్ షెట్టీ డిమాండ్ చేశారు.

## భారీ ఎత్తున ఎగిసి'పడిన' అదానీ

**వాణిజ్యం**

**ముంబై, జనవరి 27:** అమెరికా సంస్థ నివేదికతో గౌతమ్ అదానీ సంపద వేగంగా ఆవిరవుతోంది. గతంలో ప్రపంచ కుబేరుల్లో మూడోస్థానాన్ని అధిరోహించిన అదానీ తాజా పరిణామాలతో ఢమాలుమని కింది స్థానానికి దిగజారారు. 2023 భారత పారిశ్రామికవేత్తలకు అస్సలు కలిసిరావడం లేదని చెప్పుకోవచ్చు. హిండెన్‌బర్గ్ రిపోర్టు ప్రభావం అదానీ సంపదపై భారీగా పడిందని చెప్పుకోవాలి. ఈ క్రమంలో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ కేవలం రెండు రోజుల్లో ఏకంగా రూ.2.37 లక్షల కోట్లు తగ్గింది. దీంతో ఆయన నికర విలువ డాలర్లలో 100.4 బిలియన్లకు చేరుకుంది. బిలియనీర్ బిజినెస్ మెన్ అదానీ సంపద తగ్గటంతో ఆయన ఫోర్బ్స్ రియల్ టైమ్ జాబితా ప్రకారం ఏడో స్థానానికి దిగజారారు. దీనికి ముందు ఐదవ స్థానంలో అమెరికా ఇన్వెస్టర్ వారెన్ బఫెట్, ఆరవ స్థానంలో బిల్ గేట్స్ ఉన్నారు. ఇక ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ 83.1 బిలియన్ డాలర్ల సంపదతో 11వ స్థానానికి పరిమితమయ్యారు. టాప్ బిలియనీర్ల జాబితాలో మార్పుల తర్వాత ఫ్రెంచ్ బిలియనీర్ బెర్నార్డ్ ఆర్నల్ట్ 215 బిలియన్ డాలర్ల సంపదతో అగ్రస్థానంలో నిలిచారు. ఇక టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ ఈ జాబితాలో రెండో స్థానంలో నిలుస్తూ 170.1 బిలియన్ డాలర్ల సంపదను కలిగి ఉన్నారు. ఇక మూడోస్థానంలో అమెజాన్ సహవ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 122.4 బిలియన్ డాలర్ల





సంపదతో మూడో స్థానంలో నిలిచారు. రెండు రోజులు గడచినప్పటికీ అదానీ షేర్ల విక్రయాల వెల్లువ అసలు తగ్గలేదు. ఈ రోజు కూడా రెండక్కెల్లో అదానీ స్టాక్స్ నష్టాన్ని నమోదు చేశాయి. గ్రూప్ కంపెనీలైన ఎసిసి సిమెంట్స్, అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ పవర్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ విల్మర్, అంబుజా సిమెంట్స్ కంపెనీల షేర్లు అత్యధికంగా 20 శాతం వరకు నష్టపోయాయి. కొన్ని కంపెనీలు సర్క్యూట్ బేకర్లను తాకాయి. అదానీ కంపెనీలపై రీసెర్చ్ సంస్థ హిండెన్ బెర్గ్ ఇచ్చిన రిపోర్టును సెబి స్టడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. రిపోర్టులో ఇచ్చిన వివరాలు అదానీ గ్రూప్ ఆఫ్ షోర్ ఫండ్స్ బదలాయింపు వ్యవహారాల దర్యాప్తులో వినియోగించుకోవచ్చని తెలుస్తోంది. ఇటీవల అదానీ గ్రూప్ చేస్తున్న డీల్స్ వ్యవహారాలను మార్కెట్ రెగ్యులేటరీ చాలా నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఎఫ్అండ్‌ఒలో రిటైలర్లకు నష్టాలే

**న్యూఢిల్లీ, జనవరి 27:** గత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ఇన్వెస్టర్లు చేపట్టిన ఈక్విటీ డెరివేటివ్ (ఎఫ్అండ్‌ఒ) లావాదేవీలలో 89శాతం మందికి నష్టాలే మిగిలినట్లు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థసెబి నివేదిక తాజాగా వెల్లడించింది. ప్రతీ 10 మంది రిటైల్ ఇన్వెస్టర్లలో 9మంది ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ లావాదేవీలలో నష్టపోయినట్లు పేర్కొంది. దీంతో అటు స్టాక్ ఎక్చేంజీలు, ఇటు బ్రోకర్లు అదనపు రిస్కులపై సమాచారాన్ని అందించేలా త్వరలో మార్గదర్శకాలు జారీచేయనున్నట్లు తెలియచేసింది.





2019-22 మధ్యకాలంలో టాప్-10 స్టాక్ బ్రోకర్ల వద్ద నమోదైన రిటైల్ ఇన్వెస్టర్ల గతేడాది ఎఫ్అండ్‌ఒ టర్నోవర్ ఆధారంగా అధ్యయనం చేపట్టింది. మొత్తం రిటైల్ క్లయింట్ల టర్నోవర్‌లో ఇది 67శాతం వాటా కాగా, 89 శాతం మందికి నష్టాలే మిగిలినట్లు వెల్లడించింది. అంటే ప్రతీ 10 మందిలో 9 మంది ఎఫ్అండ్‌ఒ లావాదేవీల ద్వారా సగటున రూ.1.1 లక్షలు నష్టపోయినట్లు తెలియచేసింది. 90శాతం యాక్టివ్ ట్రేడర్లను పరిగణిస్తే ఈ నష్టం రూ.1.25 లక్షలుగా నమోదైనట్లు వెల్లడించింది. వెరసి డెరివేటివ్ విభాగంలో 11శాతం మంది రిటైలర్లు మాత్రమే లాభాలు ఆర్జించారు. సగటున రూ.1.5 లక్షల లాభం నమోదైంది.

## ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌దే మార్కెట్!

**న్యూఢిల్లీ, జనవరి 27:** గతేడాది దేశీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో అమ్మకాలు 9శాతం క్షీణించాయని పరిశోధనా సంస్థ కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ వెల్లడించింది. ముఖ్యంగా ప్రీమియం స్మార్ట్‌ఫోన్ విభాగం విక్రయాలు పెరుగుతున్న నేపథ్యంలో ఎంట్రీ-లెవల్ విభాగంలో గిరాకీ దెబ్బతిన్నది. సగటు అమ్మకపు ధర పెరుగుదలతో పాటు ప్రీమియం స్మార్ట్‌ఫక్షన్ విభాం రెండంకెల వాటాను కైవసం చేసుకోవడంతో 2022లో మొత్తం 15.2 కోట్ల యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయని నివేదిక తెలిపింది. 2020లో కరోనా మహమ్మారి కారణంగా ఈ యేడాది క్షీణతను చూసిన స్మార్ట్‌ఫోన్ పరిశ్రమ గతేడాది రెండవసారి అమ్మకాలు పడిపోయాయి. ఇక గతేడాది మొత్తానికి 20శాతం వాటాతో షావోమీ 20శాతం వాటాతోమొదటిస్థానంలో ఉండగా, శాంసంగ్ 19 శాతంతో రెండోస్థానం, వీవో 16శాతంతో మూడోస్థానంలో ఉన్నాయి.



అయితే అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో మాత్రం శాంసంగ్ 20శాతం వాటాతో అగ్రస్థానంలో నిలవగా, వీవో 18శాతంతో రెండవ స్థానం, షావోమీ 18శాతం వాటాతో మూడో స్థానంలో ఉన్నాయి. అమ్మకాలు తగ్గినప్పటికీ, ప్రీమియం విభాగంలో ఆపిల్ సంస్థ 2021లో 4వ స్థానం నుంచి గతేడాది రెండోస్థానానికి చేరుకుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.